701712

కుష్ఠు సమస్త మేహ వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామ గుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ మార్కాపురం. కర్నూలు జిల్లా.

VISALAANDHRA, VIJAYAWADA-4, Phone 376

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 87] విజయవాడ • 11-6-1964 గురువారం [6 పేజీలు 7 న. పై.

మాలపల్లి చట్టంక్రింద నిర్బంధితుల విడుదల కోరుతూ దక్షిణాఫ్రికకు భద్రతాసంఘం విజ్ఞప్తి

సభ్యదేశాల న్యాయ నిర్వహణలో జోక్యం కూడదనేసాకుతో బ్రిటన్ అమెరికాలతటస్థత

ఐరాస, జూన్ 9

"మాలపల్లిచట్టం" కింద డిటైన్‌చేసిన, లేదా ఆంక్షలకు గురిచేసిన వారినందరిని విడుదల చేయవలసిందిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ భద్రతా సంఘం నేడొక తీర్మానం చేసింది. తీర్మానానికి అనుకూలంగా ఏడు ఓట్లు వచ్చాయి. వ్యతిరేకంగా ఎవ్వరూ ఓటుచేయలేదు. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, బ్రెజిల్ ప్రతినిధులు ఓటింగులో పాల్గొనలేదు.

సోవియట్ జెకోస్లోవేకియా బోలీవియా నార్వే, మొరాకో, ఐవరీకోస్టు, కొమింటాంగ్ ప్రతినిధులు అనుకూలంగా ఓటుచేశారు.

మొరాకో, ఐవరీకోస్టు ప్రతినిధులు కలిసి ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

తీర్మానానికి ఏకగ్రీవమోదాన్ని సాధించాలనే ఉద్దేశంతో తీర్మాన ప్రతిపాదకులు, ముసాయిదాలోని భాషను కొంతమార్చారు. అయినా భావం లేకపోయింది.

మాలపల్లి చట్టంకింద ఇటీవల మరణశిక్షలను విధించినవారిపై ఆ శిక్షలను రద్దు చేయాలని కూడా ఈ తీర్మానం కోరింది.

అవధ్రం కిందనే మరి కొందరిపై సాగిస్తూన్న విచారణలను వెంటనే ఆపివేయాలని కూడా కోరింది. విచారణకింద ఉన్న వారిపై శిక్షలను ఈ వారంలోనే ప్రకటిస్తారని అనుకొంటున్నారు.

ఓటింగు జరిగిన తరువాత అమెరికా ప్రతినిధి స్లింటన్ తమ వైఖరిని వివరిస్తూ ఐరాస సభ్యదేశాల్లో న్యాయ నిర్వహణ విషయాల్లో జోక్యం కలిగించుకోవడం అనిపించుకోగల ఏ చర్యనూ భద్రతా సంఘం తీసుకోకూడదని అన్నారు.

బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ మాట్లాడుతూ, దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్బంధ శాసనాలను తమ ప్రభుత్వం ఖండిస్తున్నదనీ, అయినప్పటికీ అక్కడి న్యాయ నిర్వహణపై విమర్శలాడబోదనీ తగదనీ అన్నారు.

దక్షిణాఫ్రికా వాదనకు వంతపాట

దక్షిణాఫ్రికా ప్రభుత్వం భద్రతా సంఘానికి రాసిన లేఖను బట్టి చూస్తే బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు ఈ విషయంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వ వాదనకు వంతపాడుతున్నాయనేది స్పష్టం. ఈ కేసులు విచారణ రూపంలోనూ అప్పీళ్ళ రూపంలోనూ కోర్టు ఎదుట ఉన్నాయి కాబట్టి, భద్రతాసంఘం ఈ చర్య జరపటం కోర్టు ధిక్కారమే అని దక్షిణాఫ్రికా ప్రభుత్వం లేఖ రాసింది.

బెన్ బెల్లా, నుక్రుమా లేఖలు

దక్షిణాఫ్రికాలో మరణ శిక్షలకు గురి అయినవారి ప్రాణాలనూ, విచారణకింద ఉన్నవారి ప్రాణాలనూ కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ అల్జీరియా అధ్యక్షుడు అహ్మద్ బెన్ బెల్లా, ఘనా అధ్యక్షుడు నుక్రుమాలు భద్రతాసంఘానికి తెలియచేశారు

దక్షిణాఫ్రికాపై కఠినమైన ఆర్థిక ఆంక్షలను విధించి అవి తన మాలపల్లి విధానాలను మానుకొనేలా చేయాలనికూడా ఈ లేఖలు కోరాయి.

దక్షిణాఫ్రికా కొత్త ఘాతుకత్వం ఐరాసకు శాంతినాయకుల విజ్ఞప్తులు

న్యూఢిల్లీ జూన్ 9

వ్రిటోరియాలో విచారణ జరుపుతున్న అఫ్రికా నేషనల్ కాంగ్రెసు కార్యదర్శినీ, తదితరులనూ ఉరితీయాలని దక్షిణాఫ్రికా ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ఆఫ్రో-ఆసియా సమైక్యతా భారతీయ సంస్థా, అఖిల భారత శాంతి సమితి దాలా తీవ్రంగా ఖండించాయి.

సమైక్యతా సంస్థ అధ్యక్షుడు శ్రీ తారాచంద్ ఎం. పి శాంతి సమితి అధ్యక్షులు శ్రీ దివాన్ చమన్ లాల్ ఎం. పి గార్లు వేర్వేరుగా ప్రకటనలుచేస్తూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం తలపెట్టిన ఈ దర్యవారి మిగిలిన శాంతిద్వేష చర్యలన్నింటికన్న భయంకరం -అన్నారు

'ఈ కేసులను రద్దుచేసుకోవాలనీ దక్షిణాఫ్రికాలో ఇటీవల తయారుచేసిన ఫాన్సు శిక్షల ప్రకారం ఇప్పుడు విచారణలను కంచనం చేయబడుతున్న విడుదల చేయాలనీ నెలుకు ఐరాస జనరల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా" తీర్మానించిన విషయాన్ని శ్రీ తారాచంద్ తమ ప్రకటనలో గుర్తుచేశారు

ఉరిశిక్ష నిలపాలనీ, జైళ్ళలో వుంచిన నాయకులందరినీ విడుదలచేయాలనీ సమైక్యతా సంస్థ దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి తంతి ఎంపించింది.

"ఐరాస, తత్వంబంధమైన సంస్థలూ వెంటనే కలగచేసుకోవాలి దక్షిణాఫ్రికాలోని జాతివాద విచ్ఛిన్నకర పాలకుల్ని ఆపాలి -అటూ శాంతి సమితి ప్రకటన కోరుతూంది

కేంద్రంనుంచి రాష్ట్రాలకు స్వాతంత్ర్యం కావాలంటు

బెంగుళూరుసభలో స్వతంత్ర పార్టీనాయకుడు మసానీ ప్రసంగం

బెంగుళూరు, జూన్ 9

రాబోయే కొద్ది సంవత్సరాలలో రాష్ట్రాలు పూర్తిగా తమ హక్కుల్ని సాధించుకోగలవనీ, 1967 నాటికి "కేంద్రం యొక్క గుత్తాధికారం" పూర్తిగా పోతుందని భావిస్తున్నానని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎం ఆర్ మసానీ నేడిక్కడ అన్నారు. తమ హక్కుల కోసం రాష్ట్రాలు సుప్రీంకోర్టుకు పోగలవాలని సాధిస్తాయన్నాడు

మైసూరు రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో పుస్తకం నిస్తూ ఆయన 'ఒక యుగం సమాప్తమయిందన్నారు. ఈ యుగంలో జాతీయ శిబిరంలోనూ, అభివృద్ధిలోనూ శ్రీ నెహ్రూ పాత్రను గురించి అందనా వేయడానికింకా ఇది సమయం కాదన్నారు.

వచ్చే సంవత్సరంలో దేశం తన సరిహద్దుల్ని కాపాడుకోవడమూ ఇరుగుపొరుగు దేశంలతో సఖ్యత పెంపొందించుకోవడమూతోనే సరిపడుతుంది-అన్నారు పాకిస్తాన్‌తో స్నేహం కుదుర్చుకోవలసిన సమయం వచ్చిందనీ, శ్రీ నెహ్రూ అధోరణిలో ఆలోచించడం ప్రారంభించిన సమయంలోనే ఆయన మరణించడం విచారకరమన్నారు. శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అధ్యక్షుడు అయినాడ్‌భాగా తరువాయి అందు

పోటీ కమిటీలను రద్దు చేస్తేనే శిక్షణాచర్యల ఉపసంహరణ

కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి సమావేశం చర్చల్లో సభ్యుల అభిప్రాయాలు

న్యూఢిల్లీ, జూన్ 9

నేడు కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సమావేశం పార్టీ ఐక్యతా సమస్యపై చర్చ జరిపింది. పోటీపార్టీవారు తాము స్థాపించిన పోటీ కమిటీలను రద్దుపరచేస్తేనే క్రమ శిక్షణాచర్యల ఉపసంహరణ జరగాలని నేటి చర్చలో పాల్గొన్న సభ్యులందరూ అభిప్రాయం వెలిబుచ్చారు

కి॥ శే॥ నెహ్రూ మృతికి సంతాప సూచకంగా సోమవారంనాడు చాయిదాపడిన జాతీయ సమితి తిరిగి మంగళవారంనాడు సమావేశమయింది.

ఆ యా రాష్ట్రాలలో పార్టీ అంతరంగిక పరిస్థితిని గురించి, పోటీపార్టీ నిర్మాణ కార్యకలాపాల గురించి వివిధ రాష్ట్రాల ప్రతినిధులు జాతీయసమితికి నివేదికలను సమర్పించారు

జాతీయ సమితి సమావేశంలో ఆయా రాష్ట్రాలలోని పరిస్థితిని వివరిస్తూ ప్రసంగించినవారిలో శ్రీ సి అచ్యుతమేనన్ (కేరళ) శ్రీ మణలి కందస్వామి (తమిళనాడు), శ్రీ రాజేశ్వరరెడ్డి, శ్రీ రాజేశ్వరరావు (ఆంధ్ర), శ్రీ అవతార్‌సింగ్ ఘుమ్మన్ (పంజాబ్), శ్రీ కాళీశంకర్ శుక్ల (ఉత్తర ప్రదేశ్) శ్రీ ఇంద్రదేవ్ సిన్హా (బీహారు) గారలు ఉన్నారు

నేడు మాట్లాడిన వీరంతా పార్టీలో ఐక్యత సాధనకై కేంద్ర కార్యదర్శివర్గం చేసిన సూచనలు ఐరవరవారికి పార్టీ అదికాక ప్రతినిధి ఒకరు నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలియచేశారు

82 మంది సభ్యులను సస్పెండ్ చేస్తూ తీసుకొన్న క్రమశిక్షణా చర్యను రెండు పక్షాల మీద ఉపసంహరించుకోవటానికి వీరు తమ సంసిద్ధతను చూపినట్టు పార్టీ ప్రతినిధి తెలియచేశారు అని ఒకటి వారు ఏర్పాటు చేసిన పోటీ కమిటీలన్నిటిని రద్దుచేయాలి రెండు: వివిధ స్థాయిలలో పార్టీకమిటీల తీర్మానాలకు పెట్టుబడి ఉండాలి.

ఐక్యతకొరకు జాతీయ సమితి కృషి చేయాలని అయితే అది సూత్రబద్ధమైన ఐక్యతగా ఉండాలనే విషయంలో వీరంతా చర్చించారు మితవాదవర్గ నాయకుడయిన జనరల్‌పాలిరంతో సవాన్ ఆ సమావేశానంతరమే కోపంతో వెళ్ళిపోయారు.

పోలెండు ప్రతిపాదనకు సోవన్నా అంగీకారం

సోవియట్ బ్రిటన్, భారత, పోలెండు, కెనడా, లావోస్‌లోని మూడు పక్షాల ప్రతినిధులు తొలి చర్యగా సమావేశం కావాలని పోలెండు చేసిన సూచనకు తాను ఆమోదించానని కూడా సోవన్నఫౌమా తెలిపారు.

పోలెండు సూచనవల్ల సోవన్నా లోగడ విముఖత చూపిన విషయం విదితమే.

శ్రీ మురార్జీతో ఎట్టి ఒడంబడికాలేదు

పత్రికా వార్తలపై శ్రీ మాలవీయా ఖండన

న్యూఢిల్లీ, జూన్ 9

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకుని ఎన్నిక సందర్భంలో శ్రీ మురార్జీదేశాయ్‌తో ఒక రకమైన ఒప్పందానికితామువచ్చినట్లు వెలువడిన వార్తను మాజీ కేంద్రమంత్రి శ్రీ కె.డి. మాలవీయా నేడు ఖండించారు.

యీవార్త తనను చాలాఆశ్చర్యపరచిందనీ, ప్రధాని నెహ్రూ మరణవార్త విన్నతరువాత, ప్రభుత్వం విషయం గానీ ఉద్యోగాల విషయం గానీ, ఆలోచించే స్థితిలేకుండా పోయేటంతగా తాను నిర్విణ్ణుడయ్యానని శ్రీ మాలవీయా తన ప్రకటనలో చెప్పారు.

జాతీయ సంతాప దినాలు ముగిసిన తరువాత, పీ నాయకులతోనూ కలసి చివరకు శ్రీ దేశాయ్‌తో కూడా ముఖాముఖీ జరిపే ప్రయత్నం చేయలేదని ఈ వీరి వార్తలను ప్రచారం చేస్తున్నవారికి స్పష్టంచేయదలచానన్నారు.

మంత్రివదలినుండి విరమించుకొన్నతరువాత, కాంగ్రెస్ రాజకీయాల విషయం గురించిగానీ, విధానాలను గురించిగానీ మాట్లాడటానికి శ్రీ మొరార్జీని ఏ సందర్భంలో కలుసుకోవటం జరగ లేదని కూడా ఆ ప్రకటనలో తెలియ జేశారు

శ్రీ దేశాయ్ ముక్కుకు సూటిగా పోయే వ్యక్తినీ, తన అభిప్రాయాలకు గట్టిగా కట్టుబడి వుండేవారని కూడా శ్రీ మాలవీయా తెలియ జేశారు.

దూరదృష్టివలెకూడా అనేక ఆర్థిక సమస్యలపై శ్రీ దేశాయ్‌తో తాను ఏకీభవించలేక పోయేవాడిననీ, ఆయన విధానాలు బోలిస్టు పథంలో దేశాన్ని తీసుకుపోవని జాగ్రత్తగా అభిప్రాయ పడుతూ ఉండేవాడిననీ కూడా శ్రీ మాలవీయా తెలియ జేశారు.

వాణిజ్య సంస్థ ఏర్పాటుపై జెనీవా చర్చలలో ప్రతిష్టంభన

జెనీవా, జూన్ 9

అభివృద్ధిపొందిన దేశాల మధ్య, ఐరుగు దేశాల మధ్య ఉన్న అగాధాలను తగ్గించడానికి, ఆదరణయోగ్య మయిన కార్యక్రమాలను కనీస కార్యాచరణకు అంగీకరించేందుకు ఇక్కడ జరుగుతున్న ఐరాస ప్రపంచ వాణిజ్య మహాసభ తక్షణ కృషి సాగిస్తున్నది.

మామూలుగా చెప్పాలంటే ఈ మహాసభ జయప్రదమైందనే చెప్పాలి అనేక ప్రతిపాదనలకూ, సిఫారసులకూ సంబంధించి ఈ మహాసభ కమిటీలూ నివేదికలు సమర్పించాయి. ఈ ప్రతిపాదనలూ సిఫారసులనూ మెజారిటీ రూపొందించింది. వీటిని ధృవీకరించడానికి ప్రస్తుత సమావేశంలో అవసరమైన మూడువంతుల మెజారిటీ కూడా వుంది. అయితే వాణిజ్యద్వారా సహాయం అన్న ఈ మహాసభ లక్ష్యం కేవలం మెజారిటీ తీర్మానాల ద్వారా సాధించబడదు. ఈ నిర్ణయాలు ఆదరణలో అమలుజరగాలంటే అభివృద్ధి పొందుతున్న దేశాలతోపాటు అభివృద్ధిపొందిన దేశాలతోడ్డాటు కూడా అవసరం. ఇలాంటి సహకారం లేని పక్షంలో ఈ తీర్మానాలు నిష్ఫలమౌతాయి దీనిలో ఉన్న ఇబ్బంది, కీలకం అదే

ఈ మహాసభలో అత్యధికసంఖ్యాకులుగా ఉన్న బరుగుదేశాలు ప్రపంచ వాణిజ్యపై స్వరణ ద్వారా తమ ఆర్థికాభివృద్ధిని పెంపొందించుకోవాలని కాంక్షిస్తున్నాయి వారు యివ్వడానికి ఇష్టపడినదానికంటె వీరు కోరేది సమానంగా వున్నందున ఈ విషయంలో ప్రతిష్టంభన ఏర్పడింది

సుంకాల సౌకర్యం

ప్రపంచ మార్కెట్‌లో తమ ఎగుమతులకు సౌకర్యం కలిగించేవిధంగా సుంకాలు వుండాలని అభివృద్ధిపొందే దేశాలు సూత్రప్రాయంగా పట్టు పడుతున్నాయి ఈ మహాసభ కార్యక్రమాన్ని అందుకుకొనిపోవడానికి ఒక బృహత్తరమైన నూతన అంతర్జాతీయ వాణిజ్యసంస్థ ఏర్పాటు కావాలని ఈ దేశాలు అభిలషిస్తున్నాయి తమ అభిప్రాయాలను ఈ నూతన సంస్థ ద్వారా బలంగా అమలుకాగలరీతిలో ఈ నూతన వాణిజ్యసంస్థ నిర్మాణం వుండాలనికూడా అభివృద్ధిపొందే దేశాలు భావిస్తున్నాయి

ఈ ప్రతిపాదన మొత్తంగా అభివృద్ధి పొందిన దేశాలకు ఆమోదయోగ్యంగా లేదు ఈ ప్రతిపాదనను తాము ఆమోదించే పక్షంలో అల్పసంఖ్యాక దేశాలుగావున్న ఎత్తిమరాజ్యాలు తమ ప్రధానమైన ఆర్థిక విధానాలన్నీ ఈ నూతన సంస్థలో చర్చకు గురిచేయబడతాయని భావిస్తున్నారు.

అందువల్ల మెజారిటీదేశాల ప్రతిపాదనను బలహీనపర్చడానికి దానిని వ్యతిరేకించడానికి పశ్చిమదేశాలు తెరవెనకనాటకమాడుతున్నాయి తమ స్వప్రయోజనాలను సంరక్షించుకొనడానికి అనేక మిత్రహాయి పులను సాధించుకొనడానికి కూడా ఈ దేశాలు కృషి చేస్తున్నాయి.

రాజీ ధోరణి

ఉభయ పక్షాలమధ్య ఆమోదయోగ్యమైన కార్యాచరణకు సంబంధించి సంయుక్త పక్షకు ఉండేపక్షంలో అభివృద్ధి పొందిన దేశాల సహకారాన్ని సాధించడం సాధ్య కాగలదని ప్రతినిధులలో అధిక సంఖ్యాకులు గుర్తిస్తున్నారు అందువల్ల మిత్రహాయింపులు తప్పనిసరి అవుతాయి ప్రత్యేకకమిటీ మూడు రోజులుగా రాజీకి కృషిచేస్తున్నది. ఈ విషయంలో అది జయప్రదమైందీ లేనిదీ ఇప్పటికి ఇంకా తెలియలేదు

పేదదేశాలకు సహాయం

పారిశ్రామిక వంతమైన దేశాలు తమ జాతీయ ఆదాయం మొత్తంలో నూటికి ఒక్కవంతును అభివృద్ధి పొందే దేశాల సహాయానికి కేటాయించాలి యని ఐరాస జనరల్ అసెంబ్లీకి చేసిన ప్రధానమైన సిఫారసును 110 దేశాలు ప్రపంచ వాణిజ్య మహాసభ విన్న ఆమోదించింది.

ఈ ప్రతిపాదనకు అనుకూలంగా 107 దేశాలు ఓటు చేశాయి ఏ దేశమూ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించలేదు 9 దేశాలు ఓటింగుకు హాజరుకాలేదు

బంగారం కంట్రోలు బిల్లుపై సాక్ష్యాలు జూలై 20 నుండి తీసుకోవడానికి నిర్ణయం

న్యూఢిల్లీ జూన్ 9

బంగారం కంట్రోలు బిల్లుపై నియమించబడిన పార్లమెంటరీ శాసనకమిటీ నేడిక్కడ మొదటిసారిగా సమావేశమై జూలై 20 వ తేదీ నుండి సాక్ష్యాలను వినాలని నిర్ణయించింది

డిప్యూటీ స్పీకర్ శ్రీ యస్. వి కృష్ణమూర్తిరావు అధ్యక్షతను నేటి సమావేశం జరిగింది

కొత్తగా 4000 టీచర్ల నియామకం; విద్యాశాఖాధికారి వెల్లడి

హైదరాబాద్, జూన్ 9

స్థానికంగా పాఠశాలలో విద్యార్థులు చేయుతున్న దృష్ట్యా యీ యేడాది నాలుగువేల మందిని అదనంగా ఉపాధ్యాయులను నియమించడానికి నిర్ణయమైనదని రాష్ట్ర విద్యాశాఖాధికారి శ్రీ యల్ బుల్లెయ్యగారు నే డిక్కడ చెప్పారు.

వివిధ జిల్లాలలోవారు పంపబడతారన్నారు

ఆరో తరగతిలో 1500 కొత్త సెక్షనులను ప్రారంభించడానికి ప్రభుత్వం నిర్ణయించినదని కూడా ఆయన చెప్పారు చేరానుకొన్న ఒక్క విద్యార్థికి సీటు లేకపోవడమంటూ వుండరాదనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు

హైదరాబాద్‌నగరంలో వివిధ స్కూళ్ళకు వెళ్ళి పరిస్థితులను చూడవలసిందిగా అసిస్టర్లను విద్యాశాఖాధికారి కోరారు విద్యార్థులను చేర్చుకొనే విషయంలో ఉత్పన్నమయ్యే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించవలసిందిగా ఆయన కోరారు —

ప్రయివేటుగా పనిచేస్తున్న టీచర్లను యింతకుముందు పరిపత్తు స్కూళ్ళనుండి తొలగించారు. వారందరినీ యిప్పుడు తీసుకోవడానికి నిర్ణయమైనందున క్రమేణ టీచర్ల సంఖ్య సగటుకాలహర్షం వెలిబుచ్చింది.

శాసనమండలి ఎన్నికలు

శ్రీ కోదండరామయ్యను గెలిపించండి

ప్రదేశ్ కమ్యూనిస్టు సెక్రటేరియట్ విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 9

కృష్ణా జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గంనుండి శాసన మండలికి జరిగే ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ పాటిబండ్ల కోదండరామయ్యగారిని గెలిపించాలని ప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శివరం నేడు విడుదలచేసిన ప్రకటనలో విజ్ఞప్తిచేసింది

ప్రకటనలో యింకా యిలా ఉంది

శ్రీ కోదండరామయ్య గత 20 సంవత్సరాలుగా కృష్ణాజిల్లాలో ప్రజాఉద్యమ నిర్మాణంలో స్వార్థరహితంగా కృషిచేస్తూ వచ్చారు స్థానికసంస్థల నియోజకవర్గ ఓటర్లంతా తమ మొదటి ఓటును శ్రీ కోదండరామయ్య గారికి యిచ్చి వారికి విజయం చేకూర్చవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

పార్టీ సభ్యులూ సానుభూతిపరులూ పార్టీ అభ్యర్థి విజయానికి గట్టిగా కృషి చేయవలసినదిగా కోరుతున్నాం."

కొత్తగా రెండు మంత్రిత్వశాఖల ఏర్పాటు

న్యూఢిల్లీ జూన్ 9

కేంద్ర ప్రభుత్వంలోని నూతన మంత్రులు జూన్ 9 వ తేదీ మధ్యాహ్నంనుండి పదవులు స్వీకరించారని నేడు అధికారయుతంగా వెలువడిన పత్రికా ప్రకటన తెలుపుతున్నది

మంత్రిత్వ శాఖలను మార్పు చేయడంతో కొత్తగా ఇద్దరు కొత్త మంత్రులు సృష్టింపబడ్డారు

సంస్కృతి వ్యవహారాల మంత్రి, సాంఘిక భద్రత ఖనిజ వనరులమంత్రి వీరిద్దరూ సహాయ మంత్రులుగా వుంటారు.

భారతదేశానికై రష్యాలో భారీ ట్రక్కుల నిర్మాణం

మాస్కో, జూన్ 9

భారతదేశానికి పంపించేందుకై సోవియట్ యూనియన్‌లోని మిన్స్క్ మోటార్ ప్యాక్టరీలో 2 బస్సులు టిప్-ట్రక్కులు నిర్మింపబడుతున్నవని టాస్ వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

ఈ ఫ్యాక్టరీ రైతేడు ఇటీవల భారత దేశానికి వెళ్ళి వచ్చారు. ఉష్ణ దేశాలలో వనికి తగిన విధంగా ఈ ట్రక్కులను నిర్మిస్తున్నామని ఈయన టాస్ విలేకరికి తెలియ జేశారు.

ఉష్ణోగ్రత

విజయవాడ జూన్ 10

నేడు విజయవాడలో గరిష్ట ఉష్ణోగ్రత 107 డిగ్రీలు ఉన్నది

లావోస్‌లో అమెరికా విమానాల గస్తి

నిలిపివేత : సోవన్న ఫౌమా ఉత్తరువు

వియంతియానె జూన్ 10

లావోస్‌పై అమెరికా యుద్ధ విమానాలగస్తీ చర్యలను ప్రధాని సోవన్నఫౌమా ఆపి వేయించారు. ఆర్స్‌మైదానంపై గస్తీ చర్యలకు ఎగిరే అమెరికా విమానాలకు కాపుదలగా, అమెరికా యుద్ధ విమానాలు కూడా ఎగరాలని తా నెన్నడూ సూచించలేదనీ, ఈ అమెరికా గస్తీ విమానాలకు కాపుదలగా లావోస్ యుద్ధ విమానాలే ఎగరాలని తాను మొదట్లో సూచించాననీ, సోవన్నఫౌమా నేడు పత్రికల వారికి తెలిపారు అమెరికా విమానాల గస్తీ చర్యలు ఈవేళతో ఆగిపోతాయన్నారు

సోవన్నఫౌమా తీసుకున్న యీ నిర్ణయం అమెరికా రాయబార కార్యాలయాధికారులకు దిగ్భ్రాంతి కలిగించిందనీ, ఆ కార్యాలయంవారు తెలిపారు అమెరికా విమానాల గస్తీవల్ల ఆశించిన ప్రయోజనం ఇంకా పూర్తిగా నెరవేరలేదని అమెరికా రాయబారి థిమోతీ ఉంగర్ అన్నారు.

సోవన్నఫౌమా చర్య పరిణామంగా మితవాద వర్గాలు మరొక తిరుగుబాటు జరపవచ్చునని కొన్ని వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

వియంతియానెలోని సోవియట్ దౌత్యాధికారి వసిలీ చివిలెవ్ విన్న సోవన్నఫౌమాను కలుసుకొని మాట్లాడారు

అమెరికా రాయబారి ఉంగర్, బ్రిటిష్ దౌత్యాధికారి జాన్‌డెన్సన్‌లు అడాపడిగా మంతనాలు జరిపారు.

అమెరికా రాయబారి ఉంగర్ చాలదిగాలుగా కనిపించారు. అమెరికా విమానాల గస్తీని నిలిపివేయడానికి అమెరికా వారికి సోవన్నఫౌమాకు ఎప్పుడు ఒప్పందం కుదిరిందని విలేకరులు అడుగగా ఆయన జవాబు చెప్పనిరాకరించారు గస్తీ విమానాలకు కాపుదలగా అమెరికా యుద్ధ విమానాలుకూడా ఎగరడానికి సోవన్నఫౌమా ఎప్పుడైనా అంగీకరించారా అన్న ప్రశ్నకు కూడా ఆయన జవాబు చెప్ప నిరాకరించారు.

లావోస్ ప్రభుత్వ పైనిబంధనలు విన్న రక్షణ కార్యాలయంలో సమావేశమై, ఈ అమెరికా విమానాల గస్తీ సమస్యను గురించి ఏకాభిప్రాయాన్ని వెలిబుచ్చినట్టు పార్టీ ప్రతినిధి తెలియజేశారు.

జాతీయసమితి సమావేశంలో ప్రసంగించిన వారిలో కొందరు ఆంధ్ర తమిళనాడు ప్రతినిధులు తమ రాష్ట్రాలలోని పార్టీ అంతరంగిక పరిస్థితిని, విచ్ఛిన్నకుల కార్యకలాపాలను వివరిస్తూ ఐక్యతకై కేంద్ర కార్యదర్శివర్గం చేస్తున్న ప్రయత్నాలు పార్టీ సభ్యులలో ఆ దోషన కల్గిస్తూండని, సస్పెండ్ చేయబడినవారు తమ విచ్ఛిన్న కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నప్పటికి కేంద్రకార్యదర్శివర్గం ఐక్యతను గురించి మాట్లాడటం వల్ల పార్టీ సభ్యులు కలవర పడుతున్నట్టు తెలియ చేశారు

సస్పెండ్ చేయబడిన సభ్యులతో కేంద్ర కార్యదర్శి వర్గం జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలలో వ్యక్తమయిన విధానాన్ని నేడు ప్రసంగించిన వారంతా బలపరిచారు

ఇంకా రాష్ట్రాల పరిస్థితిపై ఆ యా ప్రతినిధుల ప్రసంగాలు పూర్తి కాకేడు రాష్ట్రాల జాతీయ సమితి తరిగి సంగళవారంనాడు సమావేశమయింది.

ఆ యా రాష్ట్రాలలో పార్టీ అంతరంగిక పరిస్థితిని గురించి, పోటీపార్టీ నిర్మాణ కార్యకలాపాల గురించి వివిధ రాష్ట్రాల ప్రతినిధులు జాతీయసమితికి నివేదికలను సమర్పించారు

జాతీయ సమితి సమావేశంలో ఆయా రాష్ట్రాలలోని పరిస్థితిని వివరిస్తూ ప్రసంగించినవారిలో శ్రీ సి అచ్యుతమేనన్ (కేరళ) శ్రీ మణలి కందస్వామి (తమిళనాడు), శ్రీ రాజేశ్వరరెడ్డి, శ్రీ రాజేశ్వరరావు (ఆంధ్ర), శ్రీ అవతార్‌సింగ్ ఘుమ్మన్ (పంజాబ్), శ్రీ కాళీశంకర్ శుక్ల (ఉత్తర ప్రదేశ్) శ్రీ ఇంద్రదేవ్ సిన్హా (బీహారు) గారలు ఉన్నారు

నేడు మాట్లాడిన వీరంతా పార్టీలో ఐక్యత సాధనకై కేంద్ర కార్యదర్శివర్గం చేసిన సూచనలు ఐరవరవారికి పార్టీ అదికాక ప్రతినిధి ఒకరు నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలియచేశారు

82 మంది సభ్యులను సస్పెండ్ చేస్తూ తీసుకొన్న క్రమశిక్షణా చర్యను రెండు పక్షాల మీద ఉపసంహరించుకోవటానికి వీరు తమ సంసిద్ధతను చూపినట్టు పార్టీ ప్రతినిధి తెలియచేశారు అని ఒకటి వారు ఏర్పాటు చేసిన పోటీ కమిటీలన్నిటిని రద్దుచేయాలి రెండు: వివిధ స్థాయిలలో పార్టీకమిటీల తీర్మానాలకు పెట్టుబడి ఉండాలి.

ఐక్యతకొరకు జాతీయ సమితి కృషి చేయాలని అయితే అది సూత్రబద్ధమైన ఐక్యతగా ఉండాలనే విషయంలో వీరంతా చర్చించారు మితవాదవర్గ నాయకుడయిన జనరల్‌పాలిరంతో సవాన్ ఆ సమావేశానంతరమే కోపంతో వెళ్ళిపోయారు.

విజయవాడ కృష్ణలంకలో 2 వేల ఇళ్లు అగ్నికి ఆహుతి

భ్రమరాంబపురం, డ్రైవరుపేట, నాయుడుపేటలో కొన్ని లక్షల ఆస్తినష్టం

బీభత్స దృశ్యాలు, ప్రజల హాహాకారాలు

విజయవాడ జూన్ 10

విజయవాడలోని భ్రమరాంబపురం, కృష్ణలంక, డ్రైవరుపేట, నాయుడుపేటలలో నేటి ఉదయం 10 గంటలకు ఘోరమైన అగ్నిప్రమాదం జరిగి దాదాపు 2 వేల ఇండ్లు దగ్ధమయ్యాయి. హాహాకారాలతోను, ఆర్తనాదాలతోను కృష్ణలంక, భ్రమరాంబపురం ప్రాంతమంతా బీభత్సంగా వున్నది మొత్తం కొన్ని లక్షల రూపాయల ఆస్తి నష్టమయింది

భ్రమరాంబపురం డ్రైవర్‌పేట నాయుడుపేట, కృష్ణలంక ప్రాంతం మొత్తం తగలబడిపోయింది.

గత రాత్రి సుమారు ఒంటిగంటకు కొక్కిలిగడ్డ సుబ్బారావు అనేవారి ఇల్లు తగులబడింది గాలి పెద్దగా లేకపోవడంవల్ల, సకాలంలో ఫైరింజన్లు రావడంవల్ల మంటలు అదుపులోకి వచ్చాయి.

ఇంకా కొన్ని యిల్లు తగులబడతాయని ఉదయం 6 గంటల నుంచి విపరీతమైన పుకార్లు బయలుదేరాయి

ఈ పుకార్లతో జనమంతా కృంగిపోవడి ఉదయం 6 గంటల నుండి పిల్లా, జెల్లాతో ఇళ్ళు ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలిపోవడం ప్రారంభించారు. మొత్తం పేట అంతా వలస పోతున్నారా అనిపించింది భయానక వాతావరణం అలుముకుంది. దానితో కొంతమంది పోలీసుస్టేషన్‌కువెళ్ళి రక్షణకల్పించవలసిందిగా అభ్యర్థించారు. పట్టణకమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ టి వెంకటేశ్వరరావు 3వ టౌను పోలీసుస్టేషనుకు వెళ్ళి తగు బందోబస్తుతరగుదులు తీసుకోవలసిందిగా కోరారు

వెంటనే పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ రాఘవన్న కొంత బందోబస్తుతో తొమ్మిదిన్నర గంటలకు అక్కడికి వెళ్ళారు. పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావు, శ్రీ దలసాని వెంకటరత్నం, శ్రీ వెల్లంకి సుబ్బారావు శ్రీ బెల్లపు శ్రీరాములు ప్రభృతులు పేటలంతా తిరిగి భీతాహం చెందవలసిన పనిలేదని జనానికి ధైర్యంచెప్పారు, ఫైర్ ఇంజన్లు ఏర్పాటుచేయబడుతున్నాయనీ, కంగారు పడవద్దని వీరులవెంట తిరిగి వివరించారు ఇలా చెబుతుండగానే సుమారు 10 గంటలపుడు భ్రమరాంబపురంలో పడమటివైపున టి.ఎన్. టి. రోడ్డు ప్రక్కన ఒక ఇంటికి నిప్పంటుకుంది. విపరీతమైన గాడ్పులు వీచటంతో భ్రమరాంబపురం, డ్రైవరుపేట, నాయుడుపేట కృష్ణలంకలో అత్యధిక భాగం మంటలపాలయింది. అక్కడక్కడా పక్కా దాబాలు తప్ప మిగతా వన్నీ దగ్ధమైపోయాయి.

బీ

విశాలాంధ్ర

జాతి ద్వేష విధానం

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతిద్వేషవిధానం, అత్యంత అమానుష రూపం ధరిస్తున్నది. వెర్వోర్డు పరిపాలన ఫాసిస్టు కిరాత కత్వాన్ని జ్ఞప్తికి తెస్తూ, ప్రపంచ శాంతికే భంగకరంగా తయారవుతున్నది

ప్రభుత్వవిధానాన్ని ఏమాత్రం వ్యతిరేకిస్తున్నారనే అనుమానం కలిగినాసరే ప్రభుత్వం అట్టి దేశభక్తులను నిర్బంధించి వారికి దీర్ఘకాల జైలుశిక్షలు విధిస్తున్నది కొందరిపై మరణశిక్షలుకూడా విధించింది తప్పుడు కేసులను కోర్టులలో నిర్వహిస్తున్నది.

ఈ విధంగా నిర్బంధించబడిన వారి నందరినీ వెంటనే విడుదలచేయవలసిందిగా భద్రతా సంఘం ఒక తీర్మానం ఆమోదించింది. ఏడుగురు తీర్మానానికి అనుకూలంగా ఓటు చేశారు వ్యతిరేకులు ఎవ్వరూలేరు కాని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, బ్రెజిల్ దేశాలు నాలుగు తీర్మానాల పట్ల తటస్థత అవలంబించాయి

సామ్రాజ్యవాద దేశాలు ఇస్తున్న ఈ ప్రోత్సాహం ఫలితంగానే వెర్వోర్డు ప్రభుత్వం ఫాసిస్టు నిరంకుశత్వాన్ని తన దేశంలో అమలు జరపగలుగుతున్నది.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అమలు జరుపుతున్న మాలపల్లి చట్టాన్నను సరించి నల్లజాతులవారికి స్కూళ్లు, పోస్టాఫీసులు, నివేశన స్థలాలు అన్నీ కేటాయింపుగా, ఉంచబడ్డాయి. అన్ని పౌరసత్వ హక్కులూహరించబడ్డాయి. ఈ అమానుష పరిస్థితులను వ్యతిరేకించిన కారణంగా, ఇప్పటికి 5 వేలకుపైగా, స్వాతంత్ర్యయోధులు కారాగారాలలో మగ్గుతున్నారు. వీరిలో ఆఫ్రికా ప్రజానాయకులైన నెల్సన్ మెండేలా, వాల్టర్ శిశులూ, తదితరు లున్నారు వీరిపై ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వంయోచిస్తున్నది.

వీరిపై ప్రభుత్వం దేశద్రోహ నేరం ఆరోపించి, కుట్ర కేసును సాగదీస్తున్నది

వీరందరినీ గత సంవత్సరం జూలై 11న ప్రభుత్వం అరెస్టుచేసింది. నాటి నుండి నేటివరకూ, వీరిని జైలులో అతి నికృష్టమైన బాధలకు గురిచేస్తున్నది

వీరు ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి కుట్ర చేశారంటూ, కొన్ని సత్రాలను కోర్టులో దాఖలు చేసింది. అనేకమందిని నిర్బంధించి, నెలల తరబడి వారికి ఏకాంతవాస శిక్ష విధించి, చిత్రహింసలకు గురిచేసి, వారిలో కొందరిని అప్రూవర్లుగా మార్చింది

ఈ సంవత్సరం ఏప్రిల్ 15 న ప్రభుత్వం మరో 11 మంది స్వాతంత్ర వీరులను నిర్బంధించి, మరోతప్పుడు కేసు బనాయించింది. ఇందులో శేక్‌టౌన్ విశ్వవిద్యాలయప్రొఫెసరు, ఇద్దరు మహిళా ఉపాధ్యాయినులు ఉన్నారు ఈ పదకొండుమందిలో ఒకరు మాత్రమే ఆఫ్రికన్ పౌరుడు మిగతా పదిమంది శ్వేతజాతివారే

శ్వేతజాతులవారిలో సైతం అభ్యుదయభావాలుగల మేధావులు పెక్కుమంది జాతిద్వేష విధానాన్ని వ్యతిరేకిస్తున్నారనేందుకు ఇది కార్యాక్షరం.

భారతీయులపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానానికి అంతులేదు.

24 సంవత్సరాలవయస్సుగల ఒక భారతీయ ఉపాధ్యాయునిపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇటీవల ఒక విచిత్రమైన ఉత్తర్వు జారీచేసింది.

అయిదేండ్ల పాటు ఆయన స్కూలులో విద్యార్థులకు పాఠాలు చెప్పే సందర్భంలో తప్ప, మరే సందర్భంలోనూ ఆంగ్లం నోరువిప్పి మాట్లాడరాదని ఆంక్ష విధించింది

మరొక భారతీయ ఉపాధ్యాయునిపై, ప్రతివారం పోలీసుస్టేషనుకు హాజరవుతూ ఉండాలని, తన పాఠశాలకు తప్ప, మరొక పాఠశాలకు ఆయన హాజరే కారాదని ఆంక్ష విధించింది.

ఆధునికనాగరక ప్రభుత్వం ఏదీ అనుసరించని అమానుష దౌర్జన్యకాండను సాగిస్తున్న దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి భద్రతాసమితి ఎన్ని విజ్ఞప్తులు చేసినా, అవి నిరర్థకం.

ఈ దుష్టత్వాన్ని అంతమొందించాలంటే ఆ దేశంపై ఆర్థిక ఆంక్షలు విధించటం ఒక్కటే మార్గం. అట్టి ఆంక్షలు విధించవలసిందిగా భారత ప్రతినిధి శ్రీమతి లక్ష్మీ మీనన్ భద్రతా సంఘంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేసింది

కాని, సామ్రాజ్యవాద దేశాల వ్యతిరేకత ఫలితంగా ఆ ప్రతిపాదన ప్రస్తావనకే రాలేదు

భారతదేశం 1946 లోనే దక్షిణాఫ్రికాతో వ్యాపారాన్ని నిలిపివేసింది. కాని మిగత దేశాలేవీ తోడ్పడనందున, ఆ చర్యవల్ల పెద్ద ఫలితమేమీ కలగలేదు.

ఈ సంవత్సరం ఏప్రిల్ 14.17 తేదీలలో లండన్‌లో జాతిద్వేష విధానానికి వ్యతిరేకంగా జరిగిన అంతర్జాతీయ సభ ఆర్థిక ఆంక్షలు విధించాలని సూచించింది ఈమహా సభకు 47 దేశాలనుండి సూచుమందికి పైగా ప్రతినిధులుహాజరైనారు. సుదీర్ఘ చర్చల తర్వాత, దక్షిణాఫ్రికాపై ఆర్థికఆంక్షలు విధించడం ఒక్కటే, అచ్చటి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావటానికి మార్గమని ఈ మహాసభ అభిప్రాయపడ్డది.

బ్రిటన్ ఆర్థిక ఆంక్షల ప్రతిపాదనలను వ్యతిరేకించింది. బ్రిటిష్ లేబరు పార్టీ నాయకుడైన విల్సన్ సైతం, ఆర్థిక ఆంక్షలు విధిస్తే బ్రిటిష్ వ్యాపారం నష్ట పడుతుందని ఆ సభకొక పత్రాన్ని సమర్పించాడు ఇది ఎంతో సిగ్గుచేటైన విషయం.

మానవ నాగరికతకే కళంకంగా తయారైన దక్షిణాఫ్రికా ప్రభుత్వ జాతివిద్వేష విధానాలను మార్పించటానికి ఆదేశంపై బచ్చితమైన ఆర్థిక ఆంక్షలు విధించి వాటిని అమలు జరపడం ఒక్కటే మార్గం

ఇందుకు సామ్రాజ్యవాదదేశాలు, వారి కాపేదార్లు వ్యతిరేకించటం ద్వారా దక్షిణాఫ్రికాలో, ఫాసిస్టుకిరంకుశత్వం స్థిరపడటానికి మాత్రమే తోడ్పడు తున్నాయి. ఈ చర్య మానవ నాగరికతకే కళంకం, ప్రపంచశాంతికే హానికరం.

మరికొన్ని చోట్ల నెహ్రూ చితాభస్మం నిమజ్జనం

శ్రీనగర్ జూన్ 9

శ్రీ నెహ్రూ చితాభస్మంలో కొంతభాగాన్ని లడక్‌లోని "లేకు మూడుమైళ్ళ దూరంలో వున్న చోర్లామ్‌సార్ వద్ద సింధునదిలో నిమజ్జనం చేశారు.

లడక్, కుషక్‌కు బాకూల ప్రధాన లామా నిన్న ఉదయం "పే"కు నెహ్రూ చితాభస్మం తీసుకొని వచ్చారు.

వేలాది ప్రజలు ప్రార్థనలు జరుపుతూ పుండగా, మంత్రాలను జపించుతూ వుండగా నెహ్రూ చితాభస్మం నదిలో కలిపారు.

అస్సామ్‌లో

నెహ్రూ చితాభస్మంలోని కొంతభాగాన్ని నిన్నటిరోజున అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ విమలప్రసాద్ చాలిహా బ్రహ్మపుత్రానది కలిపివేశారు.

ఈ నిమజ్జన కార్యక్రమం దాదాపు లక్ష మంది ప్రజల సమక్షంలో జరిగింది.

మణిపూర్‌లో

నెహ్రూ చితా భస్మానికి ప్రజలు జోహార్లు సర్పించేందుకుగాను చితా భస్మంగల పాత్రను మణిపూర్ ముఖ్యమంత్రి శ్రీ కీరాంగ్‌సింగ్ యింటి వద్ద వుంచారు

నిన్న ఆ చితా భస్మాన్ని నంబూలా, నాగా వదుల్లో ముఖ్యమంత్రి వేదమంత్ర పఠనం జరుగుతూవుండగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వేలాది ప్రజలు పాల్గొన్నారు.

మద్రాసు స్టేడియమ్‌కు నెహ్రూ పేరు

మద్రాసు జూన్ 9

మద్రాసునగరంలో కార్పొరేషన్ స్టేడియమ్‌కు నెహ్రూ స్టేడియమ్ అని నామకరణం చేయాలని నిర్ణయించారు.

ఈ స్టేడియం 1946 లో నిర్మించబడింది

నెహ్రూ పేరిట ఈ స్టేడియమ్‌ను యిక ముందు పిలవాలన్న ప్రతిపాదనను ద్రవిడ మున్నేత్ర కజగం డిప్యూటీ నాయకుడు శ్రీ చిట్టిబాబు ప్రవేశపెట్టారు.

ఒరిస్సాలో నెహ్రూ అస్థి నిమజ్జనం

పూరీ, జూన్ 9

శ్రీ నెహ్రూ చితాభస్మం ఒరిస్సాలోని 14 నదులలో నేడు నిమజ్జనం చేయబడ్డది.

పూరీవద్ద బంగాళాఖాతంలో చితాభస్మంలో కొంత నిమజ్జనం చేయబడే సందర్భంలో 20 వేల మంది ప్రజలు అక్కడ హాజరైనారు.

చితాభస్మ పేటికను భువనేశ్వర్ నుండి గవర్నర్ జోస్సా, ముఖ్యమంత్రి బిజూపట్నాయక్ గారలు తీసుకువచ్చారు.

ప్రజాకార్యాచరణే నెహ్రూ విధానాల అమలుకు రక్ష

నెహ్రూకు వారసులెవరు ? భారత ప్రజలే

ఈ ప్రశ్నకు మరో సమాధానం అసంభవం. ఆయన విడిచి వెళ్ళినపతాకాన్ని తమ భుజస్కంధాలపై నెత్తుకోవలసినవారు ప్రజలే. ధనాఢ్యవర్గాలు యిందుకు భిన్నంగా జరగాలని చాలా కాలంగా కోరచేస్తున్నారు. ఆయన మృతితోనే రణగుణధ్వని మరింత హెచ్చింది పచ్చి అభివృద్ధినిరోధక విధానాలవల్ల, నెహ్రూపేర ప్రచారంలోనికి వచ్చినఅభ్యుదయకర విధానాలన్నింటినీ ప్రతిఘటించడంద్వారా అప్రతిష్టపాలయిన వ్యక్తులను, శక్తులనూ యీ వర్గాలు తిరిగి అధికారంలో ప్రతిష్ఠింప జూస్తున్నాయి. వారిని మంత్రిపదవుల్లోనికి చొప్పించజూస్తున్నాయి

ప్రధాన మంత్రి పదవిని హస్తగతం చేసుకోవడానికి వారు చేసిన తొలి ప్రయత్నం విఫలమైంది ఐనా వాళ్లు నిరుత్సాహపడిపోలేదు. మిగతా మంత్రి పదవుల నైనా చేజిక్కించుకోవాలని ప్రయత్నించ ఆదుర్దా నారంభించాయి. మంత్రి వర్గంలో సీనియర్ హోదాలు సంపాదించాలనీ, ప్రధాన మైనశాఖలను హస్తగతం చేసుకోవాలనీ వారి లక్ష్యం

ఈ వాదాంతంలోనో, అంతకు కాస్త ముందుగానో కొత్త కేంద్ర మంత్రివర్గం వ్యూహం వెల్లడికావచ్చు. (ఈ సంచిక వెలువడేముందుగానే యిది జరుగనూవచ్చు) అనేక రకాల వూహాగానాలు జరుగుతున్నాయి. ప్రజా ఆందోళనవలనగాక గత సంవత్సరం ఉద్యోగన జర్జిగన వచ్చి మితవాదులైన పాత మంత్రులు కొందరికి తిరిగిప్రధానమైన శాఖలు అప్పగించడే సూచనలు కానవస్తున్నాయి. ప్రజలు ఈ ప్రమాదంపట్ల హెచ్చరికతో వుండాల్సిన అవసరం యెంతయినావుంది.

కీర్తిశేషులైన నెహ్రూ అనుసరించిన విధానాలనే కొనసాగిస్తామని చెప్పుకుంటూనే, ఆ విధానాలను మూలానికంటా వ్యతిరేకించు తున్నవారిని తిరిగి అధికారంలో ప్రవేశపెట్టడానికి నుముఖత కనబర్చడంలో బొత్తిగా అర్థంలేదు ఇది పరస్పరవిరుద్ధమైన విషయం ప్రభుత్వంలో యెవరున్నా, యేమీ పరవాలేదంటూ వాదించే శ్రీ రాజాగోపాలాచారి వంటి వారు కొందరున్నారు అధికార పదవుల్లోని వ్యక్తులెవరైనా, పాలకపార్టీ కాంగ్రెసే కదా అని వారి వుద్దేశం.

మనదేశ ప్రజలు యీ దుర్భ్రమను యేనాడో పటాపంచలు చేశారు. అధికారయుతమైన పదవుల్లో యెవరుండాలనేది ప్రజలకు సంబంధించినవిషయం. ప్రస్తుతమున్న సందిగ్ధ వాతావరణం పదిమంది పోగైన ప్రతిచోటా, వీధుల్లో, మిల్లుగేట్ల ముందు, సంతాషణలల్లో ఏ లెక్కలలో ప్రజలు యిదే అంశాన్ని చర్చిస్తున్నారు. నిర్వంద్వంగా తమ అభిప్రాయాల్ని ప్రకటిస్తున్నారు . . .

అభివృద్ధి నిరోధక వర్గాల వైఫల్యం

అధికారంకోసం సిగ్గు మాలిన కాట్లాటవల్ల సర్వత్రా ప్రజల యీసడింపు వెల్లడౌతూవుంది తటస్థ నీతికి సోషలిజానికి శత్రుశక్తులు, అధికారం హస్తగతం చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలవల్ల ఆందోళన వ్యక్తమౌతున్నది.

సర్వత్రా ఒకే ఒక కోర్కె, ఒకే ఒక నినాదం ప్రతిధ్వనిస్తున్నది: మొరార్జీ ప్రధాని కావాలనేదే నినాదం.

మొరార్జీ ఓటమిని ప్రజలు తమ విజయంగా భావిస్తున్నారు; నెహ్రూఆశయాలపట్లకాదు ప్రకటించిన విధేయతకు దానినిగీటురాయి భావించుకొంటున్నారు. ఉవ్వెత్తున లేచిన ప్రజాఉద్యమ వాంఛనుమన్నించి, నెహ్రూ గత సంవత్సరం అతడికి ఉద్యానన చెప్పారు అతణ్ణి సమర్థించే దుష్టశక్తులు యెన్ని కుతంత్రాలు చేసినా, ఆ వ్యక్తి తిరిగి అధికారంలోకి రాలేకపోయాడు

సావధానత అవసరం

పోరాటం మొదటిదశ ముగిసింది. అయినా ప్రమత్తంగా వుండటానికి వీల్లేదు. మితవాద వరాలు తమ శక్తిని కూడతీసుకొని, మంత్రివర్గంలో మెజారిటీని సంపాదించుకుంటాయనీ, నెహ్రూ విధానాలను ధ్వంసం చేయడానికి కృత నిశ్చయులైన శక్తులు అధికార పదవులను చేజిక్కించుకొంటాయని ప్రజలు ఆందోళన చెందుతూనేవున్నారు.

ప్రజలు వ్యక్తం చేస్తున్న యీ ఆందోళన సకారణమా కాదా అనే విషయం మరికొద్ది రోజుల్లో తేలిపోతుంది తుది ఫలితమేమైనా, ప్రజలలో యీ రకమైన ఆందోళనకు ఆస్కారం వుండడాన్ని బట్టే, ప్రజలు మున్ముందు మరింత సావధానతతో అవసరమని బోధ పడుతూవుంది.

నెహ్రూ విధానాలపట్ల విదేయత నువెలిబుచ్చే ప్రకటనలు, స్టేట్‌మెంట్ మెట్లు ఎన్నైనా వెలువడవచ్చు. అలాంటి ప్రకటన లెన్ని జరిగినా, అందుకు అనుగుణమైన నిర్దిష్ట ఆచరణ లేకపోతే, వాటికి అర్థమే లేకుండా పోతుంది.

మితవాద అభివృద్ధినిరోధకశక్తులు ఒత్తిళ్ళు, వాటి మోసపు వ్యవహారాలూ పెరిగి తీరుతాయి వీటన్నింటినీ, ప్రతిఘటించగల శక్తి సంపన్నులూ, అనుభవశాలి అయిన నెహ్రూ మన మధ్యనుండి నిష్క్రమించడంతో యీ ప్రమాద తీవ్రత సహజంగానే హెచ్చి తీరుతుంది.

ప్రభుత్వంలోనూ కొత్త మంత్రివర్గంలోనూ, మితవాద వర్గం తన బలాన్ని పెంచుకోవడంలో సఫలమైతే, నెహ్రూ పతాకకు ప్రమాదం తప్పదు ఆ లక్ష్యాలు కలుషితమౌతాయి పమ్మవుతాయి ఆ పతాకను రక్షించే బాధ్యత భారతప్రజలపై పడుతుంది రాజీలేని విధంగా నెహ్రూ సృజనాత్మక విధానాల పరిరక్షణకు నిరంతరంగా పోరాడాల్సి వుంటుంది

నెహ్రూ అస్తమయానంతరం దేశ భవిష్యత్తును, కొద్దిమంది అధికార దుర్దాహులకు అప్పగించ జాలం అందుకనే మనప్రజలు అపూర్వమైన చైతన్యంతో, పట్టుదలతో కార్యరంగంలోకి రావాలి సామ్రాజ్యవాదులకూ అభివృద్ధి నిరోధకులకూ లొంగిపోవడం తగదు. ఈ వర్గాల ఒత్తిళ్ళను ప్రతిఘటించే లక్ష్యంతో కొత్త ప్రభుత్వం తీసుకొనే ప్రతి చర్యనూ ప్రజాంతా విధిగా సమర్థించితీరుతారు.

నెహ్రూ పేరిట ప్రచురితమైన అభ్యుదయకరవిధానాలు, పురోగమించాలంటేభారతప్రజలు చారిత్రతిలుకోవాలి ఏ ఒక్క వ్యక్తి గూడా యీ కార్యాన్ని సాధించలేడు. ప్రజలంతా ఉమ్మడిగా యీ కర్తవ్య నిర్వహణకు సిద్ధపడాలి.

నెహ్రూ విడిచి వెళ్లిన భారాన్ని దేశప్రజలే స్వీకరించాలి . . . .

(న్యూఏజ్ సంపాదకీయం, జూన్ 2)

నిరాయుధీకరణ సమావేశం తిరిగి ప్రారంభం

జెనీవా, జూన్ 9

ఆరు వారాలపాటు వాయిదా పడిన తర్వాత జెనీవాలో 17 దేశాల నిరాయుధీకరణ సమావేశం నేడు తిరిగి ప్రారంభమయింది

సమావేశానికి ఒక ఏజెండా అంటూ బ్రిటిష్ ప్రతినిధి సీటర్‌హామ్ ఒక ప్రతిపాదనచేశారు. సమావేశం ముందున్న వివిధ ప్రతిపాదనలను గనుక ఇంకా క్షుణ్ణంగా పరిశీలిస్తే, వీటిలో ఏది ఒప్పుదానికి ప్రాతిపదిక కాగలదనే విషయము తేలుతుందని ఆయన అన్నాడు.

అణ్వస్త్ర వాహక సాధనాల ఉత్పత్తిని నిలివేయడం, ఉభయపక్షాల బాంబర్ విమానాల విధ్వంసన, తనిఖీ కేంద్రాల ఏర్పాటు, అణ్వస్త్ర వ్యాప్తిని అరికట్టడం, అణ్వాయుధాల ఉత్పత్తికి ఉపయోగపడే అణుపదార్థం ఉత్పత్తి ఇంకాతగింపడం గురించి ఒప్పందం-ఇవి ఇప్పుడు సమావేశం ఎజెండాలో ఉండాలని థామస్ సూచించారు సవంబరులో జరుగనున్న జనరల్ సర్వసభ్య మహాసభకు నిరాయుధీకరణ సమావేశం తన నివేదికను సమర్పించవలసి ఉంటుందని కూడా ఆయన తెలియజేశారు

తనిఖీలను గురించి తాము కొన్ని ప్రతిపాదనలను చేస్తామని అమెరికా ప్రతినిధి విలియమ్ ఫాస్టర్ అన్నారు.

అణ్వస్త్ర వాహక సాధనాల తొలగింపు సమస్యను పరిశీలించేందుకు ఏర్పడబోయే ఉపసంఘంలో చేరి పనిచేయాలానికి సోవియట్ అంగీకారాన్ని వాలెరియన్ జోరిన్ తన ప్రసంగంలో తెలిపారు. అయితే అణుపత్రం" విషయమై సోవియట్‌చేసిన ప్రతిపాదనను ప్రాతిపదికగా స్వీకరించాలని పట్టుపట్టారు.

మార్చి 26 న భారతదేశం ప్రతిపాదించినట్లు నిరాయుధీకరణ మొదటిదశలో ఆయుధాలను బాగా తగ్గించి వేయాలి, అయితే అమెరికా పరిమితమయిన అణుదాడికాలే ఉంచుకోవచ్చునని ప్రాతిపదికపై చర్చ జరగాలని ఆయన సూచించాడు.

జాన్సన్ సందేశం

తిరిగి ప్రారంభమయిన నిరాయుధీకరణ సమావేశానికి అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఒక సందేశం పంపారు. అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల విషయమై మాస్కోలో జరిగిన పాక్షిక ఒప్పందమూ, అణ్వాయుధాల నిర్మాణానికి పనికివచ్చే అణుపదార్థాలకు ఉపయోగపడే అణుపదార్థం ఉత్పత్తిని తగ్గించడానికి జరిగిన ఒప్పందమూ, నిరాయుధీకరణ దిశగా మొదటి ముందడుగు అని ఈ సందేశంలో తెలిపారు.

హిందూ పత్రికలో ప్రూఫ్ రీడర్‌గా చాలా కాలం పనిచేసిన టి. యస్. తులసి నాయుడు తన 57 వ ఏట జనరల్ ఆస్పత్రిలో మరణించారు.

అమెరికన్ వ్యాపారస్తులతో భారత ప్రతినిధుల చర్చలు

న్యూయార్క్, జూన్ 8

ఆర్థిక స్వయం శక్తిని సృష్టించుకోడానికి ఒక ముఖ్యమైన అంశంగా ప్రైవేటు పెట్టుబడిని ప్రోత్సహించే విధానాన్ని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ప్రభుత్వం కొనసాగిస్తుందని అమెరికా వ్యాపారస్తులకు భారత ప్రభుత్వ ఉద్యోగులూ, దౌత్యోద్యోగులూ హామీ ఇచ్చారు.

స్వయోత్పాదక మిశ్రమ ఆర్థిక వ్యవస్థను సాధించడంలో భారతదేశ ప్రగతిని గురించిన యీ అభిప్రాయాన్ని భారతదేశంలో పెట్టుబడులు పెట్టడంలో ఆసక్తిగల కంపెనీల ప్రతినిధులు 60 మందికి పైగా విన్నారు.

అమెరికా యజమానుల సంఘం అధ్వర్యాన "భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపారం చేయడం' అనే విషయంమీద మూడు రోజులపాటు జరిగిన సదస్సులో యీ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ నెహ్రూ స్థాపించి పోయిన విధానం యొక్క స్థూలరేఖలను, ప్రజాతంత్ర చట్రంలో ప్రణాళికాబద్ధ ఆర్థిక అభివృద్ధి అనే ముఖ్యమైన విధానంతో సహా అనుసరిస్తానని కొత్తప్రభుత్వం యిప్పటికే స్పష్టపరిచిందని, వాషింగ్టన్‌లోని భారతదౌత్య కార్యాలయంలోని ఆర్థిక మంత్రి శ్రీ శెట్టి, కొండరాజన్ యీ సదస్సు ప్రారంభ సమావేశంలో చెప్పినారు.

'సోషలిజం' అనే మాటను అమెరికాలో అపార్థం చేసుకొంటున్నారనీ, ఆ అపార్థాన్ని తొలగించాలనీ అంటూ, భారతదేశ అభిప్రాయంలో సోషలిజం అంటే 'సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయం ద్వారా ప్రజా సంక్షేమం కలిగించడం మాత్రమే అని ఆయన అన్నారు జాతీయకరణ ప్రభుత్వ లక్ష్యంకాదని ఆయన అన్నారు.

ఆర్థిక ప్రణాళికా పరంపరలో "వ్యక్తిగత చొరవకూ, వ్యక్తిగత వ్యాపారానికీ, ముఖ్యమైన పాత్ర, పెరుగుతున్న పాత్ర" యివ్వబడిందని ఆయన అన్నాడు.

కొత్త ప్రధాని యెన్నిక భారత దేశంలో పనిచేస్తున్న ప్రజాస్వామ్యక్రమానికి నిదర్శనం అని, న్యూయార్క్‌లోని భారత పెట్టుబడి కేంద్రం అనే అర్థాధికార సంస్థ డైరెక్టరు శ్రీ గోపాల మీనన్ అన్నారు.

ప్రజా తంత్ర సంస్థలు కొన్ని బాటలు తీర్చినాయి గనుక తీవ్రమైన మార్పులు చేయడం కష్టమని ఆయన అన్నారు.

అమెరికాలోని వ్యక్తులూ, సంస్థలూ, బ్యాంకులూ, భారత భాగస్థులతో కలిసి సుమారు 20 సంయుక్త వ్యాపార సంస్థలూ స్థాపించినారని ఆయన అన్నారు.

ఆర్థికవేత్త, చరిత్రకారుడయిన శ్రీ యం పట్టాభిరామన్ భారత ఆర్థిక వ్యవస్థలోని అన్ని అంశాలనూ సమగ్రంగా వివరిస్తూ, వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోయి నందువల్లా, విదేశ మారకం యిబ్బందులవల్లా కరవూ యిబ్బందులవల్లా మూడవ ఎంచవర్ష ప్రణాళిక మొదటి రెండేండ్లలోనూ వెనకబడిందని అన్నాడు.

కాని యిప్పుడు పారిశ్రామిక ఉత్పత్తి 10 శాతం మంచిన పెరుగుతున్నదనీ, వ్యవసాయ ఉత్పత్తి కూడా పెరిగే సూచనలు కనపడుతున్నాయనీ, ఆయన అన్నాడు.

రక్షణ ఖర్చు పెంచుదల భారంగా వుండినప్పటికీ, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు ఆశావహంగా వున్నాయని ఆయన అన్నాడు

భారత అధికారులూ అమెరికా వ్యాపారస్తులూ, సదస్సు వద్ద సంభాషణలు సాగిస్తున్నారు. భారతదేశంలోని పంపిణీ, మార్కెటింగ్, పన్నుల విధానం, కంపెనీల నిర్మాణం బ్యాకింగు, ఫైనాన్సింగు మొదలైన అంశాల మీద కేవు ఉపన్యాసాలు వుంటాయి.

గుంటూరు నుండి నెం 5 సర్వేపార్టీ ఆఫీసు బదలాయింపు

ప్రభుత్వానికి దండగభర్చు సిబ్బందికి ఇబ్బందులు కలుగగలవని భావన

గుంటూరు, జూన్ 10

ప్రస్తుతం గుంటూరులో వున్న నెం 5, సర్వే పార్టీ ఆఫీసును ఇక్కడి నుండి వరంగల్‌కు మార్చడానికి ప్రభుత్వం తల పెట్టినట్లు తెలుస్తుంది. దీని మూలంగా ఈ ఆఫీసులో పని చేస్తున్న దాదాపు 150 కుటుంబాలకు, యిబ్బందులు కలగడమే గాక వేలకొద్ది రూపాయలు ప్రభుత్వ ధనం వృథాకాగలదని భావిస్తున్నారు.

ప్రభుత్వం దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం ఆఫీసు కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన సాధక బాధకాలన్నింటినీ ఆలోచించి అన్ని విషయాలకూ గుంటూరు కేంద్రంగా వుండగలదనే ఉద్దేశ్యంతో ఈ ఆఫీసును ఒంగోలునుండి యిక్కడికి మార్చింది. నాలుగు సంవత్సరాలు పూర్తి కాకముందే ఈ యూనిట్‌ను తగినంగా పనిచేసే వరంగల్‌కు మార్చడానికి ప్రభుత్వంసిద్ధమైనట్లుతెలుస్తుంది ప్రస్తుతం గుంటూరులో ఉన్న ఈ యూనిట్ భవనాలు ప్రభుత్వ అధీనంలో వున్నాయి. వరంగల్‌లో అద్దెభవనంలో ఈ ఆఫీసును నెలకొల్పవలసి వుంటుంది. దీని మూలంగా అటుప్రభుత్వానికీ యిటునిబ్బందికీకూడా యిబ్బందులు కలగగలవని నిబ్బంది భావిస్తూవుంది. ప్రస్తుత పరిస్థితిలో వరంగల్ ప్రాంతంలో చేయవలసినపని ఎక్కువగా లేకపోయినప్పటికీ ఈ విధంగా ఈ ఆఫీసును తరలించడంవల్ల టి ఎల రూపంలోనూ, ట్రాన్సిట్ రూపంలోనూ ఇతరతర భవనాలకు వేలకొద్ది రూపాయలు ప్రభుత్వానికి అదనపు ఖర్చే గాకుండా మీదుమిక్కిలి నిబ్బందికి ఎంతో శ్రమ ఇబ్బందులు కలుగుతాయని తత్పరితంగా యూనిట్ పని కుంటుపడటం గూడా జరుగుతుందని వుద్యోగులు భావిస్తున్నారు.

బొంబాయి నౌకాదళాధికారికి పిడ్డోలు

బొంబాయి జూన్ 10

బొంబాయి స్థావరంలో గత నాలుగు సంవత్సరాలుగా నౌకాదళం ఫ్లాగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న, రేర్ అడ్మిరల్ యస్ జి కర్మార్కర్‌కు ఆయన సహోద్యోగులు, నావికులూ నిన్న బొంబాయి రేవులో వున్న 'ఐ.యన్.యస్. ఢిల్లీ' నౌకలో వీడ్కోలునిందుచేశారు.

భారత దేశానికి 9 కోట్ల డాలర్ల రుణం

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 9

భారతదేశంలో పారిశ్రామిక పరికర ఉత్పత్తిని పెంచేందుకై కొమ్మిది కోట్ల డుణం ఇవ్వనున్నామని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (ప్రపంచ బ్యాంకుకు అనుబంధించబడినసంస్థ) నేడు ప్రకటించింది.

యంత్రాల వ్యాపార వాహనాల నిర్మాణ పరికరాలు మొదలగు వస్తువుల ఉత్పత్తిని పెంచేందుకు ఈ పరిశ్రమలకు అవసరమయిన విడిభాగాలను ఇప్పటికన్నా ఎక్కువ మోతాదులో దిగుమతి చేసుకోడానికి తోడ్పడుతుందని దీనివల్ల తెలియజేస్తున్నది.

అమెరికాలో నీగ్రోలపై అత్యాచారాలు

టూస్కలూసీ (అలబామా), జూన్ 9

పౌరహక్కులకై నేడు ప్రదర్శనలు జరపుతున్న నీగ్రోలపై పోలీసులు దాడి చేశారు. పరిణామంగా 32 మంది నీగ్రోలకు గాయాలు తగిలాయి. నలుగురు పోలీసులు కూడా గాయపడ్డారు. ఈ సందర్భంలో పోలీసులు 29మంది నీగ్రోలను అరెస్టుచేశారు అరెస్టుఅయినవారిలో ప్రదర్శన ఏర్పాటుచేసిన సంస్థ నాయకుడు రెవరెండ్ రోగర్స్ మెదలగువారు వున్నారు

పోలీసులు ప్రదర్శకులపై లాఠీలు, బాష్పవాయువు ప్రయోగించారు.

తన భార్యతన శకుంతలమ్మను హత్య చేశాడనే నేరంపై మద్రాస్ మెంబర్ కోర్టులో పనిచేస్తున్న అప్పుగా ముదలియార్ అను విసాయిని పోలీసులు అరెస్టు చేశారు.

పెట్టుబడిదారీయేతర పంథాలో పురోగతి అంటే ఏది?

ప్రశ్న సోషలిజమో, పెట్టుబడిదారీ విధానమో, రెండింటిలో యేదో ఒకటే వుండవచ్చు తప్ప పెట్టుబడిదారీ అభివృద్ధి పంథా అనేది ఎలా సాధ్యం?

సమాధానం సిద్ధాంతానికంటే, వాస్తవ జీవితానుభవమే మేలో మనంపన్నమైందని లెనిన్ మనకేనాడో బోధించాడు

సర్వత్రాహర్షధ్వనులు గొని రావడానికీ, సిద్ధాంతం మార్గదర్శకం కావాలంటే మనం మార్క్సలపెట్టిన ఆ వాస్తవాలెలాంటివో ముందు జ్ఞప్తిలో అర్థం చేసుకోగలగాలి.

అందుకని, పెట్టుబడిదారీ యేతర అభివృద్ధి పంథాయేలా సాధ్యం అని అడిగే కంటే, అలాంటి పంథా నెగ్గిన ఉదాహరణలే వైనా వున్నవా అని ప్రశ్నించడం ఉచితంగా వుంటుంది

అక్టోబర్ విప్లవానంతరం అలాంటి ఉదాహరణలు లభించాయి వాటి ఆధారంపైనే లెనిన్ పెట్టుబడిదారీ యేతర పంథా అనే థీసిస్‌ను రూపొందించారు అందుకనే "పరిశుద్ధ లెనిన్‌సులమని చెప్పుకొనేవారు పెట్టుబడిదారీ విధానేతర అభివృద్ధి పంథాపట్టి బూటకమని వాదించడం మహాపోద్యమనిపిస్తుంది

అనాటికి సోవియట్ యూనియన్‌లో అంతర్భాగాలైన ఆసియా రిపబ్లిక్కుల అనుభవమూ, మంగోలియాఉదాహరణ అయినముందున్నాయి ఈ రాజ్యాలన్నిటిలోనూ అనాటికి పెట్టుబడిదారీ పద్ధతి నడంతాలు అభివృద్ధి చెందనేలేదు. అలాంటి వేమైనా వున్నా, అనివాలా ప్రాథమికస్థితిలోను, సామ్రాజ్యవాద పెట్టుబడుల రూపంలోనూ మాత్రమే వుండేవి పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందకుండా తగినంత సంఖ్యలో కార్మికవర్గం అస్తిత్వంలోనికి వచ్చే పనుల్లేవేవు. కార్మికవర్గమూ, ఆ వర్గానికి అగ్రగామిగా వుండే కమ్యూనిస్టు పార్టీ లేకుండా సోషలిస్టువిప్లవంగానీ, సోషలిస్టు అభివృద్ధిగానీ అసూహ్యమే

అటువంటి తొగల ఎత్తిలోనో టూ స్వామిక లేవా బానిసత్వ సామాజిక వ్యవస్థలున్న ఆ రాజ్యాలు ఎలాంటి లక్ష్యాల్ని స్వీకరించారు? ఈ రకమైన వెనుకబాటు తనంలో వున్

ఆంధ్ర రాజధానిలోని మురికి పేటల దుర్భర పరిస్థితులు

రాష్ట్ర ఆర్థిక, గణాంక శాఖ సర్వేలో వెల్లడైన సమాచారం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక, గణాంకశాఖ యిటీవల హైద్రాబాద్ నగరంలోని మురికిపేటలలో నివసించే ప్రజల సాంఘిక, ఆర్థిక పరిస్థితులపై ఒక సర్వే జరిపించింది.

ఈ నగరమంతటా మొత్తంపైన మురికిపేటలుగా పేర్కొనబడే ప్రాంతాలలో నివసిస్తున్న 28,564 కుటుంబాలను గురించిన సమాచారం సేకరించారు వీటిలో 5,537 ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలు. 3,334 ప్రయివేటు ఉద్యోగులు. 1,972 రిక్షా డ్రయివర్లు, 4,262 యితరత్రా కూలివాని పనులు చేసు కొనే కుటుంబాలు వున్నాయి. మొత్తంపైన ఈ పేటల్లో నివసించేవారు 60 శాతంపైగా కార్మికవర్గమేనని తేలింది.

మురికిపేటల పెరుగుదల

నగరంలో యీ రకమైన పేటలు విపరీతంగా పెరిగి పోతున్నట్లు యీ సర్వేవల్ల దృష్టపడింది హైద్రాబాద్ నగరం పాత ప్రాంతంలో గత 15 సంవత్సరాల్లోనూ, యీ పేటలజనాభా 50 శాతం పెరిగింది. ఇదే వ్యవధిలో నగరంలోని యితర అనేక కొత్త ప్రాంతాల్లో 85 కొత్త పేటలు వెలిశాయి. వాటి జనాభా 88 వేల మందకు వుంటుంది. నగరంలో మొత్తంపైన 88 యీ రకపు పేటలున్నవి వాటిలో 1,11,552 మంది ప్రజలు నివసిస్తున్నారని అంచనా వేశారు.

నగరంలో పరిశ్రమల పెరుగుదల వల్లనూ, నిరుద్యోగం, గృహనిర్మాణ అర్థులు పెరిగి పోవడం, పరిశ్రమలకోసం పరైన గృహవసతి,తక్కువ్వాణ లేకపోవడం వలనగూ యీ పేటల జనాభా పెరుగుతున్నదని, యీ సర్వే వ్యాందం తన నివేదికలో తెలియ జేసింది.

నగటున 4.7 సంఖ్యలో వున్న ఒక్కొక్క కుటుంబానికి, 196 అడుగుల అడుగుల విశేష స్థలం లభిస్తూవుంది.తలకు 41.7 అడుగులస్థలం మాత్రం వుంటున్నది దీనినిబట్టి యీ పేటల్లో జనసమ్మర్థం, క్రిక్కిడి యెంతయిందిగావుందో శోధపడుతూవుందని వీరు తెలియజేశారు.

ఈ ప్రాంతాలన్నింటిలోను పారిశుద్ధ్యవసతులు ఒకేరకమైన అధ్వాన్నస్థితిలో వున్నాయి 60 శాతం జనాభాకు మరుగుదొడ్లు తేనలేవు 19 శాతానికి మాత్రం మున్సిపాలిటీ నిర్మించిన మరుగుదొడ్లు అందుబాటులో వున్నవి. ఈ పరిస్థితివల్ల అనేక జబ్బులు వస్తున్నవి 1963 సంవత్సర కాలంలో 1050 మందికి తీవ్రమైన జబ్బులు కలిగాయి. వాటిలో 80 క్షయరోగులు, 50 ఉబ్బసపు రోగులూ, మరో 19 కుష్టువ్యాధిరోగులు గూడా వున్నాయి. ఈ కరచు జబ్బుల పరిణామంగా, వారు తమ పనులకు సరిగా హాజరుకాలేకపోతున్నారు వారి ఆదాయాలు దెబ్బతింటున్నవి అంటువ్యాధుల వల్ల మొత్తం ప్రాంతాని కంతటికీ ప్రమాదం యేర్పడుతూవుంది.

పాఠశాలవయస్సు బిడ్డలు

మురికిపేటలలో నివసించే జనాభాలో 6-14 సంవత్సరాలమధ్య పాఠశాల వయస్సులోవున్న బిడ్డలు 31 021 మంది వున్నారు ఈ సంఖ్యలో 16084 మంది మగపిల్లలూ మిగతావారు ఆడపిల్లలూనూ. నిర్బంధ ప్రాథమిక విద్యా ప్రణాళికక్రింద వీరంతా పాఠశాలకు వెళ్ళవలసినవారే. అయితే, వారిలో 35.02 శాతం మాత్రమే బళ్ళకు వెళ్తున్నారు

ఆదాయం

ఈ ప్రాంతాలలో నివసించే కుటుంబాల సగటు ఆదాయం నెలకు రు 30-50 నపైసలు. అంటే తలవారీ ఆదాయం రు 18-34 రోజుకు 62 నయాపైసలు మాత్రం. ఈ జనాలలో 62 శాతం నెలకు రు. 75 లకంటే తక్కువ ఆదాయమే సంపాదించుకున్నారు. ఈ కుటుంబాల నెలవారి సగటు అప్పు రు. 83-69 న. పైసలని అంచనా వేశారు. ఈ మొత్తంలో మూడింట రెండు వంతులు ఆహారం క్రింద అప్పు అవుతూవుంది.

ఆదాయం లోటు; రుణభారం

ఈ జనాలలో 44 శాతం సగటున రు 22.8 దాన్నుగా రుణగ్రస్తులై వున్నారు. వారు తమ పుచ్చుకొనే కొద్దిపాటి రుణాలకు విపరీతమైన వడ్డీ చెల్లించాల్సి వస్తున్నది. 43.8 శాతం రుణాలపై 20 నెలవరి 40 శాతం వరకు వడ్డీ చెల్లిస్తున్నారు. 28-80 శాతం రుణాలపై 50 నెలవరి 100 శాతం వడ్డీ చెల్లిస్తున్నారు. మిగతా 8 96 శాతం రుణాల విషయంలో అసలుకంటే వడ్డీయే మించిపోతూవుంది.

ఇండ్ల పరిస్థితి

ఈ ప్రాంతంలో 2 శాతానికి మించి పక్కా ఇండ్లు లేవు. 80 శాతం మట్టి కొంపలు 24.16 శాతం యిండ్లకు మూడేండ్ల దరిమిలా యిలాంటి మరమ్మతులు లేవు. 49.7 శాతం ఇండ్లు అపరిశుభ్రమైన, విపరీతంగా రొద వుండే ప్రాంతాల్లో వున్నవి. 18 98 శాతం యిండ్లలో వంటకు బొత్తిగా వసతి లేదు. 70 26 శాతం యిండ్లలోనికి గాలిగాని, వెల్తురు గాని వచ్చే అవకాశమే లేదు

ప్రభుత్వం కానీ, మరోఏజన్సీ గాని తమకు నుంచి గృహవసతి కల్పిస్తే యీ మురికి పేటలనుండి తరలి రావడానికి వీరిలో 80 శాతం జనాభా సిద్ధంగావుంది అలాంటి గృహవసతి, తమవసి ప్రాంతాలకు సమీపంగా వుండాలనీ, సులభమైన నెలసరి వాయిదాలపై డబ్బుచెల్లించుకొనే యేర్పాటువుండాలనీ వీరు కోరుతున్నారు. (జి. పి. పీ.)

అంతర్జాతీయ గని కార్మికుల మహాసభ

పాల్గొన్న భారత ప్రతినిధులు

అంతర్జాతీయ గని కార్మికుల నాల్గవ మహాసభ మే 12-15 తేదీల మధ్య మాస్కోలో జరిగింది

భారత గని కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కార్యాజ్‌రాయ్ మన ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు.

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం కొమరయ్య శ్రీ చతురానన్‌మిశ్రా(గిరిడీ) శ్రీ కె. పి. సింగ్ (ధన్‌పురి) ప్రకాశ్‌రాయ్ (రాణ్‌గంజ్‌గాం) కూడా యీ మహాసభలో పాల్గొన్నారు.

అమెరికా ప్రభుత్వ వేతనాల విధానం

కార్మిక సంస్థల ప్రతిఘటన

తమ దేశమంతటా కార్మికుల వేతనాల పెరుగుదలను నిలిపి వేయాలని అమెరికా ప్రభుత్వం సరికొత్త విధానాన్ని చేపట్టింది.

అమెరికన్ కార్మిక సంఘాల ప్రధాన కేంద్ర సంస్థ ఏ. ఎఫ్ యల్. సి. ఐ ఓ. యీ ప్రభుత్వ విధానాన్ని నిరసించుతూ తీర్మానించింది.

ఆయా పారిశ్రామిక సంస్థలతో ప్రత్యక్ష బేరసారాల పద్ధతిపైన కార్మికులు హెచ్చు వేతనాలు, పనిగంటల తగ్గింపు లాంటి న్యాయమైన కోర్కెలను రాబట్టుకోవడాన్ని అటంకపరచరాదని కోరింది.

పెండ్లి కానుకలు

తమిళనాడు ఇటీవల శ్రీ ఎర్నేని రామమోహనరావు, పానగల్ల వివాహంలో రు 5/- బహుమతులుగల్గిన శ్రీ పిన్నమనేని రామారావు వీరమ్మగార్ల వివాహానికి రు 5/- మొత్తం 10/-లు కమ్యూనిస్టుపార్టీకి కానుకగా ఇవ్వబడినవి. ఈ వివాహాలకు శ్రీ కొదాలి ఉమా సుశేశ్వరరావు ఆచార్యత్వం వహించారు.

కవిటం పంచాయతీ అధ్యక్షులకు సన్మానం

కవిటం, జూన్ 4

ఇక రేడి పాయంత్రం 5 గంటలకు కవిటం ప్రజల్లు యూనియన్ వారి ఆశ్చర్యమునకు, నూతన పంచాయతీ అధ్యక్షులు ఉపాధ్యక్షులకు సన్మానం జరిగింది సభకు పోరూపు పంచాయతీ అధ్యక్షులు అధ్యక్షత వహించారు. గ్రామ ముఖ్యులు శ్రీ ఎం. వీరెడ్డిగారు సభను ప్రారంభించారు ప్రజల్లు యూనియన్ తరపున శ్రీ వెంకటరెడ్డి, 'విశాలాంధ్ర' ఉపసంపాదకులు శ్రీ పరకాల పట్టాభిరామారావు, శ్రీఏస్ మల్లేశ్వరశాస్త్రి పంచాయతీ పరిపాలనలో అభివృద్ధిగురించి మాట్లాడారు.

సోవియట్ యూనియన్‌లో జానపద శిల్పం

అడేవిశంగా వాడు తయారు చేసిన అలంకరణ వస్త్రం ఒకటి 1937 లో పారిస్ నగరంలో జరిగిన ప్రపంచ ప్రదర్శనంలో ప్రదర్శింపబడింది. దాన్ని తయారు చేసిన శిల్పి ఎన్ పెట్రోవ్ ఉత్తమ శిల్పులలో ఒకడు.

శిల్పులు

శిల్పులూ నేర్పరులైన జానపద శిల్పుల చేతులలో కళాఖండం అవుతుంది.

యూరల్ పర్వత ప్రాంతం, విలువగల శిలలకు, ఉపపత్రాలలాంటి వాటిని తప్పే గని పరిశ్రమకు రాతి చెక్కడపు పనికి శేంద్రం పోర్ఫరీస్, జాస్పర్, మేంటెన్, గ్రీన్, ఎమెరాల్డ్స్, ఎమిథిస్ట్, టోపాపెస్, ఎగేట్స్, తదితర ఉప పత్రాలు అక్కడ త్రవ్వి తీయబడతాయి.

యేవ్‌జెనీ ప్రొటోపోపోవ్

ఇక రంగు రంగుల తుపరాళ్ళ సంగతి చెప్పనే అక్కరలేదు. సేకరించబడిన అందమయిన శిల్పకళాఖండాలతో రష్యన్ శిలాశిల్ప సంప్రదాయాలకు విదర్శనలు. వీటిలో ఉరికే చెక్కబడినవి, కొలవబడినవి, మొజైక్ పని చేసినవి ఉన్నాయి. ఈ శిల్పులు పంపుగావుండే ఇడీల్ పై భాగంలో మొజైక్ పనిచేస్తారు అ పనిని రష్యన్ మొజైక్ అంటారు. ఈ చేతి పరిశ్రమ ఇంకా బాగా అభివృద్ధి చెందింది.

యూరల్ ప్రాంతపు శిల్పులు పోత ఇనుముతో బొమ్మలను తయారు చేయడం, బల్లల మీద పెట్టుకునే అలంకరణ వస్తువులను చేయడం కూడా అభివృద్ధి చేశారు. వాటికి సమూనాలను స్థానిక శిల్పులు, మాస్కోలోని శిల్పులు చేసియిస్తారు. అలంకరణ వస్తువులను ఉక్కుమీద నగిషీలు చెక్కవనికి ఖ్యాతి వున్నది ప్రసిద్ధి కెక్కినది.

రష్యాలో ప్రసిద్ధి గాంచిన మరొక రకపు చెక్కడపు పని దంత శిల్పం, వాల్రస్ దంతాలు, పోస్సిల్ ఎముకలు. పశుమృద్ధిగా దొరికే పై రీతులోను, ఉత్తరాది జిల్లాలోను ఇది ఎక్కువ అభివృద్ధి గాంచింది

దంతంమీద చెక్కడపు పనికి తెల్ల సముద్ర తీర గ్రామమైన కోర్మోగోరీ ప్రధాన కేంద్రం చిల్లుల పొడవడం, కొలవడం, పైకి ఉనికి వుంటేట్లు చేయడం మొదలయిన సంప్రదాయక పద్ధతులలో దంతం మీద రంగులతో కూడిన చెక్కడపు పనిచేయడం అక్కడి ప్రత్యేకత కోర్మోగోరీ శిల్పుల దంతంతో గోళాలు, తరిగెలు, కాగితాలు, కోసే కత్తులు, కంకాళ తరణాలు మొదలయిన వస్తువులు తయారుచేస్తారు, సంప్రదాయకమైన దిమ్మెలతో పాటు వారు ఒక్కొక్కప్పుడు మొత్తం దిమ్మెలతో దళ్ళగా కలిపివేయే అందమైన కీటకాల చిత్రాలను కూడా చెక్కుతూ వుంటారు. ఈ చిత్రాలను కళావస్తువులను వారు దేశకాల కళలనుంచి, పద్యాలనుంచి, వర్తమాన జీవితం నుంచి తీసుకుంటారు కొర్మోగోరీలో పైకిచెప్పిన ప్రత్యేక పంటలైన యువక శిల్పుల పనితనాలు ఇటీవల అంతర్జాతీయ ప్రదర్శనాలలో ప్రదర్శింపబడ్డాయి.

కిరోవ్ నగర భాగమైన దిమ్కోవోలో అత్యంత ప్రాచీనమైన పింగాణీ వస్తువులు తయారు చేయబడతాయి. అందుచేతనే అట వస్తువులకు దిమ్కోవో లేక ఫ్యాక్టరీ అట వస్తువులు అ పేరు

దిమ్కోవో అటవస్తువులు పురాతన పద్ధతిలో జానపద సంప్రదాయాన్ని అనుసరించి మట్టితో తయారుచేస్తారు. అవి మనుషుల బొమ్మలు, జంతువుల బొమ్మలు. వాటిలో చాలాభాగం విప్లవపూర్వపు విషయాలపై ఆధారపడి వుంటాయి. వాటిలో ధనవంతులైన వ్యాపారకుటుంబాలలోని స్త్రీలబొమ్మలు, రైతుల స్త్రీల బొమ్మలు,సొగసుగాళ్ళ బొమ్మలు, గుర్రపు రౌతుల బొమ్మలుకూడా వుంటాయి. అవి నున్నితమైన హాస్యంతో నిండి వుంటాయి. సొగసు, నిజాయితీ గంపనే భావాన్ని కలిగిస్తాయి. ఆ బొమ్మలకు వేసే రంగులు ఎన్నికలో ఆ నిర్మాతలు మిక్కిలి శ్రద్ధ కనబరుస్తారు.

విప్లవానికి పూర్వం ఈ రకమైన శిల్పం కళాత్మకంగా అధ్యక్షమైపోతుందనే భ్రమాదం వుండేది. అయినప్పటికీ దాన్ని కాపాడడానికి కావలసిన దర్యాప్తు తీసుకోబడ్డాయి. దిమ్కోవో బొమ్మలు, జానపద శిల్పాన్ని ప్రేమించేవారికి ఆనందాన్నిస్తూ ఆశాభావాన్ని అందాన్ని ప్రదర్శిస్తూ ఇంకా నిలచే వున్నాయి, ఈ నాటి అధునిక భవనాలలో ఆబొమ్మలు చాలా సొగసుగాను, శోభాయమానంగాను వున్నాయి.

జోస్టోవ్‌లోని శిల్పులు ఇనుప పళ్లాలపై లక్క రంగులతో బొమ్మలు చిత్రించేవికూడా మనోహరంగా వుంటుంది. జోస్టోవ్ పళ్లాలు సాధారణంగా నల్లని, ముదురునీలపు, ఎరుపు రంగులతో ప్రకాశవంతమైన చిత్రాలు గీయబడి వుంటాయి.

ఖుపేదారీ పని

ఖుపేదారీపని (ఎంబ్రాయిడరీ)కూడ రష్యాలో ఎల్లప్పుడూ అభివృద్ధిచెందుతోంది. ముఖ్యంగా రష్యన్ ఫెడరేషన్ కేంద్రప్రాంతాలలో ఇది ఎక్కువ ఖుపేదారి పనిచేసే చేతులుంది స్త్రీలు ఇప్పుడు సంఘాల ద్వారా దాన్ని అభ్యసిస్తున్నారు. వారు అనేక రకాల ఖుపేదారి పనులు చేస్తారు. కుట్టుపనే దుస్తులనుంచి గోడలమీద వేలాడదీసే చిత్రాలతో కూడినవి మొదలైన గృహాలంకరణ వస్తువరకూ చేస్తారు.

వారి పనులలో కొత్తవిషయాలను సోవియట్ చిహ్నాలను, జానపద సమూనాలతో మిశ్రమం చేయడం జరుగుతోంది. చిత్రాలను గీయకనే వృత్తిగా పెట్టుకున్న చిత్రకారులు ఈ ఖుపేదారి పనివారికి కొత్తవిషయాలను అందజేస్తూ పుంటారు కేంద్ర, ఉత్తర రష్యా ప్రాంతాలలో నడిగ పని (లేసపని) ఎక్కువ జరుగుతుంది. దీనిలో ప్రత్యేకంటుంది, నేర్చుకుంటే అయిన స్త్రీలు చాలామంది వున్నారు వారు తక్కువ కళాఖండాలను సృష్టిస్తున్నారు. భూషణాలతోనే గాక చిత్రాలతో కూడిన కర్టెనులు, టేబుల్ క్లాత్‌లు కూడా వారు తయారు చేస్తున్నారు, వారి ఎగుమతి మా దేశపు పరిహద్దుల అవతలకూడా ప్రశంసింపబడుతోంది. ముఖ్యంగా యూరప్‌లో ఎక్కువ ప్రశంసింపబడుతోంది. అంతర్జాతీయ కళా ప్రదర్శనాలలో వారు చాల పతకాలను ప్రశంసా పత్రాలను సంపాదించారు.

గత కొంత సంవత్సరాలలోను, వారి కిది వరకు తెలియని కొత్త రంగాలలో కూడ వివిధ రకాలైన శిల్పం అభివృద్ధి అయింది. యంత్ర నిర్మాణంలోను, వస్త్రకాలలోను, పారిశ్రామిక ఉత్పత్తిలోను కనబడ్డతను చూపవలసిన అవసరంవుంది వాస్తు శిల్పంలో నూతన రూపాల కోసం అన్వేషించే విషయం చెప్పనక్కరలేదు అక్కడ ఎల్లప్పుడూ సౌందర్యాన్ని ఉపయోగంతో మేళవించవలసి వుంటుంది. దానిలో జానపద అలంకరణ శిల్పం, ప్రయోగ శిల్పం ప్రధాన పాత్రను నడిపిస్తాయి.

విజయవాడలో మృతవీరుల స్మారకసభ

జూన్ 18 న జరపాలని పట్టణ కమ్యూనిస్టు సమితి నిర్ణయం

విజయవాడ, జూన్ 5

పట్టణ కమ్యూనిస్టుసమితి విస్తృత సమావేశం నిన్న పార్టీ కార్యాలయంలో శ్రీ ఎస్. వి. సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది.

ప్రతి సంవత్సరము జరుపు మృతవీరుల స్మారకసభను యీ సంవత్సరము జూన్ 18 వ తేదీన 28 వ వార్డు కస్తూరిబా పేటలో జరుపుటకు యోక్కగ్రీవముగా అమోదించారు.

సమావేశ ప్రారంభంలో పండిత నెహ్రూ, డాక్టర్ బారిగా మరియు, రైల్వేడు మహబూబ్ ఖాన్‌లమరణానికి సంతాపసూచకంగా మౌనంగా సత్కరించారు. సభ్యులంతా నిలబడి శ్రద్ధాంజలి ఘటించారు.

పట్టణములో నివిడ వార్డులలోని పార్టీ నిర్మాణ పరిస్థితిని గురించి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు వివరించారు నిర్మాణాన్ని విస్తృతం చేయటానికి, పటిష్ఠం చేయటానికి కర్తవ్యం వలసూచనలు చేశారు. దాటిని పరిశీలించి, కార్యదర్శిగం తగుదర్యాలు తీసుకోవలసిందిగా సభ అమోదించింది.

పార్టీ ఆర్థికస్థితిని గురించి కర్తవ్యం వార్డులలో వివరాలు కనుగొని చేయుటకు నిర్ణయించారు.

తర్వాతదిగువతీర్మానాలు అమోదింపబడ్డాయి

పట్టణములో నియ్యంయిలర్ జీవితావసర వస్తువులధరలు నానాటికి విపరీతంగా పెరుగుట వల్ల పట్టణంలోని పేద, మధ్య తరగతి, ప్రజలు కొనలేని పరిస్థితిలో పడుతున్నారు. పరిణామం పేలాది కుటుంబాలు అర్థాకలితో, పస్తులతో గడిపి కొనవలసివచ్చింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వమే ధాన్యవ్యాపారాన్ని చేపట్టి సరసమైన రేటుకు కిలో రు. 0-46 పైసలకు విరివిగా పట్టణంలో నియ్యం పప్పులు చేయడానికి దాలిసన్ని దిపోలు తెరవాలి. ఈ కోరిక నెరవేర్చు కొనుటకుఅవసరమైన ఆందోళన చేయుటకు తీర్మానించడమైనది.

కృష్ణలంకలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురై తీవ్రంగా నష్టపడిన 200 పైగాగల కుటుంబాలకు ప్రభుత్వమువారు యిచ్చేసహాయం ఏమాత్రము చాలదు గనుక, ప్రతికుటుంబానికి యింటి నిర్మాణానికిగాను, యితర అవసర వస్తువులు సేకరించుకొనుటకుగాను ప్రభుత్వము వారు రు 250/- అన్నగా ఇచ్చే విధానాన్ని అమలు జరుపాలని, అట్టి అప్పును 5 సంవత్సరములమీద సులభ వాయిదాలమీద తీర్చుకొను అవకాశం యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుకూ తీర్మానించడమైనది.

ఆంధ్రలో గ్రామ పంచాయతులకు కొత్త ఎన్నికలు

అనేకచోట్ల కమ్యూనిస్టుల విజయం

విజయవాడ, జూన్ 3,

అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలోని 9 స్థానాలకూ కమ్యూనిస్టులు జయపరచిన వ్యక్తులే గెలుపొందారు. మాజీ శాసనసభ్యులు శ్రీ తరిమెల రామచంద్రారెడ్డి అయినప్పటికీ, శింగనమల పంచాయతీ సమితి అధ్యక్షులైన శ్రీ అవినారాయణరెడ్డి, తదితర కాంగ్రెసువారు ఎన్ని అక్రమాలు అవలంబించినా అంతరికీ కమ్యూనిస్టులనే మెజారిటీతో ప్రజలు గెలిపించారు. గెలిచినవారిపేర్లు: శ్రీయుతులు టి రంగారెడ్డి (అధ్యక్షులు). ఎ. శ్రీరామిరెడ్డి (ఉపాధ్యక్షులు), కె నాగిరెడ్డి, సప్తగిరిపి నారాయణరెడ్డి, చింతా నాగేశ్, చింతా నాగమ్మ, తులశమ్మ, మైలా వెంకటప్ప, చిన్నప్ప.

దోనేపూడి

మే 29 న దోనేపూడిలో పంచాయతీ ఎన్నికలు జరిగినవి కమ్యూనిస్టు పార్టీకి 5 సీట్లు స్వతంత్ర పార్టీకి 5 సీట్లు వచ్చినవి. ఒకసీటుతో కమ్యూనిస్టు అభిమానియైన శ్రీ సూర్య దేవర నరసయ్య గారు పోటీలేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు శ్రీ సూర్యదేవర నరసయ్య గారే అధ్యక్షులుగా కూడ ఎన్నికలయినారని శ్రీ పెనిగళ్ళ బసవపున్నయ్యగారు(వాస్తున్నారు

యర్రంపల్లి

పశ్చిమగోదావరిజిల్లా యర్రంపల్లి పంచాయతీలోని 9 స్థానాలకు కమ్యూనిస్టులు, కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరులు ఎన్నుకోబడినారు. తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ జగ్గరపు వెంకటాచమ్మస్టాన్లీరెడ్డిగారుసర్పంచ్‌గా, ఉప సర్పంచ్‌గా శ్రీ గుండా మల్లికార్జునరావుగార్లు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు.

యండపల్లి

చింతలపూడి తాలూకా యండపల్లి పంచాయతీలో కూడ కమ్యూనిస్టులు విజయం పొందినారు. 11 స్థానాలలోను 7 స్థానాలకు కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు ఎన్నుకోబడినారు. తాలూకా కమ్యూనిస్టు సభ్యులు శ్రీ గద్దే ఆదారెగారు సర్పంచ్‌గా ఉప సర్పంచ్‌గా శ్రీ కారుమంచి రామయ్యగారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు.

పుల్లగూడెం

చింతలపూడి తాలూకా పుల్లగూడెం పంచాయతీ అధ్యక్షులుగా శ్రీ మద్దిపాటి నాగయ్యగారు, ఉపాధ్యక్షులుగా శ్రీ పారనమంపేరయ్యగారు ఎన్నుకోబడినారు.

గోగులమూడి

గుంటూరు తాలూకా గోగులమూడి పంచాయతీకి ఈ దిగువ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరందరూ కమ్యూనిస్టుపార్టీ వారు. శ్రీయుతులు వీరయ్య (అధ్యక్షులు), రామకృష్ణయ్య (ఉపాధ్యక్షులు), చెన్నుపాటి పెదవెంకయ్య, షేక్ మస్తాన్, ఇక్కా నాగేశ్వరరావు, కమ్మరి సుబ్బారావు, కారెంపూడి వెంకటేశ్వర్లు, వెణుపోడు కన్నులమ్మ, చెన్నుపాటి బంధ్రమ్మగార్లు.

బెస్తరపల్లి

అనంతపురంజిల్లా కళ్యాణదుర్గం తాలూకా బెస్తరపల్లి గ్రామ పంచాయతీకి కమ్యూనిస్టు పార్టీ నాయకులయిన శ్రీ టి. ఆర్. చెన్నారెడ్డి ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికైనారు. ఉపసర్పంచ్‌గా శ్రీ ఎ. ఎస్. పీకప్ప (కమ్యూనిస్టు)ఎన్నికైనారు. ఈ ఎన్నికల్లో పోటీ ఒక కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరుడు శ్రీ గొంగటి పెదకోటిరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ పూలుకూరి వెంకటబుచ్చయ్యగారు ఎన్నికయినారు.

సరగాయపాలెం

సరగాయపాలెం పంచాయతీ అధ్యక్షులుగా కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ మాలపాటి చిన్న నాగిరెడ్డిగారు ఎన్నికయినారు

కొండ్రిముట్ల

కొండ్రముట్ల పంచాయతీ అధ్యక్షులుగా శ్రీ చేకూరి నాగయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ కొండ్రముట్ల ఆంజనేయులుగార్లు ఎన్నికయినారు.

అంగలూరు

అంగలూరు పంచాయతీ అధ్యక్షులుగా శ్రీ చేబ్రోలు అప్పయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ వజ్రా వీరయ్యగార్లు ఎన్నికయినారు.

ఈపూరు

ఈపూరు పంచాయతీ అధ్యక్షునుగా కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ చింతకాయల వెంకటేశ్వర్లు ఎన్నికయినారు.

సౌత్‌మోపూరు

నెల్లూరు తాలూకా సౌత్‌మోపూరు పంచాయతీ ఎన్నికలలో పోటీ లేకుండానే 2 స్థానాలు కమ్యూనిస్టులకు వచ్చాయి. మిగతా 7 స్థానాలకు పోటీలు జరిగి 6 స్థానాలు కమ్యూనిస్టులకు, 1 స్థానం కాంగ్రెసువారికి వచ్చాయి.

పోటీ లేకుండా ఎన్నుకోబడినవారు శ్రీయుతులు వడ్డి జాలపరదశరథరామయ్య, సాదేపల్లి సరసయ్య (యిద్దరు కమ్యూనిస్టులే). పోటీలలో నెగ్గినవారు: కండి పెందలయ్య నిమ్మల చెందయ్య, యిండ్ల పోతయ్య, కండి సుబ్బమ్మ (ఈ నలుగురు కమ్యూనిస్టులు) అంబటి హనుమయ్య, బెల్లెట్టి చెంచయ్య (ఈ ఇద్దరు కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన అభ్యర్థులు) శ్రీ కలుపుకున్న (కాంగ్రెసువారు అభ్యర్థులు) శ్రీ కలుపుకున్న సుబ్బారావు (ఈ ఇద్దరు కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన అభ్యర్థులు) శ్రీ కలుపుకున్న సుబ్బారావు (కాంగ్రెసువారు అభ్యర్థి) నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ సమితి సభ్యుడు శ్రీ పసుములూ దశరథరామయ్య అధ్యక్షులుగా గ్రామ కమ్యూనిస్టు పార్టీ వారి కార్యదర్శి శ్రీ నిమ్మల చెందయ్యగారు ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

పడ్లమన్నాడు

బందరు తాలూకా పడ్లమన్నాడు గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలివి:

నాలుగు స్థానములు పోటీ లేకుండాను 7 స్థానములు పోటీకోసం వచ్చి వర్గము వారు గెలుచుకున్నారు. అధ్యక్షులుగా శ్రీ కానూరి శేషారావుపౌదరి, ఉపాధ్యక్షులుగా శ్రీ కోట దిక్కింగార్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

రంగంపేట

పెద్దాపురం తాలూకా రంగంపేట పంచాయతీ ఎన్నికలు డిసెంబరు-84 న జరిగినవి శ్రీ పుచ్చపల్లి లక్ష్మీపతి గ్రూపుకు 9 సీట్లు శ్రీ పుచ్చపల్లి శ్రీ హరిరావు గ్రూపుకు 2 సీట్లు వచ్చినవి. శ్రీ పుచ్చపల్లి లక్ష్మీపతిగారిని అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. శ్రీ లక్ష్మీపతిగారు రంగంపేట పంచాయతీ సమితి అధ్యక్షులు.

గత సంవత్సరం ఈ పంచాయతీ సమితికి రాష్ట్రంలో మొదటి బహుమతి వచ్చింది. రు 13,000 లు బహుమతికూడ వచ్చింది.

పేటేరు

పంచాయతీకి ఈ క్రింద వారు ఎన్నికయినారు: శ్రీయుతులు ఆరేల్లి వెంకట సుబ్బయ్య, తిరుపతుల సుబ్రహ్మణ్యం, నారాయణం, లక్ష్మీనరసింహారావు (అధ్యక్షులు), కొంతి కృష్ణమూర్తి వీరంకి రామయ్య. దీనిలో జనవయ్య, శ్రీమతి పాలాల నాగమల్లేశ్వరమ్మ, శ్రీ ముదుసుదు పల్లికార్జునరావు,శ్రీ చందాలు బసవయ్య, శ్రీ కొక్కు సుబ్బారావు (ఉపాధ్యక్షులు), శ్రీమతి పుంటా రాజమ్మగార్లు

కొనకంళ్ల

కొనకంళ్ల గ్రామ పంచాయతీ అనంతపురం జిల్లా శ్రీ పుల్లం శీనప్ప అనేవారినీ, పేకల సుంకప్పగారినీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

కాలడి

విజయవాడ సమితి కాలడి పంచాయతీకి ఈ నెల 2 వ తేదీన ఎన్నికలు జరిగాయి, పంచాయతీ స్థానాలు తొమ్మిదింటికీ పురుషులు ఐక్యసంఘటన, కాంగ్రెసు పోటీచేశాయి రిటర్నింగ్ ఆఫీసరు రెండు స్థానాలకు సంఘటన అభ్యర్థుల నామినేషనులు చెల్లలేదని తోసేశారు. మిగిలిన ఏడింటికి ఎన్నిక జరగగా అయిదు స్థానాలు సంఘటనకూ, రెండు కాంగ్రెసుకూ వచ్చాయి కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ తాడిగడప సర్పంచ్‌గా, శ్రీ గంగారెడ్డి ఉపసర్పంచ్‌గా, ఎన్నికయ్యారు.

తొర్రూరు

తొర్రూరు గ్రామపంచాయతీ 6 వ తేదీన సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరుడు శ్రీ చక్రవర్తుల వెంకట అప్పలాచార్యులు ఉపాధ్యక్షులుగా పార్టీసభ్యుడు శ్రీ పులి పోసప్ప నర్సయ్య ఎన్నుకోబడ్డారు. ఈ ఎన్నికల సక్రమంగా జరగకుండా నిరోధించే లక్ష్యంతో సంఘవ్యతిరేకశక్తుల్ని కొందరు సమీకరించి సభ్యులకి పోరీను ఇండోంప్తు వున్నందున ఎన్నికలు ప్రశాంతంగానే జరిగినవి.

కామరాజుగడ్డ (సౌత్)

రేపల్లె తాలూకా, కామరాజుగడ్డ (సౌత్) పంచాయతీ ఎన్నికలలో శ్రీ పుప్పల వీరరాఘవయ్య సర్పంచ్‌గాను, శ్రీ కనగాల సుబ్బయ్య ఉపసర్పంచ్‌గాను పోటీలేకుండా ఎన్నికైనారు.

కామరాజుగడ్డ (నార్తు)

రేపల్లె తాలూకా, కామరాజుగడ్డ (నార్తు) పంచాయతీ ఎన్నికలలో శ్రీ యేమినేని వెంకట నారాయణ సర్పంచ్‌గాను, ఉపసర్పంచ్‌గా శ్రీ బాకా లక్ష్మీ నారాయణ ఎన్నికైనారు.

చాట్రగడ్డ

రేపల్లె తాలూకా, చాట్రగడ్డ పంచాయతీ ఎన్నికలలో శ్రీ కొత్తపల్లి జనవయ్య సర్పంచ్‌గా, ఉప సర్పంచ్‌గా శ్రీ పిడికిటి ఎన్నికైనారు.

విశాలాంధ్ర 3

యర్లలంక

కృష్ణాజిల్లా, దివి తాలూకా యర్లలంక గ్రామ పంచాయతీ ఎన్నికలలో శ్రీ పైనేని రాజగోపాలరావు సర్పంచ్‌గాను, ఉపసర్పంచ్‌గా శ్రీ విశ్వనాథపల్లి రామయ్య పోటీ లేకుండా ఎన్నికైనారు.

దార్లపూడి

విశాఖజిల్లా పశ్చిమపల్లి పంచాయతీ సమితి పరిధిలో దార్లపూడి పంచాయతీకి 4

రేడియో

శుక్రవారం, జూన్ 12
శక 1886 జ్యేష్ఠ 22

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.30 సుప్రభాతం 6.40 ఆం. వా. 6.45 హైం. కిలే; 6.55 సూక్తి ముక్తావళి; 7.00 తె. వా; 7.15 ప్రసార విశేషాలు; 7.20 గాంధీ మార్గం; 7.45 వీణ 8.00 ఆం వా; 8.15 హైం. కిలే 8.30 హైతలె. 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు: పక్కబాణం నాటకం నుండి కొన్ని పద్యాలు; 1.00 ప్రీల కార్యక్రమం; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 సమాప్తి.

సాయంత్రం: 6.00 స్థానిక ప్రకటనలు; 6.05 ప్రాం. వా; 6.15 ప్రస్తుతాంశం; 6.20 మరాటీ శ్రోతలకు 7.00 తె వా; 7.15 ఉర్దూలు; 7.30 హైం. కి. వలె, 7.45 కర్ణాటక సంగీతచేరి- సు 8 8.55 ప్రస్తుతాంశం, 9.00 ఆం వా; 9.15 ఉ వా; 9.30 సాహిత్యనందిని - కథానిక, 9.45 ఇయార్; 10.30 ఆం. వా; 10.35 వాతావరణసూచన, సమాప్తి - జనగణమన

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6.30 సుప్రభాతం; కార్యక్రమ వివరణ; 6.40 ఆం. వా; 6.45 యూపిగిరి లక్ష్మీనరసింహ సుప్రభాతం. 6.50 సూక్తి ముక్తావళి; 7.00 తె. వా; 7.15 సంకీర్తనలు 7.20 వి. కిలే; 7.45 ఇయార్, 8.00 ఆం. వా; 8.15 బృందగానం; 8.30 పి. చెల్లన్న; 9.00 వాతావరణ సూచన, సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 వి. కిలే; 1.00 వి కిలే; 1.40 హిం. వా; 1.50 తె వా; 2.00 హైం. వి. వలె; 2.10 ఉ. వా; 3.30 సమాప్తి.

6.00 స్థానికప్రకటనలు; 6.05 ప్రాం.వా; 6.15 ప్రస్తుతాంశం; 6.20 మరాటీ శ్రోతలకు 7.00 తె వా; 7.15 ఉర్దూలు; 7.30 హైం. వి. వలె, 7.45 కర్ణాటక సంగీతచేరి- సు 8 8.55 ప్రస్తుతాంశం, 9.00 ఆం వా; 9.15 ఉ వా; 9.30 సాహిత్యనందిని - కథానిక, 9.45 ఇయార్; 10.30 ఆం. వా; 10.35 వాతావరణసూచన, సమాప్తి - జనగణమన

హైద్రాబాద్ - బి

కడప

252.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322.8 మీ (930 కిలోసై)

సాయంత్రం 6.00 నుండి రాత్రి 9.30 వరకు

39.42 మీ (8365 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6.30 హైం ఎ వలె; 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8.00 హైం. ఎ. వలె; 9.00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12.30 హైం. ఎ. వలె; 2.00 వాతావరణ సూచన, క్లారినెట్ - విలియ విద్వాంసులు; 2.30 సమాప్తి.

సాయంత్రం: 6.00 హైం. ఎ వలె; 6.20 గ్రామస్థులకు; 7.00 తె వా; 7.15 గ్రామస్థులకు; 7.30 ఇయర్బిరి-రూపకం; 7.45 హైం ఎ. వలె; 8.15 అంగ్లమున; 8.25 విశాఖ సంగీతం; 8.30 హైం. ఎ. వలె; 10.35 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన;

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6.40 ఆం. వా; 6.45 మంగళగానం, 7.00 తె. వా, 7.15 సంగీత మంజరి, 7.30 నాదస్వరం; 8.00 ఆం. వా; 8.15 సమాప్తి.

211.3 మీ 1420 కిలోసై
41.90 మీ 7160 కిలోసై

మధ్యాహ్నం: 12.00 కార్మికులకు; 12.30 సమాప్తి.

1.00 మాదర్ పిగస్సీ - శ్రీలంక; 1.30 ఆం వా; 1.40 గీత మంజరి; 1.50 తె. వా. 2.00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం; 6.00 ఆం. వా; 6.05 మ. పి. వలె; 6.20 వాతావరణసూచన, స్థానికప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6.30 కార్యక్రమ వివరణ తమిళం; 6.35 పట్టుకోట్టై యోగం సంతానం. 7.00 తె వా; 7.15 ఇతర ప్రాంతముల సంగీతం; 7.30 ఇయర్బిరి- రూపకం- తెలుగు 7.45, నేదునూరి కృష్ణమూర్తి, 8.55 ప్రస్తుతాంశం; 9.00 ఆం. వా; 9.15 ఆంగ్లమున; 9.30 ఆంగ్ల ప్రసంగం - ఎం. కృష్ణమూర్తి. 9.40 విశాఖ సంగీతము; 9.45 పాశ్చాత్య సంగీతం; 10.35 సమాప్తి - జన గణ మన.

ఉరుమూడి

ఉరుమూడి సంతాయతికి ఈ క్రింది వారు నిన్నికయారు. శ్రీయులు ఇళ్ళపూరన్న (అధ్యక్షులు). వారిని కాకాలాపు (ఉపాధ్యక్షులు) యర్రాప్రగడ సూర్యనారాయణ(కమ్యూనిస్టు నాయకులు), తణుకు హనుమంతరావు, నందిరి మూలన్న కోదెవెంకటరెడ్డి, గూడం నాగేశ్వరరావు, పేడిరి రామారావు, వీరన్న శ్రీమతులు పిల్లా సుబ్బాయమ్మ. యసమదల కమలమ్మగార్లు.

నరేంద్రపురం

నరేంద్రపురం గ్రామసంచాయతికి కూడా పోటీచేయాలని ఎన్నికలు జరిగాయి. శ్రీ దల్లా సుబ్రహ్మణ్యం (దత్తుడు) గారు తిరిగి అధ్యక్షులుగా ఎన్నికయారు.

గోదావరినదిలో నెహ్రూ చితాభస్మ నిమజ్జనం

రేవులో 40 వేలమంది ప్రజల భక్త్యాంజలి

రాజమండ్రి, జూన్ 9

నందిత జవహర్‌లాల్ నెహ్రూ చితాభస్మాన్ని నిన్న ఉదయం మెయిల్‌లో సహకారశాఖామంత్రి శ్రీ తోట రామస్వామి, న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రాజమండ్రికి తీసుకువచ్చారు.

(రాజమండ్రి వద్ద గోదావరిలో నెహ్రూ చితాభస్మ నిమజ్జనం గురించి పి. టి. ఐ వార్తా సంస్థ పంపినంత వరకు నిన్న ఆ వార్త ప్రచురించాం. ఇప్పుడు వివరంగా అస్తున్నాం—సం.)

రాజమండ్రి స్టేషన్‌లో జిల్లా కలెక్టరు, శ్రీ రాం శ్రీ వేపా, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రాఘవేంద్రరావు, మున్సిపల్ చైర్మన్ శ్రీ నిడమర్తి నరసింహం, వైస్ చైర్మన్ శ్రీ బాలాజీదాసు, కా. ఎ. వి. నాగేశ్వరరావు ప్రభృతులు ఇతర ప్రముఖ వ్యక్తులు చితాభస్మకలశాలకి పుష్పాంజలి సమర్పించి భక్త్యాంజలి ఘటించారు.

అనంతరం రాజమండ్రి స్టేషన్ నుండి పైకి కలశాన్ని తీసుకు వచ్చాక, వేలాది ప్రజాసీకం జోహారుచెప్పారు. నిలువెత్తు నెహ్రూరూపం వుండబడిన తీపుపై శ్రీ నెహ్రూ చితాభస్మ కలశాన్ని వుంచి మునిసిపల్ కమిషనర్ శ్రీ కాకూరలాల్ అధ్యక్షతన మునిసిపల్ హాలువద్దకు తెచ్చారు. దారి పొడవునా సుమారు 20 వేలమంది చితాభస్మంపై పుష్పాలు జల్లి నీరాజనాలు ఇచ్చి, నెహ్రూపట్ల తమకుగల భక్తి ప్రపత్తులను వెల్లడించారు.

సాయంత్రం 5 కరకు వేలాది స్త్రీ పురుషులు మునిసిపల్ హాలువద్దకు వచ్చి చితాభస్మ కలశానికి పుష్పాంజలి పటిస్తూనే వున్నారు.

సాయంత్రం ముక్తహస్తాల మైదానంలో మంత్రి శ్రీ తోట రామస్వామి అధ్యక్షతను జరిగిన సంతాప సభలో పి. వి. నరసింహారావు, కాకూరలాల్ ప్రభృతులు ప్రసంగించారు. సుమారు పదివేలమంది సభకు హాజరైనారు.

గీత, బైబిల్ బుక్రాన్ గ్రంథ పారాయణాలు జరగాయి.

పట్టాభి కాంగ్రెస్, ఎస్. కె. ఓ. పార్టీల సహకారం, ఆంధ్రాపేపర్ మిల్లు కార్మికుల యూనియన్, సమాదారం పత్రిక, యువజనసంఘం, పట్టణకమ్యూనిస్టుపార్టీ, దాబర్ అండ్ కాంపనీ, పిరమిడ్స్ కాంగ్రెస్, ఐ. ఎన్. టి. యు. సి. తూ. గో. జిల్లా మోటారు వర్కర్సు యూనియన్ వగైరా వివిధ సంస్థలు, ఇతర వ్యక్తులు నెహ్రూ చితాభస్మానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ రోజు వుదయం 9 గంటల వరకూ జనం మునిసిపల్‌హాలుకు వచ్చి చితాభస్మానికి పుష్పాంజలులు సమర్పిస్తూనే వున్నారు.

తూర్పు గోదావరిజిల్లాలోని అన్నిప్రాంతాల నుండే కాక, పశ్చిమ గోదావరి, విశాఖ జిల్లాల నుండి కూడా జనం తరలివచ్చి చితాభస్మ నిమజ్జన కార్యక్రమాన్ని చూడడానికి వచ్చారు.

పదిగంటలకి మునిసిపల్ హాలునుండి చితాభస్మాన్ని గోదావరి పుష్కర రేవుకి తీసుకు వచ్చారు.

వేద మంత్ర పఠనానంతరం మంత్రులు శ్రీ రామస్వామి, శ్రీ నరసింహారావు గార్లు చితాభస్మాన్ని గోదావరిలో సమారు 40 వేల ప్రజల జోహారు అర్పిస్తుండగా, నిమజ్జనం జేశారు.

మూడుపాయల గౌరవ పురస్కరంగా తుపాకులు పేల్చబడ్డాయి. కాకినాడ పోలీసుక్యాండు భక్త్యంజలి సమర్పించారు.

ఈ చితాభస్మం నిమజ్జన కార్యక్రమానికి జిల్లా కలెక్టరు, పోలీసు అధికారులు తక్కిన ఏర్పాటు చేశారు

ఈ రోజు వుదయం నెహ్రూపట్ల భక్తి పురస్కరంగా కాసిహోబిల్స్, సోడా దుకాణాలు మినహా తక్కిన దుకాణాలు, కిళ్ళాలు బంద్ చేశారు.

అనకాపల్లి

అనకాపల్లి గాంధీ మార్కెట్ కార్మిక సంఘం 4 వ శేదీన నెహ్రూ మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానం చేశారు.

పేటపాలెం

శ్రీ నెహ్రూ మరణమువల్ల తమ గాఢ సంతాపమును వెలిబుచ్చుటకు పేటపాలెంలోని బాయిగ్రాహ్మణ సంఘము మంగళవారము రాత్రి పురవీధులలో నెహ్రూ ధ్యానచిత్రమును పేళతాళములతో ఊరేగించారు.

తిరువూరు

ఆంధ్ర ప్రదేశ్ యస్. టి. టి. సి. (పబ్లిక్ అండ్ ల్యాండ్ రికార్డ్సు యూనిట్) 5 నెం. పబ్లిక్ పార్టీ, సెక్టర్ 111 తిరువూరు, ఆసోసియేషన్ వారు 6 వ శేదీన సమావేశమై నెహ్రూగారి విర్యాణమునకు సంతాప సభ జరిపారు.

విజయటాకీస్‌లో

విజయవాడ, జూన్ 8

విజయవాడ బాలల తలనచిత్ర సంఘం వారి ఆధ్వర్యాన విజయవాడ విజయటాకీస్‌లో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతన నెహ్రూ సంతాపసభ జరిగినది

ఆ సభలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ, శ్రీ నెహ్రూ బాలలను బాల అభిమానంగా చూచేవారని వారికి తక్కటి భవిష్యత్తు కల్పించడానికి పాటుపడ్డారని జోహార్లు అర్పించారు పి. వి సి శాస్త్రి, శ్రీశేలం సిద్ధారెడ్డి, విశాలాంధ్రప్రజాస సంపాదకులు శ్రీ కాజ్రగడ్డ రామగోపాలరావు శ్రీ యూ లక్ష్మణరావుగార్లుకూడా శ్రీ నెహ్రూ గురించి మాట్లాడినారు. అనంతరం నెహ్రూ అంతిమయాత్ర న్యూస్‌రీలు ప్రదర్శించినారు. దాదాపు 2000 వేలమంది బాలబాలికలు సభకు హాజరయినారు.

మారుతీ సినిమావారి అన్నదానం

నెహ్రూగారి అస్థి నిమజ్జన సందర్భములో విజయవాడ శ్రీ మారుతీ సినిమా వారు జూన్ 8 వ రాత్రి 2000 మంది పేదలకు అన్నదానము చేశారు.

విజయవాడ సీతారాంపురం యువజన సంఘ సంతాపం

విజయవాడ సీతారాంపురం యువజనసంఘ కమిటీ సమావేశం శ్రీ కొల్లి అప్పలస్వామి అధ్యక్షతన జూన్ 5 వ జరిగింది. ఆధ్రప్రదాని నెహ్రూ మరణానికి తన గాఢ సంతాపాన్ని తెలియ జేస్తూ 2 నిముషాలు మౌనం వహించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానించడమైనది.

నాగార్జునసాగర్ డామ్

నందిత జవహర్‌లాల్ నెహ్రూ నిర్యాణ సందర్భంలో సుమారు 80 వేల మంది ప్రజలు నాగార్జునసాగర్ డామ్ ఫీల్డ్ ఇంజినీయరు శ్రీ ఎ. వి. రంగనాథస్వామిగారి అధ్యక్షత క్రింద సమావేశమై తమ భక్తి ప్రపత్తులను, విచారాన్ని వ్యక్తం చేశారు.

తాడేపల్లి

తెనాలి కన్యకా పరమేశ్వరీ దేవస్థానం జనరల్‌బాడి సమావేశము ఇటీవల జరిగింది. నూతన సంవత్సరానికి కొత్త కమిటీని దీనిలో ఎన్నుకొన్నారు.

శ్రీ కాదిపర్తి పుటుంబరావు (అధ్యక్షులుగా, శ్రీ కొత్తమాసు మోహనరావు ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు

తెనాలి

తెనాలి కన్యకా పరమేశ్వరీ దేవస్థానం జనరల్‌బాడి సమావేశము ఇటీవల జరిగింది. నూతన సంవత్సరానికి కొత్త కమిటీని దీనిలో ఎన్నుకొన్నారు.

శ్రీ కాదిపర్తి పుటుంబరావు (అధ్యక్షులుగా, శ్రీ కొత్తమాసు మోహనరావు ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు

కాకినాడ పట్టణ కమ్యూనిస్టు పార్టీలో క్రమశిక్షణ చర్యలు

కాకినాడ, జూన్ 5

నిన్న రాత్రి 8 గంటలకు శ్రీ డి. పి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను కాకినాడ పట్టణ కమ్యూనిస్టు కమిటీ సమావేశమై నెహ్రూ మృతికి సంతాపం తెలిపారు.

ప్రీమియర్ నెహ్రూ జాతీయసమితిచేసిన తీర్మానాన్ని ఆమోదిస్తూ పార్టీపిచ్చిన్నకారులపై జాతీయసమితి తీసుకున్న కఠినాదర్శలను యీ కమిటీ ఆమోదించింది.

పార్టీ విచ్ఛిన్న దశలలో పొల్గొంటున్న శ్రీ వట్టిపాటి పిట్టాబిరామయ్య, వన్ను సూర్యనారాయణ, ఎన్. వీర్రాజాగార్లను పార్టీ కమిటీ నుండి, సాధారణ సభ్యత్వంనుండి తొలగించుటకు తీర్మానించారు. (పి. వి)

గుంటూరు కళాకారుల సమావేశం

గుంటూరు, జూన్ 7

గుంటూరు పట్టణ, యువజనసంఘం ఆధ్వర్యాన, పట్టణ కళాకారుల సమావేశం శ్రీ మన్నవ రఘునాథరావుగారి అధ్యక్షతన జరిగినది, పోటీలలో పాల్గొను కళాకారులు తీసుకొనవలసిన కనీస జాగ్రత్తలు, సమాజాల అభివృద్ధికి, కళాకారుల తక్షణ కర్తవ్యం, 11 నుండి 14 వరకు జరిగే ఉత్సవాలలో యువకులు నిర్వహించవలసినపాత్ర మున్నగు కార్యక్రమాలపై, కళాకారులు, చర్చించి, పట్టణ,కళాకారుల, విస్తృత, సమావేశాన్ని ఏర్పరచుటకు, శ్రీ, నాగేశ్వరరావు కన్వీనరుగా 7 గురు సభ్యులతో, కమిటీని ఎన్నుకొన్నారు.

తదుపరి కార్యదర్శి తీగల నరసింహారావు తీర్మానాలు ప్రవేశపెట్టారు ఉపాధ్యక్షులు యస్. ఆర్. జంగాల, వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

జాయంట్ సెంట్రల్ బోర్డు పర్యటన

విజయవాడ, జూన్ 9

ఈ నెల 7వ శేదీన జాయంట్ సెంట్రల్ బోర్డు కృష్ణాజిల్లాలో వ్యవసాయోత్పత్తి పథకాల పర్యవేక్షణకై కంకిపాడు, పుయ్యూరు, పామర్రు, పెదమద్దాలి గన్నవరం గ్రామాలు పర్యటించారు.

తెనాలి

తెనాలి బరిజేపల్లివారి వీధిలోని నెహ్రూ దిస్ట్రిక్ట్ లైబ్రరీ, లిక్విడేషన్ క్లబ్బువారు 6 వ శేదీన శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి అధ్యక్షతన సంతాపసభ జరిపారు.

విజయటాకీస్‌లో

విజయవాడ, జూన్ 8

విజయవాడ బాలల తలనచిత్ర సంఘం వారి ఆధ్వర్యాన విజయవాడ విజయటాకీస్‌లో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి అధ్యక్షతన నెహ్రూ సంతాపసభ జరిగినది

ఆ సభలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ, శ్రీ నెహ్రూ బాలలను బాల అభిమానంగా చూచేవారని వారికి తక్కటి భవిష్యత్తు కల్పించడానికి పాటుపడ్డారని జోహార్లు అర్పించారు పి. వి సి శాస్త్రి, శ్రీశేలం సిద్ధారెడ్డి, విశాలాంధ్రప్రజాస సంపాదకులు శ్రీ కాజ్రగడ్డ రామగోపాలరావు శ్రీ యూ లక్ష్మణరావుగార్లుకూడా శ్రీ నెహ్రూ గురించి మాట్లాడినారు. అనంతరం నెహ్రూ అంతిమయాత్ర న్యూస్‌రీలు ప్రదర్శించినారు. దాదాపు 2000 వేలమంది బాలబాలికలు సభకు హాజరయినారు.

మారుతీ సినిమావారి అన్నదానం

నెహ్రూగారి అస్థి నిమజ్జన సందర్భములో విజయవాడ శ్రీ మారుతీ సినిమా వారు జూన్ 8 వ రాత్రి 2000 మంది పేదలకు అన్నదానము చేశారు.

విజయవాడ సీతారాంపురం యువజన సంఘ సంతాపం

విజయవాడ సీతారాంపురం యువజనసంఘ కమిటీ సమావేశం శ్రీ కొల్లి అప్పలస్వామి అధ్యక్షతన జూన్ 5 వ జరిగింది. ఆధ్రప్రదాని నెహ్రూ మరణానికి తన గాఢ సంతాపాన్ని తెలియ జేస్తూ 2 నిముషాలు మౌనం వహించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానించడమైనది.

నాగార్జునసాగర్ డామ్

నందిత జవహర్‌లాల్ నెహ్రూ నిర్యాణ సందర్భంలో సుమారు 80 వేల మంది ప్రజలు నాగార్జునసాగర్ డామ్ ఫీల్డ్ ఇంజినీయరు శ్రీ ఎ. వి. రంగనాథస్వామిగారి అధ్యక్షత క్రింద సమావేశమై తమ భక్తి ప్రపత్తులను, విచారాన్ని వ్యక్తం చేశారు.

తాడేపల్లి

నందిత జవహర్‌లాల్ నెహ్రూ అస్థినిమజ్జన సందర్భములో అయన ఆత్మశాంతికై తాడేశ్వరం గ్రామములో యువజన సంఘం ఆధ్వర్యమున రెండు వేలమంది పేద ప్రజలకు అన్నదానము జరపబడినది. ప్రార్థనలు జరుపబడినవి.

తాడేపల్లిలో హర్తాళ్

నందిత జవహర్‌లాల్‌నెహ్రూ మరణవార్త విని తాడేపల్లి పోలకంపాడు, అ ఇ ఘ పెంటర్‌లోని కిట్టీకొట్లు కాఫీ హోటల్స్ అన్నియు బంద్ చేసారు. రిక్షా కార్మికులు కూడా ఆరోజు రిక్షాలను అసి తమసానుభూతిని తెలియ పర్చినారు. తాడేపల్లి, పోలకంపాడు కమ్యూనిస్టుపార్టీ సమావేశము జరిపి తమగాఢ సంతాపము తెలియ పరిచారు.

నెల్లూరులో పేదలకు అన్నదానం

నందిత జవహర్‌లాల్ అస్తికలు నిమజ్జన జరుగుతున్న నెల్లూరు మునిసిపలు ఆఫీసు వద్ద గుడా నార్లవరకరగత మినిస్టీరియల్ అసోసియేషన్‌వారు, సుపీరియర్ అసోసియేషన్‌వారు కలిసి తమ యూనియన్ సంతులోనుండి అర్పుచేసి సుమారు పెద్దలకు అన్నదానం చేశారు.

నెహ్రూ స్మారక నిధికి విరాళం

హైద్రాబాద్, జూన్ 8

దక్షిణ భారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర కార్యకర్తలు 4 వ శేదీన హైద్రాబాదులో సభ కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణగారి అధ్యక్షతన సమావేశమైంది తమ కేంద్రసభ అధ్యక్షులు శ్రీ జాన్‌బహదూర్ శాస్త్రి భారత ప్రధాన మంత్రి పదవికి పోటీగ్రహణముగా ఎన్నికయినందుకు వారిని అభినందించుతూ, నందిత జవహర్‌లాల్ నెహ్రూ స్మారకనిధికి తమ ఒకరోజు వేతనమును విరాళముగ అర్పిస్తు అని నిర్ణయించుతూ తీర్మానించారు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో ఐక్యత

సిద్ధాంత విషయిక ఐక్యతమీదనే ఆధారపడి వుంటుందని 'ప్రావ్దా'

గ్రామిక వర్గమూ, మార్క్సిస్టు - లెనినిస్టు పార్టీలూ అంతర్జాతీయంగా తమ కృషిని సమన్వయంచేసినప్పుడే గ్రామికవర్గం ప్రపంచ చారిత్రక కర్తవ్యాన్ని నిర్వర్తించగలుగుతుంది అందుచేతనే ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో సమన్వయం సాధించడానికంత విశేష ప్రాముఖ్యం వుంది

ఈ కర్తవ్యం ఈ నాడు మరీ ప్రధానం. శాంతి, సోషలిజం, అభివృద్ధుల భవిష్యత్తుగురించిన, మానవజాతి భవిష్యత్తునేగురించిన బాధ్యతల గురుతరత్వం ఇంతఎక్కువగా కమ్యూనిస్టులమీద ఎన్నడూ లేదు.

ఈ ఐక్యతను ఎలా సాధించడం? వట్టి మాటలతో ఐక్యతను పేర్కొనడంకాదు ఐక్యంగా, సమన్వయ పూర్వకంగా కార్యాచరణ సాగించాలి. నిరంతరాయంగా పరస్పర సహాయం చేసుకోవాలి ప్రతి విప్లవకారి దళంయొక్క జాతీయ, అంతర్జాతీయ బాధ్యతలకు నిర్మాణ రూపం ఇవ్వాలి

మార్క్సిజం-లెనినిజం మీద ఆధారపడి ఏర్పడిన సిద్ధాంతైక్యతయే అంతర్జాతీయ సంఘటనానికి మూల స్తంభమని కమ్యూనిస్టు శిబిరాలు భావిస్తాయి. అంతర్జాతీయ గ్రామిక వర్గంలో ఈ విప్లవకారి దళాలన్నీ ఈ గమ్యం సాధనకై సాగిస్తున్న పోరాటం యొక్క ప్రాథమిక ఎత్తుగడల సూత్రాల విషయంలోనూ, మూల విధానాల విషయంలోనూ, ఒప్పందం కావటాన్నీ, ఆశయ సమానతనూ ఈ ఐక్యతనూచూపిస్తుంది.

కామింటర్న్(కమ్యూనిస్టుఇన్‌టర్నేషనల్) విషయాలను అన్నిపార్టీలూ నిర్నిబంధంగా అనుసరించార్చి వుండేవి. అవికూడా సిద్ధాంత ఐక్యతద్వారానే వివిధ దేశాల కమ్యూనిస్టుల్ని ఐక్యపరచగలిగేది. సిద్ధాంత ఐక్యతకై నేటికూ తీవ్రపోరాటంజరపవలసివుంది కామింటర్న్‌లాంటి సంస్థ ఏదీలేక పోవడంచేతనే కాదు. పరస్పర సంబంధాలు ఏర్పరచుకోనే పద్ధతులేమారినాయి. కమ్యూనిస్టు వుద్యమమూ విప్లవ శక్తులూ పెరగడం వలన ఎన్నో మార్పులు వచ్చాయి. దానితోంటే గ్రామముఖ్యం వుంది.

ఈ నాడు ప్రపంచ దేశాల దాలనిలో కమ్యూనిస్టు పార్టీలు అన్నాయి. దాని బాధ్యతలు, అవిపోరాటాలు పాగిస్తున్న పరిస్థితులూ ఎంతోభిన్నభిన్నంగా వుంటున్నాయి కనినవలన పోరాట పద్ధతులూ ఎత్తుగడలూ ఎంతో విభిన్నత ఏర్పడడం సహజమే సమాన సమన్వయ పరిష్కరించే పద్ధతులలోకూడాఎంతో వైవిధ్యం ఏర్పడుకొంది

నూతన ప్రపంచపరిస్థితి

ప్రపంచ సోషలిస్టు వ్యవస్థవిస్తరించింది. పలన సామ్రాజ్యాలు అంతరించాయి గ్రామిక వర్గంయొక్క పద్ధతిపోరాటం విజృంభిస్తూంది ప్రజాతంత్రోద్యమ విజృంభణతో సమాజంలో అంతరపరకూన్నతంగాపు మూచచ్చిన జనసంఘాలు రాజకీయరంగంలోకి పురికొను. అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమం ఎదుర్కొంటున్న నూతన చారిత్రక పరిస్థితి ఇది. ఈ పరిస్థితులలో ఎంతో విప్లవకరం. క్రియాత్మక స్వభావంవుంది. అది ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలలోని పెటిబూర్జువా వర్గానికి చెందిన అనుచ్చాక ప్రజలను రాజకీయ పరిణామాల నుదిగుడంలోనికి లాగింది. వారంతా సమాజాభివృద్ధికి గొప్ప సహాయకారి అయిన ప్రపంచ విప్లవోద్యమంలో కలిగాక రెండోవేపున పెటిబూర్జువాతోసహా, సమాజంలోని ఇతర నూతన తరగతులనుగూడా తీవ్రమైన ఈ పరిణామ రంగ ప్రయత్నాలలోనికి ఆకర్షించడంవలన విప్లవకారి దళాలమీద గ్రామికేతర వర్గాల ప్రభావం ప్రవరించే సుదీర్ఘ మార్గాలు ఏర్పడుతున్నాయి

విప్లవశక్తు లన్నింటికీ సరియైన సిద్ధాంత రాజకీయపంథాను రూపొందించడానికీ, ప్రధానంగా కమ్యూనిస్టులలో భావైక్యతను ప్రతిష్ఠించ డానికీ, కమ్యూనిస్టు లీనాడు సాగిస్తున్న పోరాటానికి అంత ప్రాముఖ్యం ఇవ్వబడుతూంది ఈ పోరాటం జరగనిదే, భావైక్యతలేనిదే, కమ్యూనిజం ప్రపంచ వుద్యమంగా మనలేదు సంయుక్తంగా పని చేయలేని పార్టీల సమాహారంగా మాత్రమే వుంటుంది.

ఐచ్ఛిక సమైక్యత

ప్రపంచ కమ్యూనిస్టు వుద్యమంలో అంతరువులూ, పెత్తందారీ, అధీన వంటాలూ లేవు ఉండకూడదు. అందులో చేరినవన్నీ స్వతంత్రములయిన పార్టీలు వాని హక్కులన్ని సమానం అందుచేత వారిమధ్య ఐక్యత భావనా సాన్నిహిత్యం క్రజల మధ్య ఐచ్ఛికంగా ఏర్పడినదిగా మాత్రమే వుండగలుగుతుంది. అప్పుడే పార్టీలన్నింటికీ సమాన హక్కులూ, స్వాతంత్ర్యం విధిగా వుంటుంది అంతేకాదు. కమ్యూనిస్టు వుద్యమం యొక్క సమాన వంతాను అనుసరించడం సమన్వయాభావం, ఐక్యత, క్రియా సమన్వయత ఐచ్ఛిక క్రమశిక్షణ అప్పుడే సాధ్యం అవుతాయి.

మార్క్సిజం-లెనినిజం సూత్రాలా ప్రస్తుత యుగాన్ని విశేషన జరపాలి, అప్పుడే తమనాటి ప్రధాన సమస్యలకు పరిష్కారం అవిస్తుంది. అలాగ విశేషన జరిపి నూతన పథకాలూ, యదార్థక్రమ పరిణామాన్నీ గణనలోకి తీసుకోగలనిస్థితి కార్యవేదిక మీదనూనే సైద్ధాంతికమైన పరిష్కారం కుదుతుంది. ఇవ్వడ నాత్మకమైన మార్క్సిజం యొక్క దర్పబద్ధతే అదే.

మార్క్సిజం-లెనినిజానికి అతంతర విజ్ఞానం తరిగిపుండడం అంటే గ్రామిక వర్గం యొక్క విప్లవాత్మక సిద్ధాంతం యొక్క మూల సిద్ధాంతాలనూ, ప్రతిపాదనలనూ సమస్థితిలో వదలడమే, దానిని తప్పుకుంటే ప్రపంచ్చాసుపం సమస్థలో జాంజాగా, గైతన్యయుతంగా విశ్వయానికి సూత్రమే పరిమితమయి, సంకుచిత జాతీయ దురహంకార భావాలతోనూ కమ్యూనిజంయొక్క సామాన్య ప్రయోజనాలమధ్య విభజనపెట్టుకొని సాగించవలసి వుంటుంది.

సమానాభిప్రాయాలు గల కమ్యూనిస్టుల మధ్య సిద్ధాంతచర్చలను ఏర్పరచ్చినపుడు ఓడిపెట్టు ధోరణులు, అభిప్రాయ భేదాలయిన మూర్ఖపు అసహనబుద్ధీ దూసకూడదు. అది మధ్యయుగాల పన్యాసులకే తగుతుకాని, మార్క్సిస్టులు లెనినిస్టులకు తగదు కమ్యూనిస్టుపార్టీలు తన్ను విభిన్న పరిస్థితులలో పనిచేస్తున్నాయి. విభిన్న అనుభవాలను సంపాదించాయి అందుచేత నిర్దిష్ట సమస్యల మీద అనేక రాయలలో అభిప్రాయాలు కలిగివుంటాయి. దానినిమనికోవనడకూడదు. అడ్డూ పడకూడదు. ఈ విషయంలో మన పార్టీవలుమార్లు తన దృక్పథాన్ని వివరించింది. అలువంటి విభేదాలు తగవులూ, కలహాలకు కారణం కాకూడదని పలుమార్లు చెప్పాం.

ఇతర దేశాలలోవున్న తమ సోదరులతో తమను ఐక్యపరచే అంశాలను విజయైన కమ్యూనిస్టు మొదట తీసుకొంటారు, అంశాలని తగవు అంశాలు తీసుకోరు ఏమంటే తమకేవ ఏకాభిప్రాయం కుదరని విషయం మీద రేపు కుదరవచ్చు ఎవరికి పరిస్థితులు కాలమూ, అనుభవమూ, తేలిస్తాయి.

కమ్యూనిస్టు పార్టీలూ సిద్ధాంత విషయిక తర్కలలో అనువరించవలసిన వున్నవనుకునే ఈ విషయాలు మన వుద్యమం చేత ఇటీవలి కాలంలో ఆమోదించబడినవే. వాటినే తమాను నైనా నాయకులు పూర్తిగా ధిక్కరిస్తున్నారు.

గడచిన కొద్ది నెలలో పెకింగ్ ప్రచురించిన తత్వాపత్రాలను గమనిస్తే వాటి పార్టీ ఐక్యతకు విజయవిధ్వంసకరంగా కనిపిస్తుంది. విప్లవోద్యమంలో అభివృద్ధికి విరుద్ధంగా తగవు అవసరమని ప్రకటించారనీ గమనిస్తున్నాం.

విభేదాల మూలం

1964 ఫిబ్రవరి4నాటి "క్రెస్సెన్ డిస్పేచ్" లోనూ "హూంగ్కి" లోనూ వెలువడిన వ్యాసంలో యీ అంశం పరిగా అదేవిధంగా వ్యక్తం చేయబడింది. 'అంతర్జాతీయ కార్మిక వర్గ ఉద్యమంలో, ప్రపంచంలో అన్నింటిలోనూ వున్నట్లే పూర్వవస్తువు విశ్లేషణపొందే క్రమం యిది. ఐక్యత, ఆ తర్వాత పోరాటంవస్తుంది లేదా విర్చి త్తిశూడా రావచ్చు. ఆతర్వాతనూతన ప్రాతిపదికమీద నూతన ఐక్యత వస్తుంది. ఇది అంతర్జాతీయ కార్మిక వర్గ ఉద్యమ వికాసం యొక్క గతిధర్మాన్ని వ్యక్తం చేస్తుంది." అని అ వ్యాసంలో వుంది.

ఈ "విభేద సిద్ధాంతాన్ని" పట్టుకొనడం గతాన్ని వివరించడానికి కాదనీ, కమ్యూనిస్టుల సిద్ధాంత రాజకీయ ఐక్యతను నిర్వీర్యం చేయడానికి చైనా నాయకులు సాగిస్తున్న ప్రస్తుత చర్యలకు తోడ్పడ డానికే నని స్పష్టంగా తెలుస్తున్నది.

సిద్ధాంత రంగంలో సమష్టి కృషిని చైనా ప్రతుత్వం గుర్తిందదు. కాని వివిధ పార్టీలు "సమానత్వం" గురించీ "స్వాతంత్ర్యం" గురి తీ వా

నెహ్రూ విధానాలను తారుమారు చేయాలనే ప్రతీప శక్తుల పట్ల అప్రమత్తత అవసరం

సోవియట్ ఉపప్రధాని కోసిగిన్ హెచ్చరిక

మాస్కో, జూన్ 9

"భారతదేశంలోని అభివృద్ధి నిరోధకశక్తులు సామ్రాజ్యవాదుల మద్దతుతో భారత ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమైన విధానాలను భారతదేశంపై రుద్దడానికి, స్వతంత్ర అర్థిక విధానానికి పునాదులు వేసిన శ్రీ నెహ్రూ విధానాలను తారుమారు చేయడానికి ప్రయత్నించవచ్చునని, అందుచేత ఈ విషయమై ఎంతో అప్రమత్తత అవసరమని" సోవియట్ ఉపప్రధాని కోసిగిన్ నేడు హెచ్చరించారు.

మాస్కో ట్రేడ్‌యూనియన్ల భవనంలో జరిగిన నెహ్రూ స్మారకసభలో కోసిగిన్ ప్రసంగించుతూ, నెహ్రూ విధానాలకు భారతదేశంలోపల, వెలుపల శత్రువులైనవారు నెహ్రూ విధానాలపట్ల ప్రజలలో ఎంతగా దాపిమానం పెల్లివిరుస్తూందో తూలారు. అందుచేత వారు దాహోటంగా నెహ్రూ విధానాలను వ్యతిరేకింద లేకపోతున్నారు కాని నెహ్రూ పేరును ఒక వైపున జపించుతూ, తమ ప్రజా వ్యతిరేక విధానాలను, కొనసాగిందడానికి భారతదేశ రాజకీయ మార్గాన్ని తారుమారు చేయడానికి యత్నిస్తారు.

భారతదేశాన్ని తీసుకొనివెళ్ళి సామ్రాజ్యవాద శిబిరానికి ముడివేయడానికి ప్రయత్నిస్తారు. భారతదేశ స్వతంత్ర అర్థిక విధానానికి శ్రీ నెహ్రూ వేసిన పునాదిని, అనగా పరిశ్రమలలో ప్రభుత్వరంగాన్ని, విద్యూలిందడానికి ప్రయత్నిస్తారు. భారతదేశంలోని ప్రతీపశక్తుల ఈ దుష్ట యత్నాలవల్ల అప్రమత్తత అవసరం.'

భారత నూతన ప్రధానికి కృశ్చేవ్ శుభాకాంక్షలు

మాస్కో, జూన్ 9

పరస్పర విశ్వాసంపై ఆధారపడి నిర్మింపబడిన భారత - సోవియట్ దేశాలమైత్రి విజయవంతంగా అభివృద్ధి గాంచుతుందని, మరింతగా ఫలవంత మౌతుందని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ భారత నూతన ప్రధానిగా నియమితుడైన శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి పంపిన సందేశంలో తెలియ జేశారు.

ఏ శాంతి, అభ్యుదయ లక్ష్యంలైన తన యావజ్జీవితమూ గొప్ప రాజనీతిజ్ఞుడైన శ్రీ నెహ్రూ ధారపోశారో అంక్ష్య సాధనకు కృషి చేయడమే నేను మహోన్నతమైన, మహోదాత్తమైన కర్తవ్యం" అని అన్నాడు

బి. బి. సి. ప్రశంస

లండన్ జూన్ 8

భారత ప్రధానిగా ఎన్నుకోబడ్డ శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, నప్రతగల వ్యక్తి అని, అయినప్పటికీ ఆయన అత్యంత సమర్థుడని బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ వర్ణించింది. ఈ టెలివిజన్ కార్యక్రమాన్ని రిడర్డు డింబెల్ నిర్వహించారు. వ్యాఖ్యాత పేరు మక్‌పర్సన్.

కృశ్చేవ్ సంతాప సందేశానికి శ్రీమతి ఇందిర కృతజ్ఞత

మాస్కో, జూన్ 9

సోవియట్ ప్రధాని కృశ్చేవ్, శ్రీమతి కృశ్చేవ్‌లు పంపించిన సంతాప సందేశానికి శ్రీమతి ఇందిరాగాంధీ సమాధానం పంపించినట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించింది.

సంతాప సందేశం పంపించినందుకూ తన విచారంలో పాలుపంచుకున్నందుకు కృతజ్ఞతను ఆ సమాధానంలో తెలియజేసింది.

తన తండ్రి, కృశ్చేవ్‌తో వ్యక్తిగతంగానూ ఉభయ దేశాలమధ్య సంబంధాలు పెరగటానికి ఎంతో కృషి చేశారనీ, ఉభయ దేశాల ప్రజలమధ్య సహకారం కొనసాగాలనీ ప్రమేయ శాంతికి ఉభయ దేశాలు సంయుక్త కృషి చేయాలని ఆయన కోరేవారని కూడా ఆ సమాధానంలో శ్రీమతి ఇందిరాగాంధీ తెలియజేసింది

పచ్చేనెల యూథాంట్ కైరో సందర్శన

ఐ రా స, జూన్ 9

ఐ రా స ప్రధాన కార్యదర్శి యూథాంట్ వచ్చేనెలలో కైరో సందర్శించవచ్చుననీ, పారిస్, జెనీవా, మాస్కో పట్నాలు కూడా సందర్శించవచ్చునని ఐరాప వర్గాలు నేడిట్టుట తెలియజేశాయి

అస్థినిమజ్జనంనాడు విజయవాడలో అన్నదానం

విజయవాడ, జూన్ 8

శ్రీ కామాక్షీ స్వర్ణకార సంఘంవారి ఆధ్వర్యాన మరాబు బజారులో నెహ్రూ సంస్కృతి సందర్భంలో అన్నదానం చేశారు. బంగారు వర్తకులు యిందుకు సహాయం చేశారు.

మంగళగిరిలో అన్నదానం

మంగళగిరిలో నేడు నెహ్రూ సంస్కృతి సందర్భంగా అన్నదానం చేశారు. ఏడు బస్తాల బియ్యమూ, అందుకు సరిపడ ఇతరవస్తువులూ వసూలు అయ్యాయి. మంగళగిరి స్వర్ణకార సంఘంవారు 3000 విస్తళ్ళు తమవంతు విరాళంగా ఇచ్చారు.

పారిస్ జూన్ 8

కి॥ శే॥ నెహ్రూ సంస్మరణార్థం ప్రాన్సులోని భారత రాయబారి నవాబ్ అలీ యవార్ జంగ్ నివాసగృహంలో ప్రార్థనసభ జరిగింది

పారిస్‌లోని భారతీయులు, ఆయా దేశాల రాయబారులు ఈ సభకు హాజరయ్యారు.

కాశ్మీర్ సరిహద్దు వద్ద కాల్పులు

ఇద్దరు పాకిస్తానీయుల మరణం

జమ్మూ, జూన్ 9

భారత సరిహద్దు దళాలు ఎదురు కాల్పులు జరపటం మూలకంగా ఇద్దరు పాకిస్తాన్ పౌరులు చనిపోయారు. ఒక అధికారి తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరుకు ఎన్ వైపైమైళ్ళదూరంలో ఉన్న జాన్‌గర్ వద్ద నిన్న ఈ కాల్పులు జరిగాయి

పాకిస్తానీయులుకొందరు భారతదూభాగంలో ప్రవేశించి, పశువులను తోలుకు పోవటానికి ప్రయత్నించగా భారత పోలీసులు అడ్డుకోగా పాకిస్తానీయులు కాల్పులు జరిపారనీ భారత పోలీసులు ఎదురుకాల్పులు జరపగా వీరు చనిపోయారనీ తెలుస్తోంది భారతీయుల తెవ్వరికీ నష్టం జరగలేదు.

జూన్ 7వ తేదీన రణ్‌బీర్ సింగ్‌పురా తాలూకాలోని మక్‌వాల్‌వద్ద కూడా ఇలాంటి సంఘటనే జరిగింది ఉభయులమధ్య పరిహేసు నిమిషాలు కాల్పులు జరిగిన తరువాత పాకిస్తానీయులు వెనక్కు తగ్గారు. పాకిస్తాన్ అధికారి ఒకరు గాయపడ్డారనికూడా అవార్త తెలియజేస్తోంది.

జాంజిబార్‌పై అమెరికా కక్ష

సాయం చేయ నిరాకరణ

వాషింగ్టన్, జూన్ 8

స్వాతంత్ర్యం పొందిన తరువాత జాంజిబార్‌కు సహాయం చేయకూడదని అమెరికా ప్రభుత్వం నిర్ణయించుకుంది. వి దేశాలకు సహాయ కార్యక్రమం దాల పెరిగిపోవడంవల్ల వనరులు తగ్గాయని ఇందుకు సాకుమాపారు

సహాయం నిలిపివేసిన సంగతిని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ కాంగ్రెస్ కమిటీ ముందు తెలియపరిచారు. అయితే జాంజిబార్‌లో సుల్తాన్ ప్రభుత్వం కూలిపోవడమూ, ఆ తరువాత పరిణామాలు చూస్తే, సహాయం చేయకూడదనుకున్న ఈ నిర్ణయం తప్పేమో అని అనిపిస్తూంది. "కొన్ని సందర్భాలలో అమెరికా ప్రయోజనాలకు దోహదకరంగా పనం పోటీ పాగించలేద'న్నాడు

కృష్ణలో మునిగి అయిదుగురి మృతి

నిమజ్జనం కార్యక్రమం సందర్భంలో

విజయవాడ, జూన్ 9

నిన్న నెహ్రూ చితాభస్మాన్ని కృష్ణానదిలో నిమజ్జనం చేసిన సందర్భంలో నదిలో మునిగిపోయినవారి అయిదు మృతదేహాలను నేడు పోలీసులు స్వాధీనంచేసుకోగలిగారు

నిమజ్జన కార్యక్రమాన్ని దగ్గరగావుండి చూడాలనే ఉద్దేశ్యంతో వారు అయిదుగురూ నదిలోకి దూకినట్లు తెలుస్తోంది. నీరు బాగా వచ్చేందుకు బ్యారేజీ తలుపులు తెరచినందున నీళ్ళు బాగా వచ్చాయి ఇంతహెచ్చుగా లోతు వున్నందున వారు ఈదలేక పోయారని వూహించుతున్నారు

ఇంతవరకూ గుర్తించబడిన వారి పేర్లిని శ్రీ వట్టిటి సత్యనారాయణ (24) మాదవరం (తండ్రి శ్రీ వెంకటేశ్వర్లు) శ్రీ కొట్టమాసు యానాదిరావు (20) (తండ్రి వెంకటేశ్వర్లు) దుర్గా అగ్రహారం, శ్రీ దాడివల్లి ఈశ్వరరావు (18) తండ్రి సత్యనారాయణ. వారు ముగురూ గవర్నరుపేట ప్రాంతంలో వున్న ఒక షాపులో పనిచేస్తున్నారు

కళింగపట్నం పంచాయతీకి కమ్యూనిస్టుల ఎన్నిక

కళింగపట్నం, జూన్ 10

కళింగపట్నం పంచాయతీకి కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యు తులు మైలవల్లి సత్యరాజులు పోటీపడ్డ అప్పారావుగారలు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు

6 వ తేదీన జరిగిన యీ ఎన్నికలలో మొత్తం 11 మందిలోనూ 10 మంది సభ్యులు పాల్గొన్నారు.

శ్రీయుతులు పొట్నూరి వీరాస్వామి, వెంపడ రామమూర్తి మజ్జి రామమూర్తి కోరుకొండ అసిరయ్య కంతాళి కృష్ణమూర్తి మైలవల్లి అప్పయ్య, శ్రీమతులు దుమ్ము గోవిందమ్మ, తాళే సుభద్రమ్మగారలు మిగతా కమ్యూనిస్టు సభ్యులు.

ఇంకొల్లు పంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ విజయం

ఇంకొల్లు, జూన్ 8

ఇంకొల్లు పంచాయతీ అధ్యక్ష ఉపాధ్యక్షులు కమ్యూనిస్టుల ఎన్నిక.

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా ఇంకొల్లు పంచాయతీ ఎన్నికలు ఈ నెల 6 వ తేదీన జరిగినవి. కమ్యూనిస్టు, కాంగ్రెస్ స్వతంత్ర పార్టీలు ఎన్నికల్లో పాల్గొన్నవి అధ్యక్షులుగా కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కరి అమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టుఅభ్యర్థి శ్రీ షేక్ నాసరు ఎన్నికయ్యారు పంచాయతీకిగల 13 సీట్లలో గెలిచిన అభ్యర్థులు - (1) శ్రీ షేక్ నాసరు, (2) శ్రీ షేక్ మహబూబ్బు, (3) శ్రీ కోటగిరి కోటేశ్వరరావు, (4) శ్రీ కరి అమ్మయ్య, (5) శ్రీ కూమాటి సోమయ్య, (6) శ్రీ పీసపాటి అదినారాయణశర్మ, (7) శ్రీ బండ్ల శంకరనారాయణ, (8) శ్రీ నాదెండ్ల బలరామయ్య (9) శ్రీమతి పీతల్ల అక్కమ్మ, (10) శ్రీ బందాడి అంజనేయులు (11) శ్రీ వల్లమోరు వెంకటసుబ్బారావు, (12) శ్రీ తలకాయల వెంకటసుబ్బయ్య, (13) శ్రీమతి వెనిగండ్ల వీరమ్మ. ఎన్నికల అనంతరం గ్రామ వీధుల్లో ఊరేగింపు జరిగింది

నెహ్రూ విధానాలపై రాజాజీ దాడి

కొత్తమంత్రివర్గంవాటినిమార్చివేయాలనిప్రచారం

మద్రాసు, జూన్ 9

"నెహ్రూ నాయకత్వాన అనుసరించిన ప్రజాశాకలను, విధానాలను పెద్ద యెత్తున మార్చివేయాలనీ, నెహ్రూగొప్పతనాన్ని ఒకవైపు కీర్తించి పొగిడు తున్నప్పటికీ నిర్వీర్యమైన, నిష్ప్రయోజన కరమైన ఆయన విధానాలను మార్చివేయ వలసిన అవసరాన్ని నూతన మంత్రివర్గం గుర్తించక పోవడంకంటే నేడు దేశానికి గొప్ప ప్రమాదం మరేదీ లేదని" స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి "స్వరాజ్య" పత్రికలో వ్రాసిన ఒక వ్యాసంలో తెలియ జేశారు.

శ్రీ రాజగోపాలాచారి ఈ వ్యాసంలో యిలా తెలియచేశారు

"ఎంతో ఘనంగా జరిగిన నెహ్రూఅంతిమ యాత్రఅట్టికావి ప్రపంచ అగ్రరాజ్యాలనుండి, వారి ప్రతినిధుల నుండి ఆయనను పొగడుతూ వస్తున్న సందేశాలుబట్టిగాని, నెహ్రూ నాయకత్వాన భారతదేశంలో వ్యవహారాలన్నీ సక్రమంగా ఉన్నాయనే పొరపాటు అభిప్రాయంలో పడిపోకూడదు యాభై తక్ష స్థితిని కొనసాగిందడం మినహా వేరేమీ కర్తవ్యం లేదనుకోకూడదు ఆత్మసంతృప్తితోకూడిన ఐటువంటి వైఖరిని ఆయనకు విధేయులైనవారు" అవలంబించడమునుకోవడం మంచిదికాని యిది చాలా తీవ్రమైన తప్పిదం కాగలదు

నూతన ప్రభుత్వం "ఏదీవాద" ధోరణి నుండి మేల్కొనాలి నిర్వీర్యమైన, స్వీయ పరాజయ స్వభావంగల, ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానాన్ని బలపరచే ఎన్నుల విధానాన్ని విరమించాలి.

కి॥ శే॥ లైన ప్రధానమంత్రిని కీర్తించుతూన్నప్పటికీ, కొనియాడుతున్నప్పటికీ ఆయన విధానాలను మార్చివేయాల్సిన అవసరాన్ని నూతన మంత్రివర్గం గుర్తించకపోతే అంతకన్నా మహాప్రమాదం దేశానికి మరేదీలేదు.

దేశాన్ని పెద్ద దురదృష్టం నుండి మనం తప్పించాలంటే ఆయన నాయకత్వాన అనుసరించిన ప్రణాళికలను, విధానాలను పెద్దఎత్తున మార్చివేయాలి.

ఏ ఒక వ్యక్తి నెహ్రూ స్థానాన్ని భర్తీ చేయలేరు. లేదా కొంతమంది ఒక బృందంగా ఉన్నప్పటికీ ఆ స్థానాన్ని భర్తీ చేయలేరు అయితే భిన్నాభిప్రాయాలు ఏ విధంగా వ్యక్తమవుతున్నామో చెప్పి యెట్టి విసగర్చే స్వప్రయోజనాలకు తదితరులు సలహాను తీసుకోవాలనే ఉద్దేశ్యం ఉంటే కొద్దిమంది బృందం అయినా ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించగలరు

పాకిస్తాన్‌తో సామరస్యమైన సంబంధాలను పెంపొందించుకోలేకపోవడం, లేదా అట్టి ప్రధాన సమస్యను అలక్ష్యం చేయడం నేడు మనలను ఎదుర్కొంటున్న గొప్ప ప్రమాదం

కమ్యూనిస్టు దురాక్రమణ ఎదుర్కొనడంలో ఈ ఉపఖండానికి పున్న బలహీనత గురించి, భారత-పాకిస్తాన్ దేశాలలోని విజ్ఞులందరూ తగు జాగ్రత్త వహించాలి

పరస్పర అవిశ్వాసం, స్పర్థలు తప్పనిది అనివార్యం" అనే భావంతో మరింత దూరంగా ఈ రెండు దేశాలు కొట్టుకొని పోవడం చాలానిశాశకరమైన విషయం భారత-పాకిస్తాన్ దేశాలమధ్య సఖ్యతను సాధించాలనే లక్ష్యం అత్యంత ప్రధానమైనదని ఒకసారి గుర్తించితే ఈ లక్ష్యసాధకకు గర్వంకాని అగ్రహోవేశంకాని ఆటంకం కాలేయూరాదు

ప్రేమసంబేధంతో పుణయులూ ఎవరంతవారు ఇందుకు కృషిచేస్తే మైత్రిని తప్పక సాధించవచ్చు. భారతదేశ నాయకులు ఇటువంటి కృషిని పాగించడానికి తగు ధైర్య సాహసాలను చేకూర్చుకోవాలి.

నెహ్రూ మరణానంతరం ఎంతో క్రమశిక్షణగా జరిగిన ఆయన అంత్యక్రియలను కేవలం ఒక విషాదాంతంగా ఎంచడానికి బదులుగా చరిత్రలో ఒక మలుపు తిరగడానికి నాంది ప్రస్తావనగా తీసుకొనవచ్చు.

మనదేశం ప్రధాన వ్యవహారాలలో నెహ్రూ మృతి ఒక విచారసూచక మట్టుగా మాత్రమే ఎంచఎందా భవిష్యత్తును ఉత్తమంగా రూపొందించడానికి ఒక అవకాశంగా తీసుకొనవచ్చు. చాలా నిగూఢమైనవిధంగా వర్షేశ్వరుడు ఇటువంటి పరిహారాన్ని ఒకోసారి కల్గించుతూ ఉంటాడు.'

అమెరికా జెట్ విమానాల దాడి

పారిస్, జూన్ 8

లావోస్‌లోని పాథెట్‌లావో ప్రధానకేంద్రమయిన భాంగ్‌పేపై అమెరికా జెట్ విమానాలు నిన్న రాత్రిట్లు ప్రయోగించాయని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది

స్థానిక కాలమానం ప్రకారం పదకొండు గంటలకు ఆరు జెట్‌విమానాలు భాంగ్‌పే నగరంపైన, ఆర్స్ మైదానంపైనీ గస్తీ తిరిగాయని వార్తా సంస్థ తెలిపింది ఆ తరువాత మధ్యాహ్నం 1½కు మరొక నాలుగు అమెరికా జెట్ విమానాలు మరొకసారి అవే ప్రాంతాలపై ఎగిరాయనీ, ఆతరువాత భాంగ్‌పే నగరంపైని రాత్రిట్లు ప్రయోగించాయని వివరించింది

అమెరికా యుద్ధ విమానం కూల్చివేత

ఒక నిరాయుధ అమెరికా గస్తీ విమానం వెంట కాపుకలమిషో ఎగిరిన మరొక అమెరికా జెట్ యుద్ధవిమానాన్ని పాథెట్ లావోవాలు కూల్చివేశారని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది, ఈ యుద్ధవిమాన పోదకుడిని తాము రక్షించుతున్నామన్నారు.

నిన్న ఒక 'గస్తీవిమానాన్ని' కూడా కూల్చివేశారన్నది

ఈ అమెరికన్ గస్తీవిమాన పోదకుడు తమకు బైదీగా పట్టుబడ్డాడని పాథెట్‌లావో అధికారులు ప్రకటించారు

తమ గస్తీవిమానాలకు కాపుదలగా ఇక ముందు తమ జెట్ యుద్ధవిమానాలు కూడా ఆర్స్‌మైదానంపైని ఎగురుతాయనివాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది.

బ్రిటన్ పన్నాగంపై సోవియట్ లావో విమర్శ

హాంకాంగ్, జూన్ 9

లావోస్ సమస్యపై 14 దేశాల జెనీవా సమావేశం జరగనున్నదని తెలుస్తోంది.

లావోస్ సమస్య పరిష్కారానికి పోలెండ్ చేసిన ప్రతిపాదనను భారతదేశం అంగీకరించవచ్చు

బ్రిటన్, సోవియట్ యూనియన్ ఆ ప్రతిపాదనను అంగీకరించినట్టు తెలుస్తోంది

లావోస్‌లో సైనిక రాజకీయ పరిస్థితిని త్వరగా మెరుగుపరిచేందుకు బ్రిటన్, సోవియట్ యూనియన్, ఇండియా, కెనడా, పోలెండు దేశాలతోపాటు లావోస్‌లోని మూడు రాజకీయ ఖుబార ప్రతినిధుల ఉన్నతస్థాయి సమావేశం జరపాలని పోలెండ్ చేసిన సూచన కోరుతోంది.

1962 సంవత్సరపు జెనీవా ఒడంబడిక ప్రకారం పన్నాగగు దేశాల సమావేశం జరపాలని కూడా పోలెండు చేసిన సూచనలో ఉంది

పోలెండు చేసిన యీ సూచనపట్ల చైనా, ఉత్తర వియత్నాం, పాథెట్‌లావోస్ ఏ వైఖరి అవలంబించేదీ తెలియలేదు

పోలెండు చేసిన సూచనను పాథెట్‌లావోస్ అంగీకరించకపోతే ఆరు దేశాల సమావేశం జరగదని తెలుస్తోంది.

జిమ్మూ సమీపంలో బస్సు ప్రమాదం

ముగ్గురి మరణం, 15 మందికి గాయాలు

జమ్మూ, జూన్ 9

ఇక్కడికి 60 మైళ్లదూరంలో నిన్న ఒక బస్సు రోడ్డుమీదనుండి నదిలోకి పడిపోయి నందువల్ల ముగ్గురు మరణించారు. మరో 15 మంది గాయపడ్డారు.

ఈ ప్రమాదం సంభవించిన సమయంలో ఈ బస్సులో సూచుమంది ప్రయాణికులున్నారు.

గాయపడినవారిలో మరో ముగ్గురిపరిస్థితి కూడా ప్రమాదకరంగా వుంది.

ఎమావేళం తిరిగి జరగాలని పాథెట్ లావో నాయకులు కోరారని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది

ఈ సద్భావనగదేశాల రాయబారులు వియంతియానెలో సమావేశమయి జరపాలని బ్రిటన్ చేసిన సూచన లావోస్ వ్యవహారాల్లో మరింత ఎక్కువగా జోక్యం కలిగించుకోడానికి అమెరికాకు అవకాశం ఇవ్వడంకోసం ఉద్దేశించినదే అని పాథెట్‌లావో నాయకులు విమర్శించారని కూడా నవచైనా వార్తాసంస్థ తెలిపింది.

బ్రిటన్ స్థావరాలనుండి అమెరికా విమానాల ఉపసంహరణ

లండన్, జూన్ 9

ఇంగ్లాండులోని తన రెండు స్థావరాలనుండి అమెరికా తన బి-47 రకపు బాంబర్ విమానాలను వుపసంహరించు కోవాలని నిర్ణయించింది.

ఈ విషయం బ్రిటిష్ రక్షణమంత్రిత్వశాఖ అమెరికా సైనికశాఖ నిన్ననే ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

ప్రధాని శ్రీ శాస్త్రి పత్రికాగోష్ఠి రద్దు

న్యూఢిల్లీ, జూన్ 9

ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేటి సాయంత్రం జరపవలసిన పత్రికా గోష్ఠిని రద్దుచేశారు రద్దుచేయటానికిగల కారణాలను తెలియజేయలేదు

పోలెండ్ ప్రతిపాదనకు భారతదేశ సమ్మతి

న్యూఢిల్లీ, జూన్ 9

లావోస్ సమస్య పరిష్కారానికి పోలెండ్ చేసిన ప్రతిపాదనను భారతదేశం అంగీకరించవచ్చు

బ్రిటన్, సోవియట్ యూనియన్ ఆ ప్రతిపాదనను అంగీకరించినట్టు తెలుస్తోంది

లావోస్‌లో సైనిక రాజకీయ పరిస్థితిని త్వరగా మెరుగుపరిచేందుకు బ్రిటన్, సోవియట్ యూనియన్, ఇండియా, కెనడా, పోలెండు దేశాలతోపాటు లావోస్‌లోని మూడు రాజకీయ ఖుబార ప్రతినిధుల ఉన్నతస్థాయి సమావేశం జరపాలని పోలెండ్ చేసిన సూచన కోరుతోంది.

1962 సంవత్సరపు జెనీవా ఒడంబడిక ప్రకారం పన్నాగగు దేశాల సమావేశం జరపాలని కూడా పోలెండు చేసిన సూచనలో ఉంది

పోలెండు చేసిన యీ సూచనపట్ల చైనా, ఉత్తర వియత్నాం, పాథెట్‌లావోస్ ఏ వైఖరి అవలంబించేదీ తెలియలేదు

పురోగతి అంటే ఏది?

(1 వ పేజీ తరువాయి)

అమెరికా ఖండంలోని దేశాలలో యీ పరిస్థితి మరింత స్పష్టంగాకన్పిస్తూంది. ఈ దేశాలలో యీ నాటికింకా పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు యేర్పడనేలేదు. లేదా బాలా ప్రాథమిక స్థితిలో నైనా వున్నాయి.

ఈ దేశాలు నయావలస విధానపు వివకాగిలిలో చిక్కుకుండా తప్పించుకో గలగాలంటే ఈ దేశాలు ప్రధానంగా సోవియటు యూనియన్, మిగతా సోషలిస్టుశిబిరం సహాయంతో త్వరితంగా ఆర్థికాభివృద్ధి పాదించే పంతానే ఎన్నుకోవలసి ఉంటుంది

అటువంటి రాష్ట్రాలు ఆ దారిలో నే అడుగుతున్నదేమో. దారిలో దాల ముఖ్యంగా పేర్కొనతగినది చీనా, గినియా, మాలీలు, అల్జీరియాలోహూడ మరో ఎద్దతికో దిశ జరుగుతూన్నది. విప్లవకర ప్రజాతంత్రవాదుల నాయకత్వాన, ఉన్నంత మట్టుకు గ్రామీణవర్గాన్ని కూడ గటుకొంటూ, రైతుల్ని, మేధావుల్ని చేర్చుకొంటూ, ప్రపంచ సోషలిస్టు శిబిరంతో మైత్రిగావుంటూ ఈ రాజ్యాలు పెట్టుబడిదారీ విధానపంథాను అనుసరిస్తున్నాయి

ఈ ఆఫ్రికన్ రాజ్యాలలో బూర్జువావర్గ నియంతృత్వమో గ్రామీణవర్గనియంతృత్వమో అమలుజరుగుతున్న దనుకోవడం తప్పు, అటువంటి ఏదో ఒక నియంతృత్వమో, సోషలిజమో వున్నదని చెప్పరాదు

పరిశ్రమలలో ప్రభుత్వ రంగం నిరంతరాయంగా విస్తరిస్తూంది వ్యవసాయంలో వైయక్తిక రూపాలూ, సహకార రూపాలూ అనేకానేకంగా సాగుతున్నాయి, పాంస్కృతిక రంగంలో విజ్ఞానం సాగుతూంది. గ్రామీణవర్గమూ, జాతీయ ప్రజాతంత్ర మేధావివర్గమూ సృష్టి అవుతూంది - ఈ పరిణామాలన్నీ అతివేగంగా సాగుతున్నాయి. పెట్టుబడిదారీ అభివృద్ధి దశను అధిగమించిసాగిపోతున్నాయి.

చెప్పుకోదగిన పరిణామం

ఐక్య అరబ్బు రిపబ్లిక్‌లో మరో చెప్పదగిన పరిణామం వస్తూంది. అంతకంత కెక్కువ అభివృద్ధికరమయిన కూడ సంస్కరణల నక్కడ ప్రవేశ పెడుతున్నారు భూస్వాములకు నష్టపరిహారంకూడా తీసేశారు. సూయజ్ కాలువను జాతీయంచేసిన సామ్రాజ్యవాద వ్యతిరేక దర్శగా ప్రారంభమయి పరిశ్రమలలో ప్రభుత్వ రంగం విస్తరించసాగింది బ్యాంకులను జాతీయం చేశారు. ప్రధాన పరిశ్రమలన్నీ జాతీయం చేయబడ్డాయి వాణిజ్యం జాతీయం చేయబడింది. వీటన్నిటిలో నష్టపరిహారం దాల స్వల్పంగా చెల్లించబడింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న పరిశ్రమలలో కార్మికుల హక్కులు క్రమ క్రమంగా విస్తరించబడుతున్నాయి ఈ విషయంలో కూడా సోషలిస్టు శిబిరంతో దానికున్న మైత్రి ఎంతో ప్రాముఖ్యం వహిస్తూంది.

ఐక్య అరబ్బు రిపబ్లిక్‌లో గుత్త సంస్థ లేర్పడే స్థాయివరకూ పెట్టుబడిదారీ విధానం విస్తరించింది. అక్కడ పెట్టుబడిదారీ అభివృద్ధి సూత్రాలను గట్టిగా అణిచిపెడుతున్నారు. పెట్టుబడిదారీ విధిన్న అభివృద్ధిపంథా ఆచరణకు పెట్టబడుతూంది

ఐక్య అరబ్బు రిపబ్లిక్‌లో అధికారం గ్రామీణవర్గం చేతిలో లేదు. అది నాయకత్వం మాంచే స్థితిలోలేదు. అయినాసామ్రాజ్యవకర ప్రజాతంత్రవాదులు అంత కంత కెక్కువగా వారి సహకారం కోరుతున్నారు. మైత్రి అభిలషిస్తున్నారు.

అటువంటి పరిణామాలే బర్మాలో వస్తున్నాయి పోరాటక్రమంలో ఇప్పటికి పెద్దవారిగ్రామీణ సంస్థలన్నీ ప్రభుత్వ యాజమాన్యంలోకి వచ్చాయి. ఇకముందు ప్రయివేటు రంగంలో పరిశ్రమలు నిర్మింపబడవు అర్థిక వ్యవస్థలో విదేశీ ప్రయివేటు పెట్టుబడులకు స్థానం లేకుండా చేయబడింది. ఇంచుమించు విదేశీ వాణిజ్యమంతా జాతీయం చేయబడింది. దేశవ్యాపారంలోకూడ ప్రైవేట్ రంగంవంతు 50 శాతం మాత్రమే వుంటాయి. కొత్త వ్యవసాయిక సంస్కరణలు దట్టంగా చేశారు. అవి టూస్వాములనూ, పట్టీ వ్యవస్థలనూ దెబ్బతీశాయి, సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలనీ, దానిలో రైతు ప్రజానీకమూ పారిశ్రామిక కార్మికులూ, మేధావివర్గమూ నిర్ణయాత్మకపాత్ర వహిస్తారనీ విప్లవ సమితి పిలుపు నిచ్చింది,

ఐక్యఅరబ్బు రిపబ్లికులోగా బర్మాలో పెట్టుబడిదారీ విధానం వృద్ధిపొందలేదు అయితే పెట్టుబడిదారీ అభివృద్ధి సూచారా ఇప్పుడే ప్రవేశించింది, అయితే దానికి నాయకత్వం మార్క్సువాది, విప్లవకర ప్రజాతంత్రవాదుల సోషలిస్టు శిబిరంయొక్క సహకారమేనీ, సహాయాన్నీ వాడుకొంటున్నారు. అక్కడ పెట్టుబడిదారీ విధిన్న అభివృద్ధిపంథా దిగిగా పురోగతి సాగుతూంది

మధ్యంతర దశ

నూతనంగా విముక్తి పొందినదేశాలలో కొన్నిటిలో పెట్టుబడిదారీవిధానం ఇతఃపూర్వం ఏర్పడలేదు, కొన్నిటిలో ఒక దశపరకూ వృద్ధిపొందింది. ఆరెండు తరహాల రాజ్యాలూ కొన్ని సోషలిజంలోనికి ఎత్తివర్తనదశగాపెట్టబడిదారీ విధిన్నపంథాను కొనసాగిస్తున్నాయి.

ఐక్యఅరబ్బు రిపబ్లిక్‌లోన్న పెట్టుబడిదారీ విధానం భారతదేశంలో ఎక్కువగా వృద్ధిపొందింది ఇక్కడ గ్రామీణవర్గంయొక్క రాజకీయపాత్ర ఎక్కువగానేవుంది ప్రజాస్వామిక్యతో బలంగాపున్న కమ్యూనిస్టు పార్టీ వుంది. ఇటువంటి స్థితిగల భారతదేశంలోనూ పైన చెప్పిన ఎరిణామాలు రావని త్రోసిపుచ్చడానికి వీలులేదు.

పెట్టుబడిదారీ విధిన్న పంథాను చేపట్టాలన్నా ఆ పంథాను అనుసరించాలన్నా పోరాటాలు తప్పవు. సామ్రాజ్యవాదంతో, భూస్వామ్య విధానంతో పోరాటం తప్పదు, పెట్టుబడిదారీ వృద్ధి సంబంధా లిచివరకే పున్నచోట పెట్టుబడిదారీ విధానం నిరాటంకంగా పెరగకుండా పోరాటం సాగిందని నవ్వవలసి వచ్చినది. విదేశీ పెట్టుబడులకు వ్యతిరేకంగా పోరాటం సాగిందాని, దేశీయ గుత్తపెట్టుబడు లేర్పడిన చోట దానికి వ్యతిరేకంగా పోరాటం సాగిందాని, సర్వతోముఖంగా జాతీయాభివృద్ధి కొనసాగిందనికై పాగించే పోరాటం అది.

జాతీయ - ప్రజాతంత్ర సంఘటన

ఈ పోరాటంలో విస్తృతమైన జాతీయ-ప్రజాతంత్ర సంఘటన ఏర్పడడం అత్యవసరం. జాతీయ - ప్రజాతంత్రాభివృద్ధి ఏర్పడాలనే పుత్సాహమూ దానివలన లాభమూ గల వర్గాలు - అంటే, శ్రామికవర్గం, రైతాంగం, మేధావివర్గం, పెటీబుర్జువా వర్గం, గుత్తపెట్టుబడిదారులుకాని, దేశభక్తులయిన బూర్జువావర్గంలోని గ్రూపులూ ఈ సంఘటనలో పుంటారు.

ఈ పోరాటంలో సోషలిస్టుశిబిరంతో మైత్రి దాని అనుభవాలను నేర్చుకోవడమూ, అది ఇచ్చే సాంకేతిక సహాయాన్ని వుపయోగించుకోవడమూ, దానితో కలిసి సామ్రాజ్యవాదంతో పోరాటం జరపడమూ అతిముఖ్యం సోషలిస్టు శిబిరంతో ముఖ్యంగా సోవియట్ యూనియనుతో శత్రుత్వం వహించినచోట పెట్టుబడిదారీ విధిన్న అభివృద్ధి పంథా నవసరించడం జరుగదు.

ఈ పరిణామాలు కలుగుతున్నసందర్భంలో సూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు సోషలిస్టు శిబిరానికి, ముఖ్యంగా సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా త్రిప్పడానికి ప్రయత్నిస్తున్న చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకుల తర్కాలు ఎంత హానికరమో మాటి వచ్చును ఎక్కడ నైనా పరి

టి. యస్. యల్. సి. పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, జూన్ 10

1964 మార్చిలో జరుపబడిన టి. యస్ యల్. సి (రెండు సం॥ ల కోర్సు) జేనిక్ అండ్ నాన్‌జేనిక్ పరీక్షలలో క్రింది నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులయినారు.

సెకండరీగ్రేడ్ రెగ్యులర్

2 3 5 9 11 14 to 18 20 21 24 to 31 33 34 36 37 39 41 46 to 49 52 57 to 69 71 72 73 77 80 to 84 86 to 89 92 94 96 97 98 100 01 04 08 to 11 14 16 17 to 30 32 34 to 48 51 53 to 57 59 64 65 67 69 to 72 74 to 91 93 to 201 0 3 to 11 13 to 29 31 to 45 47 to 53 55 57 to 64 74 78 80 81 83 93 94 95 97 98 303 07 08 16 32 34 36 50 52 53 56 to 82 87 91 92 94 97 98 99 403 04 06 to 11 13 14 15 17 18 20 21 23 to 28 32 33 35 to 41 44 49 to 52 54 55 58 60 to 63 65 to 68 70 to 81 83 to 86 89 91 to 94 96 98 to 501 03 04 07 08 10 13 19 to 35 37 to 46 49 to 57 59 to 67 69 to 604 07 to 09 12 13 16 17 18 21 22 23 25 26 30 to 33 35 37 39 to 43 45 47 to 50 54 60 61 69 71 73 to 82 86 87 88 92 94 97 98 99 701 04 05 10 11 13 14 15 17 18 19 21 to 24 26 27 29 31 33 35 to 41 44 47 48 50 51 52 54 to 57 60 to 63 68 69 71 74 75 77 78 82 89 93 94 98 804 05 07 08 10 12 13 15 24 33 36 45 49 50 51 52 53 55 56 60 61 64 65 67 70 71 73 75 77 79 81 to 84 86 to 90 96 99 902 to 05 08 to 20 21 to 24 26 to 29 31 to 37 39 to 45 47 48 50 54 60 61 64 to 72 74 to 76 78 80 to 82 85 to 88 92 95 to 1001 03 07 08 10 to 12 14 16 17 19 to 23 25 to 30 35 37 38 41 to 43 46 47 49 50 52 to 58 62 64 66 to 76 82 84 86 to 88 89 92 96 98 102 03 09 11 to 15 17 20 21 23 26 30 to 33 35 to 37 39a to 39b 39n 46 47 50 51 55 57 59 to 61 64 65 68 to 76 81 82 87 to 89 92 94 to 1200 203

ఎలిమెంటరీ గ్రేడ్

1205 06 07 09 to 32 34 to 43 46 47 52 56 to 61 68 73 96 99 301 06 15 25 28 to 30 35 36 37 44 50 51 54 55 57 61 62 66 70 71 73 75 76 78 79 81 83 87 90 97 98A 400 to 05 07 09 12 16 17 18 21 26 27 28 33 35 37 39 41 42 44 45 48 50 52 53 57 to 61 63 66 67 77 79 to 83 92 96 99 500 13 18 35 37 38 45 46 49 to 60 62 63 65 to 72 74 76 77 78 89 94 95 604 08 22 23 31 to 34 36 37 38 41 42 43 47 49 52 54 55 56 58 60 62 63 66 70 72 73 74 76 77 78 80 85 87 88 91 92 94 95a 96 99 701 02 04 05 09 to 21 23 26 to 37 40 43 45 57 65 77 82 88 89 94 to 97 99 802 04 05 07 14 22 24 26 27 32 34 35 38 44 48 55 56 62 to 64 67 74 78 80 81 83 to 908 10 to 13 15 to 19 21 to 23 25 29 32 33 37 40 42 to 45 48 49 52 53 55 57 59 61 to 65 67 69 71 83 990

సీనియర్ జేనిక్ గ్రేడ్ (1958 స్కీమ్)

వెయిటేజీతో (ఆంధ్ర ప్రాంతం)

1992 to 2022 24 to 30 32 to 44 46 48 49 51 to 95 97 to 102 04 05 07 10 to 17 19 to 32 34 to 45 47 to 49 52 to 54 56 to 58 59a to 201 03 to 09 11 to 32 34 36 to 38 41 to 43 45 to 87 90 92 93 95 to 98 300 to 03 0405 07 to 10 12 13 15 to 23 25 to 27 29 to 31 33 to 39 41 to 72 74 76 77 79 to 2400 02 03 05 to 07 09 to 19 21 22 23 26 27 29 35 44 48 50 52 57 59 60 61 76 77 79 86 88 96 2509 15 20 23 28 29 31 32 34 37 40 42 44 46 49 to 52 55 59 67 76 82 89 to 96 98 to 2601 04 05 06 08 09 13 15 18 to 28 30 to 46 48 50 to 57 59 to 70 72 74 to 80 84 to 88 92 to 2701 04 05 06 08 09 10 13 15 19 20 22 23 33 35 to 45 48 to 60 62 63 65 66 68 to 71 74 75 77 79 81 85 86 to 89 92 to 99 2801 02 04 to 09 12 13 15 to 28 31 32 35 to 48 50 54 55 58 61 63 to 68 70 71 73 to 81 83 84 86 to 91 93 to 98 99 2901 02 05 to 12 14 16 to 22 24 to 27 28 34 35 37 38 41 42 43 46 48 49 50 51 53 to 58 61 62 64 66 67 70 to 81 84 to 90 93 95 to 3000 03 to 13 3015 to 26 28 to 64 66 67 69 70 73 to 75 77 to 80 82 84 88 to 93 95 97 98 3100 01 03 06 09 to 12 16 to 21 23 27 28 30 32 33 38 39 44 47 49 to 51 53 56 60 to 63 66 67 70 71 73 76 to 78 81 82 84 to 86 88 to 90 92 94 95 3208 09 11 12 18 to 23 25 to 28 30 to 35 37 38 41 43 to 60 62 to 76 78 80 to 87 89 to 91 93 to 97 99 to 305 07 to 09 13 to 39 41 42 44 to 3404 06 to 27 29 31 33 34 36 to 40 43 to 55 53 to 80 82 to 94 96 to 99 3501 to 05 08 09 11 to 13 16 to 20 22 25 27 29 to 36 40 41 43 45 43 to 57 62 to 65 67 to 72 74 to 86 89 94 97 98 3600 to 03 05 to 11 14 18 21 to 27 29 30 36 41 42 44 45 49 to 51 54 56 58 to 78 82 to 84 86 87 89 90 98 to 37 17 19 to 21 23 24 26 to 30 32 to 36 38 39 42 to 48 50 51 53 54 to 91 94 to 3800 02 03 05 to 31 35 37 41 to 51 53 to 68 70 to 84 89 to 94 96 98 to 3902 06 11 to 13 15 to 21 13 to 26 30 to 33 35 to 52 54 to 56 58 to 89 91 to 93 95 to 4008 10 11 13 14 17 to 36 38 39 42 44 46 48 to 59 61 63 65 to 82 84 to 4108 10 12 to 22 25 to 49 51 to 74 76 to 4205 07 09 to 32 34 to 45 47 to 49 51 to 54 56 57 59 to 63 65 to 67 70 to 98 4300 to 23 20 to 27 29 to 50 42 44 to 51 53 to 69 71 to 81 84 86 88 to 91 93 to 95 97 to 4400 03 to 19 21 to 25 23 31 32 34 40 to 42 45 to 70 72 to 74 76 to 79 81 84 85 87 88 91 to 93 95 to 4517 19 20 22 to 24 28 to 34 36 to 38 40 42 to 54 58 to 65 67 to 73 75 76 78 79 81 to 83 85 86 88 89 92 to 95 97 to 4604 06 to 10 12 to 15 17 to 22 24 to 42 44 to 48 50 52 54 to 63 65 67 to 70 72 to 77 79 to 94 97 99

సీనియర్ జేనిక్ గ్రేడ్ 1958 స్కీమ్

వెయిటేజీతో తెలంగాణా ప్రాంతం

4741 65 4844 48 4936 to 40 42 44 45 47 55 58 59 61 64 66 69 70 72 78 80 82 84 87 to 90 94 to 5008 10 12 13 19 to 21 25 26 29 31 32 34 to 36 40 41 44 to 46 50 53 55 58 59 62 68 69 73 74 76 to 78 80 81 83 to 85 93 96 98 5100 02 to 08 10 to 12 14 to 17 19 to 22 26 32 36 to 41 44 49 to 52 54 60 62 66 to 5200 56 64 66 to 69 5271 to 75 83 to 86 89 95 307 to 10 13 15 to 18 22 to 25 29 32 34 35 38 42 to 47 50 51 52 56 to 76 78 to 83 86 87 93 to 98 400 to 47 52 53 55 59 60 63 64 68 70 71 78 82 84 87 96 99 501 04 to 07 09 10 12 to 15 18 19 22 23 26 to 36 38 to 41 43 to 50 03 54 57 60 to 93 95 to 614 16 18 to 20 22 24 25 31 32 33 35 56 39 to 48 50 51 52 54 to 58 60 to 64 65 72 to 79 81 83 85 to 714 16 to 19 21 to 27 29 to 33 37 to 39 42 to 47 49 to 74 78 79 83 to 88 90 91 96 97 801 07 to 09 819

సీనియర్ జేనిక్ గ్రేడ్ (వెయిటేజీలేకుండా)

5828 30 38 40 50 50A 5851

ప్రి జేనిక్ సీనియర్ గ్రేడ్ (వెయిటేజీతో)

5852 to 77 79 to 89

జూనియర్ జేనిక్ గ్రేడ్ వెయిటేజీతో (ఆంధ్ర ప్రాంతం)

5931 34 to 38 40 to 43 46 48 to 50 52 54 to 59 64 to 66 68 70 72 to 74 76 to 94 97 99 6001 02 04 07 to 10 12 to 15 19 to 21 23 to 28 30 37 to 35 37 to 44 47 to 54 56 60 66 69 71 72 74 78 79 81 84 85 87 88 90 92 to 6107 09 to 21 23 to 28 31 32 35 to 47 50 to 55 57 to 60 63 65 to 78 80 to 82 85 to 88 90 93 94 98 to 6202 04 to 08 10 to 12 16 18 21 25 26 29 to 31 33 to 35 37 49 to 52 54 55 58 to 64 66 68 to 76 78 79 82 83 87 to 91 95 97 to 99 6301 to 93 05 06 09 to 11 14 16 17 19 to 22 24 to 34 36 37 43 to 46 48 to 50 53 54 57 to 61 63 64 67 to 71 76 78 to 84 87 to 92 94 to 98 6400 to 06 11 19 23 24 33 34 37 39 to 42 44 to 46 48 to 50 53 57 59 62 to 66 68 69 72 to 74 76 to 94 96 to 6514 16 19 20 22 25 28 to 30 32 34 to 40 43 45 49 51 52 54 to 56 53 62 63 65 to 69 73 to 77 80 to 88 90 91 93 95 96 99 to 603 07 09 10 12 13 15 to 18 20 22 25 to 44 46 to 57 59 to 61 to 70 73 to 86 90 to 708 10 11 13 38 to 41 44 46 to 49 51 to 53 55 to 63 65 66 68 69 73 74 76 77 81 82 84 to 89 92 to 95 97 98 804 05 09 13 17 18 22 to 37 39 to 901 03 to 19 21 to 24 29 32 33 35 37 39 to 41 43 to 46 48 58 70 71 76 77 82 83 85 86 88 to 93 7000 to 25 27 28 32 37 to 48 50 52 54 to 61 64 to 144 47 to 61 63 to 63 70 to 76 78 to 85 87 to 92 94 95 96 98 200 01 03 05 to 12 14 15 17 21 25 29 29 to 31 33 to 44 46 47 48 52 54 55 59 62 to 64 66 67 72 to 87 89 to 94 96 to 301 03 06 to 08 11 to 16 18 to 24 26 27 29 31 33 34 36 40 to 45 47 55 57 60 61 63 to 66 68 70 71 73 75 76 78 80 83 84 92 95 402 03 04 07 09 12 13 14 18 19 21 22 24 25 26 28 33-A 34 35 36 37 to 41 45 to 50 54 58 59 to 62 64 67 to 77 80 81 83 86 to 97 500 04 to 14 18 19 20 22 to 29 31 to 35 37 38 39 41 42 45 47 48 62 to 71 73 75 76 78 81 82 84 88 89 93 94 96 98 99 600 03 04 06 to 10 14 16 17 18 21 to 27 30 32 33 35 36 38 to 44 47 49 50 52 53 63 67 70 71 73 77 to 81 83 84 86 89 to 93 702 03 07 08 10 13 17 18 21 23 25 26 28 30 31 32 34 35 37 38 40 to 44 46 50 53 56 57 58 to 62 65 66 68 69 71 73 75 87 92 93 99 801 to 04 06 07 08 10 12 19 21 24 to 27 29 30 33 34 43 44 46 48 to 51 53 to 64 66 to 93 95 96 98 99 7901 to 03 06 07 10 12 13 15 17 to 22 24 25 27 to 30 32 34 to 36 52 54 to 58 61 63 66 67 71 to 73 75 77 78 80 83 87 89 90 93 96 to 98 8005 06 08 13 to 18 20 21 28 29 32 34 to 37 41 42 45 47 to 49 52 56 61 66 to 72 74 75 77 78 82 83 85 to 90 92 93 96 8100 03 06 to 08 15 16 18 to 24 28 30 31 33 to 41 43 to 45 49 to 53 55 to 60 63 64 66 68 69 71 73 74 76 77 79 to 81 83 to 86 88 to 95 97 to 200 04 05 08 to 11 13 to 16 20 28 32 34 36 40 41 44 45 51 to 55 59 61 63 to 67 71 to 73 75 79 to 81 83 to 85 87 89 96 97 301 to 03 05 10 13 15 to 18 20 to 31 33 to 37 39 to 41 43 to 62 70 72 75 to 79 81 to 93 95 97 99 400 02 05 07 12 to 14 16 21 22 24 29 35 to 41 43 to 46 48 50 52 to 60 62 to 81 83 to 97 99 to 501 03 to 12 14 to 17 19 to 22 24 27 29 to 33 39 40 44 to 48 52 to 55 57 to 60 o3 65 66 67 69 70 71 74 76 78 80 81 86 87 88 90 93 94 98 99 604 06 08 to 13 16 18 to 24 26 28 to 4244 45 47 to 52 61 65 67 68 71 72 76 79 81 84 89 91 92 94 95 97 to 705 08 10 15 20 21 24 25 26 33 34 36 to 39 41 44 45 46 48 49 50 54 58 60 61 63 to 67 69 to 73 75 77 80 to 87 90 to 98 801 03 to 11 14 15 16 18 to 22 24 25 27 29 30 33 34 36 37 38 40 41 43 to 46 50 63 67 69 71 77 81 85 86 94 8900 03 05 06 08 11 12 14 22 23 24 28 to 32 34 to 38 40 52 54 55 57 59 62 64 67 to 70 73 75 77 78 80 to 83 86 to 93 99 to 9002 04 05 12 13 14 16 to 19 21 26 29 to 37 42 44 48 50 to 55 57 to 62 64 65 69 to 72 75 77 80 to 83 86 88 90 91 92 94 96 97 98 102 to 05 07 08 10 14 17 19 to 23 25 26 28 to 53 55 to 60 62 63 65 66 69 74 75 76 80 82 to 85 87 89 92 93 99 204 07 10 11 12 25

జూనియర్ జేనిక్ గ్రేడ్ [వెయిటేజీ లేకుండా]

9235 మాత్రం

సెకండరీ గ్రేడ్ టీచర్సు [ప్రైవేటు]

9238 58 60 61 64 67 63 71 84 85 92 to 94 302 04 11 33 35 36 44 48 51a 54 58 63 65 67 69 75 85 89 91 92 94 95 97 99 400 02 04 06 15 21 28 31 46 54 61 64 to 66 69 71 73 77 to 83 86 502 06 07 10 12 19 to 22

సీనియర్ జేనిక్ గ్రేడ్ టీచర్సు (ప్రయివేటు)

9525 27 29 30 33 39 42 43 44 48 50 to 53 55 to 57 66 75 76 81 82 85 93 95 to 99 604 06 07

(ఈ నంబర్లు మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని మాత్రమే గ్రూపులలో ఉత్తీర్ణులైనవారి నంబర్లు ప్రకటించలేదు - సం.)

బోలాపూర్‌లో లా కళాశాల ప్రారంభించేందుకు దయానందమేధిని కళాశాలకమిటీ నిర్ణయించింది

లంక సమ సమాజ్ పార్టీలో చీలిక

మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుపై వచ్చిన విభేదాల ఫలితంగా

కొలంబో, జూన్ 8

సింహళంలో అన్ని పార్టీలకంటే ముందుగా స్థాపించబడిన లంక సమసమాజ్ పార్టీ ఇప్పుడు రెండుగా చీలిపోయింది.

లంకసమ సమాజ్ పార్టీ ప్రత్యేక మహాసభ నిన్న రాత్రి పాలకవర్గ పార్టీ అయిన శ్రీ లంక ఫ్రీడమ్ పార్టీతో ఏకమై మిశ్రమ మంత్రి వర్గం నిర్మించడానికి నిన్న మెజారిటీ వోటుతో నిర్ణయించడంతో ఈ చీలిక ఏర్పడింది.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎడ్మండ్ సమరకోడే పత్రికలవారితో మాట్లాడుతూ తామింక ఒక ప్రత్యేక సంస్థగా లంకసమ సమాజ్‌పార్టీ (విప్లవ విభాగం) వ్యవహరించడానికి నిర్ణయించుకొన్నామని తెలియజేశారు.

"అధికారం హస్తగతం చేసుకొనేందుకు విప్లవ పోరాటాలను కొనసాగించడానికై పార్టీ అనియాయములంతా సమీకరణ కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పాలకవర్గ పార్టీతో కలసి మిశ్రమప్రభుత్వ స్థాపనకు తమ పార్టీ అంగీకరించకుండా చేయడానికి వీరంతా గతరాత్రి వరకూ గట్టిగా ప్రయత్నించి విఫలురయ్యారు.

మహాజన ఎక్సత్తా పెరమునాకు ప్రస్తుతం నాయకత్వం వహించుచున్న శ్రీ విలిప్స్ గుణవర్ధనెకూడా యింతకుముందు లంకసమ సమాజ్‌పార్టీలో వుండేవారు. కొద్ది సంవత్సరాల క్రితమే ఆయన ఆ పార్టీలో నుండి బయటకు వచ్చారు.

మిశ్రమ ప్రభుత్వానికి పాలకవర్గంలో వ్యతిరేకత

సింహళ ప్రజాసభలో నేతా నాయకుడుగా వుంటున్న శ్రీ సి. ఎ. డి. సిల్వా మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు తాను వ్యతిరేకమని సింహళ 'డైలీమిర్రర్' పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశారు.

శ్రీ సి ఎ డి. సిల్వా ప్రధాన మంత్రి శ్రీమతి సిరిమావో భండారనాయకే మంత్రివర్గంలో లేనప్పుడు ప్రభుత్వాధినేతగా వ్యవహరించడం మామూలు.

మార్క్సిస్టులతో శ్రీ లంక ఫ్రీడమ్‌పార్టీ కలవటం సుతారాము తన కిష్టంలేదని ఆయన చెప్పారు.

మార్క్సిస్టులతో కలసిన ఏ పార్టీఅయినా చివరికి వ్యక్తిత్వాన్ని కోల్పోతుందనేది అన్ని దేశాల చరిత్ర రుజువుచేస్తున్నదని ఆయన అన్నారు. ప్రజల చరిత్ర బుర్రస్సు గూపాలాన్ని త్రోసిపుచ్చి మార్క్సిస్టుల అధినాయకునికి ఆవకాశం యివ్వడమంటే పార్టీ ఆశయాలకు తిరోదకాల నివ్వడమేనని ఆయనన్నారు

లంక సమసమాజ్‌పార్టీ ట్రాట్స్కీస్టుపార్టీ.

పాలకవర్గపార్టీ అయిన శ్రీ లంకా ఫ్రీడమ్ పార్టీకి చెందిన మరికొందరు సభ్యులుకూడా మార్క్సిస్టు పార్టీలతో కలసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం పట్ల తమ ప్రాతికూల్యాన్ని వెల్లడించుకూ పార్టీనాయకురాలికి ఒక మెమొరాండను సమర్పించబోతున్నారు ఆ మెమొరాండంపై వంతకం పెట్టే వారిలో శ్రీ సి. ఎ. డి. సిల్వా ఒకరు.

సింహళంలో మిశ్రమ ప్రభుత్వం

లంక సమసమాజ్ పార్టీ నిర్ణయం

కొలంబో, జూన్ 7

సింహళంలో ఐక్య స్వతంత్ర వామపక్ష మిశ్రమ ప్రభుత్వాన్ని నెలకొల్పే కారణంతో పాలకవర్గ పార్టీఅయిన శ్రీ లంక ఫ్రీడమ్ పార్టీతో చేతులు కలపడానికి లంక సమ సమాజ్‌పార్టీ నేడు నిర్ణయించింది.

ఇందుకు అవసరమైన తర్యలను తీసుకొనడానికి ఆ పార్టీ ప్రత్యేక మహాసభ పార్టీ నాయకుడైన డాక్టర్ యన్. యమ్. పెరేరాకు అధికార మిచ్చింది.

పాలకవర్గ పార్టీతో కలసి మిశ్రమ మంత్రి వర్గంలో చేరడానికి ప్రతిపాదించబడిన తీర్మానం 607 - 170 వోట్లతో నిర్ణయించబడింది.

కమ్యూనిస్టు పార్టీ, మహాజన ఏకసత్ పెరమునాలతో కూడిన ఐక్య వామపక్ష సంఘటనకు మొత్తంగా మంత్రివర్గంలో స్థానం యివ్వడానికి పాలకవర్గపార్టీ అంగీకరించలేదు.

కొన్ని అంతర్జాతీయ కారణాల మూలంగా కమ్యూనిస్టుపార్టీని మంత్రివర్గంలోకి తాము తీసుకొన జాలమని పాలక వర్గ పార్టీ ఇంతకు ముందే తెలియ జేసింది

డాక్టర్ పెరేరా రెండు మూడు రోజుల్లో ప్రధాన మంత్రిని కలుసుకొని మిశ్రమ మంత్రి వర్గ ఏర్పాట్లను గురించి వంతకాణాలు జరుపుతాడు.

లంక సమ సమాజ్ పార్టీ వారికి మిశ్రమ మంత్రివర్గంలో అవకాశ. ప్లానింగ్, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్యశాఖలు యివ్వబడగలవని అనుకొంటున్నారు.

ఆనంద భవనం

నెహ్రూమ్యూజియంగా మార్చాలని పార్లమెంటు సభ్యుని సూచన

న్యూఢిల్లీ, జూన్ 8

కీ॥ శే॥ పండిత నెహ్రూ తమ జీవితకాలంలో వాడిన స్వంత వస్తువులన్నింటినీ అల్లాబాద్‌లోని ఆయన స్వగృహంలో వదిలివేశారని. ఆ భవనాన్ని జాతీయ వస్తు ప్రదర్శనశాలగా మార్చాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ పి. ఆర్. చక్రవర్తి ప్రధాన మంత్రి శ్రీ నందా కూ, శ్రీమతి ఇందిరాగాంధీకి నేడొక లేఖవ్రాశారు.

నెహ్రూకు విదేశాల విద్యార్థుల శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, జూన్ 8

నెహ్రూ మృతివల్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేస్తూ అమెరికా, నెదర్లాండ్స్ దేశాల విద్యార్థి సంఘాలునంపిన సందేశాలు నేడిక్కడకు చేరాయి.

ఇజ్రాయిల్, గ్రీస్, దక్షిణ వియత్నాం, మలేషియా హంగరీ స్విట్జర్లాండ్, యుగోస్లావియా పర్లాండ్, మొదలైన దేశాల విద్యార్థి సంఘాలుకూడా సంతాప సందేశాలు పంపాయి

నూతన మంత్రివర్గం పట్ల శ్రీ నిజలింగప్ప సంతృప్తి

బెంగుళూరు, జూన్ 9

కేంద్రప్రభుత్వ నిర్మాణం పట్ల తనకు పూర్తి సంతృప్తి కలిగిందని మైసూరు ముఖ్య మంత్రి శ్రీ ఎస్ నిజలింగప్ప పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

ఇంతవరకూ రైల్వే శాఖా మంత్రిగా ఉన్న హెచ్. వి. దాసప్పకు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలు అప్పగించినందుకు కూడా తన సంతృప్తిని ప్రకటించి. యీ శాఖలు కూడా రైల్వేశాఖంత ప్రాముఖ్యం కలవనీ, కొన్ని విషయాల దృష్ట్యా చాలా ప్రధానమని కూడా చెప్పారు

పరిహద్దు రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వంతో యిచ్చిన ప్రాతినిధ్యం మైసూరుకు యివ్వలేదని ఒక విలేకరి శ్రీ నిజలింగప్ప దృష్టికి తేగా యీ విషయం ప్రధాన మంత్రి గుర్తిస్తారనీ, మైసూరు రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వంలో తగిన ప్రాతినిధ్యంయిస్తారని తాను నమ్ముతున్నానని చెప్పారు.

సహకారం, ఎహోయిం, మద్దతు కేంద్ర ప్రభుత్వానికి ఉంటాయనీ. నూతన మంత్రి వర్గంలోని సభ్యులు సంకుచితి స్వభావం కలవారు కారనీ, విశాల దృక్పథం కలవారనీ, అన్ని రాష్ట్రాలవల్ల ఉదారంగా వ్యవహరింద గలరనీ, సమర్థత గలవారనీ శ్రీ నిజలింగప్ప తెలియ జేశారు.

రష్యాకు యూథాంట్

బి రాస జూన్ 8

కృశ్చేవ్‌తో సంభాషణల నిమిత్తం జూలై 6 తేదీన ఆర్థ భాగంలో మాస్కోకు రమ్మని తనకు ఆహ్వానం వచ్చిందనీ, ఆ ఆహ్వానాన్ని తాను అంగీకరించిననీ బర్మా జనరల్ సెక్రెటరీ యూ థాంట్ ధృవపరిచారు.

సుమారు ఒకవారం లోపల యిక్కడా, మాస్కోలోనూ, వివరాలు ప్రకటించబడుతాయని ఒక ప్రతినిధి అన్నారు.

ఆ సందర్భంలో యూ థాంట్ పారిస్‌కు కూడాపోయి డీగాల్‌తోసంభాషణలుజరుపుతాడు.

నెహ్రూకు జోహార్లు అర్పించనందుకు నిరసన

లేబరుపార్టీ సభ్యుల ప్రశ్నలు

లండన్, జూన్ 9

కీ॥ శే॥ నెహ్రూకు బ్రిటిష్ పార్లమెంటు జోహార్లు అర్పించనందుకు లేబరు పార్టీ సభ్యులు నేడు తమ తీవ్ర అభ్యంతరాన్ని తెలిపారు.

ప్రధాని హోమ్ మాట్లాడుతూ తాను, ప్రతిపక్షనాయకుడు శ్రీ హ్యూగ్ నెహ్రూఅంతిమ యాత్రలో పాల్గొనటం ద్వారా పార్లమెంటు యొక్కప్రగాఢ సానుభూతిని తెలియ చేశామని అన్నారు.

దౌత్యవేత్తలకు మినహా మిగతావారికి జోహార్లు అర్పించే సంప్రదాయం బ్రిటిష్ పార్లమెంటులోలేదు.

కాని లేబరు ప్రతిపక్షసభ్యులు నెహ్రూకు జోహార్లు అర్పించాలని పట్టుబట్టగా భవిష్యత్‌లో అనుసరించే విషయమై ప్రతిపక్షనాయకునితో సంప్రతింపులు జరపటానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రధాని హోమ్ అన్నారు.

ఇప్పుడే ఆ సంప్రదింపులు ఎందుకు జరపరాదు" అని లేబరు సభ్యులు ప్రశ్నించారు. "అటువంటి సంప్రదాయాన్ని ఇప్పుడు సృష్టించ వచ్చుకదా అని విల్సన్ అన్నారు.

హనా రైల్వేస్టేషనువద్ద కిపి ఎడ్వర్డ్‌రాజు విగ్రహాన్ని తొలగించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్‌కు అనుమతివిచ్చింది.

కాంగ్రెస్‌తో కాశ్మీరు జాతీయసభ విలీనం?

జమ్మూ, జూన్ 10

కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు సంస్థను కాంగ్రెస్‌తో విలీనం చేసే సమస్య, మొన్న యిక్కడ సమావేశమైన ఆ రాష్ట్ర శాసన సభ్యుల సమావేశంలో దర్శకు వచ్చినట్లు తెలియ వచ్చింది.

ఈ విషయం పత్రప్రతినిధులు అరిపేటందుకు వీరు కాన్ఫరెన్సు అధ్యక్షునికి అధికారం అప్పగించినట్లుగూడా చెప్పుకుంటున్నారు

కొంది మాపాలక్రితం రాష్ట్రీయ జాతీయ మహాసభకూ, కాంగ్రెస్ సంస్థకూ మధ్య సన్నిహిత సంబంధాలను నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్నామని షేఖ్ గులాంమొహ్మద్ ప్రకటించిన విషయం తరిలక్షణ సందర్భంలో గుర్తుచేస్తున్నారు అయితే, ఆ ప్రకటన అనంతరం యేలాంటి ప్రయత్నాలూ జరిగిందీ మాత్రం తెలియరాలేదు

అస్సాంలో భారీ వర్షాలు

గౌహతి, జూన్ 9

భారీవర్షాలు కారణంగా అస్సాములో ఎగువన, దిగువన వున్న నదులూ, ఉపనదులూ వరదలలో వున్నాయి

గడచిన వారాంతం రోజులలోనూ గౌహతిలో పెద్ద వర్షాలు పడుతున్నాయి. ఫలితంగా బ్రహ్మపుత్రానదిలో వరద వచ్చింది. చేపనిలో తేలే దీవులన్నీ మునిగిపోయాయి. ఉత్తరపు గట్టున పల్లాలలోవున్న పంటచేలన్నీ నీటిలో మునిగాయి

ఖోరానది వరద పొట్లతో కరింగంజ్ నగరంలో పల్లపు ప్రాంతాలన్నీ మునిగాయి నంటమీదవున్న చేలన్నీ నష్టపడ్డాయి.

విలేకరులపై పోలీసుల జులుం

నిరసనగా పత్రికలచే అధికార కార్యక్రమాల బహిష్కరణ

పాట్నా, జూన్ 9

మంత్రుల పత్రికాగోష్ఠులతోసహా అధికార కార్యక్రమాలన్నింటినీ బహిష్కరించడానికి బీహార్ పత్రికా సంఘంవారు నేడు నిర్ణయించుకొన్నారు.

నిన్నటి రోజున నెహ్రూ చితా భస్మాన్ని నదిలో నిమజ్జనం చేసే సందర్భంలో కొంతమంది పోలీసు అధికారులు పత్రికా విలేకరులను దుర్భాషలాడి కొట్టినందుకు నిరసనగా పత్రికా సంఘంవారు ఈ నిర్ణయం తీసుకొన్నారు.

పోలీసు అధికారులపై తగిన తర్యలను తీసుకొని వారిచే తమకు క్షమాపణ చెప్పించేంత వరకూ ఈ బహిష్కరణ కొనసాగుతుంది.

కామన్ వెల్తు ప్రధానుల సమావేశం

దక్షిణరొడీషియాను పిలువరాదని నిర్ణయం

లండన్, జూన్ 8

వచ్చే నెలలో లండన్‌లో జరుగబోయే కామన్‌వెల్తు ప్రధానుల సమావేశంలో దక్షిణ రొడీషియా పాల్గొనరాదనే అభిప్రాయం కామన్‌వెల్తు ప్రధానులందరిలోనూ గలదని బ్రిటిష్ ప్రధాని హరోల్డ్‌విల్సన్ నేడిక్కడ తెలియజేశారు.

సంపూర్ణమైన స్వతంత్ర దేశాల ప్రతినిధులను మాత్రమే ఇక ముందు కామన్‌వెల్తు ప్రధానుల సమావేశం పరిమితం కావాలని భావించబడుతున్నది.

ప్రధాన మంత్రి కామన్స్ సభలో మాట్లాడుతూ కామన్‌వెల్తు సభ జరగడానికి ముందు గాని, సభా అనంతరంగాని, దక్షిణరొడీషియా ప్రధానమంత్రి స్మిత్‌ను లండన్‌కు వచ్చి తనను కలుసుకోవలసిందిగా కోరానన్నారు.

దక్షిణరొడీషియా ప్రధానిని సమావేశానికి ఆహ్వానించాలా లేదా అనే విషయమై కామన్‌వెల్తు ప్రధానులందరి అభిప్రాయాలను తాను తెలుసుకున్నానని. మొత్తం మీద వెలిబుచ్చబడిన అభిప్రాయాన్ని దక్షిణ రొడీషియా ప్రధానికి తెలియజేశానని ఆయన చెప్పారు.

భద్రతాసంఘంలో శ్రీమతి లక్ష్మీమీనన్ డిమాండు

బరాస, జూన్ 9

దక్షిణాఫ్రికా జాతి వివక్షతా విధానాన్ని అరికట్టేందుకు ఆర్థిక రంగంలో ఆ దేశాన్ని పూర్తిగా బహిష్కరించడ మొక్కటే మార్గమని భారతప్రతినిధి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు భద్రతాసంఘ సమావేశంలో చెప్పారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం జరుపుతున్న దాడులమైన విచారణ తతంగాన్ని ఆమె తీవ్రంగా విరమించారు.

ఆ దేశం తన దుష్ట తర్యలద్వారా బరాస. ప్రణాళిక ప్రతిష్ఠకే తీరని కళంకం ఆపాదిస్తూన్నదని ఆమె అన్నారు.

తమిళ నవలకు రష్యన్ అనువాదం

మాస్కో, జూన్ 9

తమిళభాషలో కల్కి రాసిన "తరంగగీర్దం" అనే నవలను రష్యన్ భాషలోనికి అనువదించారని టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది. తమిళం నుండి అనువదించబడిన మొట్టమొదటినవల ఇది. రష్యన్ అనువాదం ప్రదేశ ప్రచురణ యాజైనేం ప్రతులు అమ్మవేయగ.

ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలు

డాక్టర్ మెహతాబ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 9

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన డాక్టర్ హరికృష్ణ మెహతాబ్ నేడొక ప్రకటనచేస్తూ నూతన నాయకుడైన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి తన కిష్టమైన వారితో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి పార్టీ అంతా సహాయపడాలని విజ్ఞప్తి చేశారు.

దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం వెంటనే పూనుకోగలదనే ఆశాభావాన్నికూడా ఆయన వెలిబుచ్చారు.

పార్టీ సభ్యు లంతా కలసి ఎన్నుకొన్న నాయకునికి తన కిష్టమైనవారిని మంత్రులుగా నియమించే హక్కు గలదని ఆయ నన్నారు.

నానాటికీ తీవ్ర మవుతున్న సమస్యలను గురించి డాక్టర్ మెహతాబ్ ప్రస్తావించి యిలా పేర్కొన్నారు.

దరుణ పెరిగి పోవడం, పాకిస్తాన్‌తో కీలకంగుడుతున్న మనస్పర్థలు, రోజురోజుకూ తూర్పు పాకిస్తాన్‌నుండి చేలాది కాందిశీకులు భారతదేశానికి రావడం, బర్మాలోనూ, ఆఫ్రికాదేశాల్లోనూ భారతీయుల దుస్థితి, ఉత్తర సరిహద్దులో ప్రమాద పరిస్థితి ఇవన్నీ చాలా తీవ్రమైన సమస్యలు. నూతన ప్రభుత్వం చేపట్టవలసిన సమస్యలు. నూతన ప్రభుత్వం ఈ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కారం చేయగలదని ప్రజలంతా ఆశించడం సహజం. అని శ్రీ మెహతాబ్ అన్నారు.

బ్రిటిష్ హైకమిషనర్ భారత ప్రభుత్వ కార్యదర్శితో భేటీ

న్యూఢిల్లీ జూన్ 9

కాబోయే బ్రిటిష్‌హైకమిషనర్ శ్రీ ఆర్. హెచ్. బెల్చర్ నేడు భారత ప్రభుత్వ కార్యదర్శిని ప్రధానిని శ్రీ